ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 216 పేజీలు: 10+4 వెల: 6.50

**కొట్టుకుపోయిన ఏడు వంతెనలు** 2లో

**ఒక్కడే 41 మంది పోలీసులను ఎలా గాయపరిచాడు: స్వామి** 5లో


మోకాటిలోతు నీటిలో వరదబాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సిఎం చంద్రబాబు

# అంతులేని జలవిషాదం



## ఇంకా భారీ వరదల్లోనే చిక్కుకున్న విజయవాడ

- రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాలకు కకావికలైన రాష్ట్ర ప్రజలు
- బుడమేరు పొంగడంతో మరింత దిగజారిన పరిస్థితి
- పెదలంకలో కొట్టుకుపోయిన 300 పాడి గేదెలు
- ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు
- ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, ప్రత్యేక హెలికాప్టర్లతో బాధితులకు చేయూత

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాలు వరద గుప్పిట చిక్కుకున్నాయి. రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు నగరం నీట మునిగింది. బుడమేరు పొంగడంతో పరిస్థితి మరింత దిగజారింది. దాదాపు 2.76 లక్షల మంది ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వారి ఇళ్లన్నీ ఆరడుగుల మేర నీటిలో మునిగాయి. ముందస్తుగా భారీ వర్ష సమాచారం ఉన్నా అధికార యంత్రాంగం సమర్థంగా వ్యవహరించలేదు. అనుకున్న విధంగా సహాయక చర్యలు చేపట్టలేకపోయింది. ఇంత వరద వస్తుందని అంచనా వేయలేకపోవడంతో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. దీంతో సిఎం చంద్రబాబు రంగంలోకి దిగాల్సి వచ్చింది. సింగ్‌నగర్ ప్రాంతంలో ఆయన పడవలో పర్యటించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి అక్కడే మకాం వేయాల్సి వచ్చింది. బుడమేరు ముంపు సమస్య ఇప్పటిది కాదు. దీన్ని నిర్లక్ష్యం చేసిన పాపం ఇప్పుడు నగరాన్ని ముంచెత్తింది. వరద ప్రభావంతో విజయవాడ నగరం, శివారు ప్రాంతాలు, పలుకాలనీలు నీటమునిగాయి. నగరానికి రాకపోకలు పూర్తిగా స్తంభిం >>2

# అవిశ్రాంత సహాయం

## మోకాలిలోతు వరదనీటిలో నడుస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తిన క్రమంలో వరద బాధితులకు పునరావాసం,సహయక చర్యలు కల్పించే విషయంలో సిఎం చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా,ఆయన వరద నీటిలో బోటుల్లో ప్రయాణం చేస్తూ బాధితులను కలుసుకుంటున్నారు.సహయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు ఆయన వరదబాధితులను కలుసుకుంటున్నారు.మధ్య,మధ్యలో ఆయన విజయవాడ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ వెంటనే మళ్లీ సహయక చర్యల పర్యవేక్షణకు >>2


వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు

## వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు 2లో

# విజయవాడ - హైదరాబాద్ రాకపోకలు పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా సంభవించిన అతిభారీ వర్షాలు వరదలకు దారితీసి వేలాది కుటుంబాలకు నరకాన్ని చూపాయి. కట్టుబట్టలతో ఉన్నఫళంగా ఇంటిని, పశువులను వదిలి ప్రాణాలు కాపాడుకోడాన్ని పరుగులు తీసిన ప్రజలు పెద్దసంఖ్యలో ఆస్తులను, గృహోపకరణ వస్తువులను కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రలను కలుపుతున్న గరికపాడు పాలేటి కొత్తబ్రిడ్జినుండి హైవే-65పై వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శ్రీరాం బ్రదర్స్ ధనుంజయ, సాయిప్రసాద్ హైవేపై నిలిచిపోయిన వాహనదారులకు ఆహారం, మంచినీరు అందజేశారు. నందిగామ మండలం ఐతవరం వద్ద మునేటి వరద ప్రవాహం తగ్గటంతో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత వాహనాలకు రాకపోకలకు అనుమతి ఇచ్చారు. దాదాపు గం.24ల పాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేయటంతో ప్రయాణీకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్న బాధితులను కలుసుకున్న నేతలు రాజగోపాల్, రఘురామ్ వారిని పరామర్శించి ప్రభుత్వంద్వారా తగిన పరిహారం అందే విధంగా కృషిచేస్తామని, ఎవరికి అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట పట్టణ ప్రాంతంలోని బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర నిత్యావసర వస్తువుల కిట్స్‌ను వితరణగా అందజేశారు.


వరద ప్రభావానికి దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిస్తున్న రైల్వే జిఎం జైన్

## ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్ 2లో

# వరద సాయానికి అడ్డంకులు లేవు

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద సహయక చర్యలకు ఎటువంటి ఆర్థిక సమస్యలు అడ్డంకిగా లేవని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విజయవాడ అన్నారు.వరదల్లో చిక్కుబడిన వారిని పునరావాస కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురియడంతో సింగ్ నగర్ ప్రాంతంలో వరద ఉధృతి పెరిగింది. 100,200 ఏళ్ల చరిత్ర చూసినా ఇంత భారీగా వర్షం అదే విధంగా విజయవాడలో వరద ప్రభావం లేదని తెలుస్తోంది. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఇంత పెద్దస్థాయిలో వరద వస్తుందని ఊహించ లేదు. తెలంగాన ప్రాంతంలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.

ముఖ్యమంత్రి దార్శనికత ముందుచూపు వల్ల ఆపదలో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు వీలైంది. అర్థరాత్రి అపరాత్రి అని చూడకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం అందించడంతో అధికార యంత్రాం గాన్ని సర్వసన్నద్ధం చేశారు. రెవెన్యూ, పోలీస్ పురపాలక అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో ముంపు ప్రభావిత బాధితులకు సహాయ సహకారాలుఅందించడం జరుగుతోంది. మానవ >>2

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### మరింతగా వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ, ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సెప్టెంబర్5వ తేది నాటికి పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయని తెలిపింది. కోస్తాంధ్ర తీరాన్ని అనుకొని ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది.

రాజస్తాన్ జైసల్మేర్ నుంచి విదర్భ తెలంగాణా మీదుగా మచిలీపట్టణం వరకు రుతుపవన ద్రోణి ఆవరించి ఉండనున్నట్లు అంచనా వేసింది. ఇప్పటికే పలు చోట్ల కురుస్తోన్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.పంట పోలాలు దెబ్బతిన్నాయి.,రవాణా వ్యవస్థ దెబ్బతింది. వంతెనలు ఒరిగాయి.15మంది వరకు మరణించారు.మళ్లీ తుఫాను అంటుంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# వరదసాయంలో ఇంత అలసత్వమా?

## నేను స్వయంగా రంగంలోకి దిగినా మొద్దనిద్ర వదలని అధికారులు

## ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు: సిఎం చంద్రబాబు ఆగ్రహం


సహాయ చర్యలపై ఓ అధికారితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,"సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని,ఆపదలో ఉన్న వారికి సహయక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం ఏమిటీ? అని సిఎం నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇది ఎంత మాత్రం సహించరాని విషయమన్నారు.స్వయంగా తానే రంగంలోకి వరద సహయక చర్యల్లో పాల్గొంటుంటే కొందరు అధికారులు మొద్దునిద్ర వదలకపోవడం దారుణమన్నారు.అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించినా వరద బాధితులకు అందించడంలో ఆలస్యం దారుణమన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని వచ్చేదిగా ఉండాలన్నారు. సహయక చర్యలో ఇప్పటి అధికారులు మొద్దు నిద్ర వదలలేదన్నారు. ఇదే రకంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వం మాదిరిగా తాను సహించనన్నారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణగా ఆహారం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు.గత ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వ విధేయులుగా ముద్రపడి,నాటి అధికారపార్టీలో అంటకాగిన కొందరు అధికారులు విధుల్లో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా వేగంగా జరుగకుండా ఉద్దేశపూర్వకంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరును గుర్తించినట్లు తెలిపారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డిఎస్పీ నుంచి డిఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారని,వారిలో కొందరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మంత్రులు చేసిన వాదనతో సిఎం చంద్రబాబు ఏకీభవించారు.ఆయా అధికారుల పనితీరుపై వెంటనే నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు కోరారు.

ఆహారం పంపిణీ ఎందుకు ఆలస్యమైందో వివరణ కావాలన్నారు. బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై మంత్రులు ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు.విధుల్లో ఉన్న హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు.మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు.ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధితులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడ >>2

# కొత్తగా ఏడు వ్యవ'సాయం' పథకాలు

**గుజరాత్‌లోని సనంద్‌లో మొట్టమొదటి సెమికండక్టర్ యూనిట్**

**ఉద్యానవన సుస్థిర అభివృద్ధికి 1129.30 కోట్లు**

**కృషివిజ్ఞాన కేంద్రాలకు 1202 కోట్లు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్రక ఏబినెట్ ఏడు ప్రధాన పథకాలను ఆమోదించింది. రైతుల జీవనశైలినిపెంపొందించి వారికి రాబడులను మరింత పెంచేందుకుగాను ఈస్కీంలు తోడ్పడతాయని కేంద్రం వెల్లడించింది. మొత్తం ఏడు పథకాలకు 14,235.30 కోట్ల వ్యయం కాగలదని ఈ మొత్తం కేటాయింపులకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదటగా డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటుచేసి రైతుల జీవితాలను మరింత మెరుగుచేసేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించు కోవాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈమిషన్ ఏర్పాటుకు 2817 కోట్ల వ్యయంతో అంచనాలు వచ్చాయి.

ముందు రైతుల రిజిస్ట్రీని ఏర్పాటుచేస్తారు. గ్రామాలు, భూమి మ్యాప్‌లతో రిజిస్ట్రీ ఉంటుంది. అలాగే సాగుచేసిన పంటల రిజిస్ట్రీకూడా ఉంటుంది. ఇక రెండో అంశంకింద క ృషి నిర్ణాయక ప్రోత్సాహక వ్యవస్థ ఉంటుంది. భూసారం వివరాలు, డిజిటల్ వ్యవస్థలో పంట అంచనాలు, మొత్తం పటల దిగుబడుల వివరాలను డిజిటైజ్‌చేస్తారు. పంటరుణాలకు కూడా ఈ మిషన్‌లోనే అనుసంధానంచేస్తారు. కృత్రిమ మేధ, బిగ్‌డేటా వంటి ఆధునిక టెక్నాలజీలు అమలవుతాయి. మొబైల్‌ఫోన్లలోనే కొత్త పరిజ్ఞానాన్ని అందచేస్తారు. ఇక ఆహార పౌష్టికాహార భద్రతకు మొత్తం ఆరు కీలకాంశాలతో మరో పథకం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 3979 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా. ఈ కార్యాచరణవల్ల 2047 నాటికి ఆహారభద్రతను కల్పించవచ్చని అంచనా. వ్యవసాయంలో కొత్తకొత్త పద్ధతులపై విద్యావిధానం, పర్యవేక్షణ, సోషల్ సైన్సెస్ వంటి వాటికి 2291 కోట్లు కేటాయించారు.

ఈ పథకం కింద వ్యవసాయ విద్యార్థులు, పరిశోధకులు ప్రస్తుత సవాళ్లకు ధీటుగా ఎదురయ్యేవిధంగా ఈ పథకం అమలుచేస్తారు. ప్రకృతి వ్యవసాయం, వాతావరణ మార్పులపై ఈ చర్యలుంటాయి. అలాగే పశుసంవర్ధకశాఖకు సంబంధించి మరో 1702 కోట్లతో కొత్తపథకం తీసుకువస్తున్నారు. పశుసంవర్ధక, డైయిరీపరంగా మరింతగా అధునాతన పద్ధతులతో >>2

# రాజస్థాన్‌లో కుప్పకూలిన మిగ్29 యుద్ధ విమానం

**బార్మర్(రాజస్థాన్), సెప్టెంబరు 2:** భారత వాయుసేనకు చెందిన మిగ్29 యుద్ధవిమానం కుప్పకూలిపోయింది. ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే పైలట్‌మాత్రం సురక్షితంగా బయట పడినట్లు పోలీసులు తెలిపారు. రాత్రివేళ శిక్షణా సమయంలో ఈ యుద్ధవిమానం కూలిపోయింది. బార్మర్ సెక్టార్‌లో రాత్రివేళల్లో యుద్ధవిమానాలపై శిక్షణ ఇస్తారు. ఐఎఫ్ మిగ్ 29 విమానం ఆదిశగానే రాత్రివేళల్లో శిక్షణ ఇస్తున్న తరుణంలో తీవ్రస్థాయి సాంకేతిక లోపం తలెత్తి కుప్పకూలిపోయినట్లు తేలింది.అయితే ముందుగానే సమస్యను గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో బయటపడినట్లు చెపుతున్నారు. పైలట్ సురక్షితంగానే ఉన్నాడని, ఎలాంటిప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఎయిర్‌పోర్స్ వెల్లడించింది. అయితేప్రమాదానికి గల కారణాలపై కోర్టు ఆఫ్ ఎంక్వయిరీకి ఆదేశించారు. రాత్రి పదిగంటలనప్రాంతంలో ఈ యుద్ధవిమానం నివాసిత ప్రాంతంలోనే కుప్పకూలింది.



వరదనీటిలో చిక్కుకున్న విజయవాడ నగరం



వరదబాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం



ప్రకాశం బ్యారేజ్ గేట్లను ఢీకొన్న బోట్లు

# అవిశ్రాంత సహాయం

>> వెళ్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన నిర్విరామంగా సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు.సోమవారం ఉదయం వరకు ఆయన ఆయన ఈ పర్యటన కొనసాగించారు.నేరుగా వరద బాధితులను కలుసుకున్నారు.వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బోటులో పర్యటిస్తున్నారు. అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, ఇబ్రహీం పట్టణం, ఫెర్రీ, జుపూడి, మూలపాడు ప్రాంతాల్లో పర్యటించారు.మూలపాడు,జూపూడి ప్రాంతాల్లో పర్యటించారు. జూపూడి, మూలపాడుల్లో ఇళ్ళలోకి నీళ్ల వచ్చి చేరడంతో ప్రజలు రోడ్లుపైకి వచ్చారు.ఆదివారం అర్ధరాత్రి సమయంలో బాధితుల వద్దకు వెళ్లి సిఎం సమస్యలు తెలుసుకున్నారు. విపత్తును దీటుగా ఎదుర్కోనే విషయంలో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు.ఇబ్బందులుంటే ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీనెంబర్‌కు 112,107లకు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు.ఎవ్వరు అధైర్యపడవద్దని,అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్విరామ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు ఉదయం 4గంటల సమయంలో విజయవాడ కలెక్టర్ వద్ద ఏర్పాటు చేసిన బస్సులో విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లారు.కొద్దిసేపటికే నిద్రలేచి అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.అనంతరం మళ్లీ బాధితులను పరామర్శించేందుకు ఆయనసిద్ధమయ్యారు.ఆ తరువాత సింగ్‌నగర్‌కు బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు, కృష్ణలంక,జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు పర్యటించారు.బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున చేపట్టి పునరావాస కార్యక్రమాలు,ఆహార పంపిణీపై ఆరా తీసారు.

యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్‌నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు.ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్ళగలిగినంత దూరం అందులో ప్రయాణించి.మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు.కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురద నీటిలోను కాలినడకనే తనపర్యటన కొనసాగించారు,మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రభుత్వం ఆదుకుంటుం దని, ,ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు.

## వ్యవ'సాయం' పథకాలు

>> రైతులను చదువరులను చేయాలని నిర్ణయించారు. ఇక ఉద్యానవన శాఖపరంగా కూడా సుస్థిర అభివృద్ధిదిశగా రూపుమార్చేందుకు వీలుగా 1129.30 కోట్లతో కొత్తపథకం తీసుకువచ్చారు. వాతావరణపరిస్థితులను తట్టుకునే వీలైన పంటలను అభివృద్ధిచేయడం, కూరగాయలు, పూల సాగు, పుట్టగొడుగుల పెంపకం వంటి పంటలను కూడా ప్రోత్సహించేందుకు ఈపథకం ముఖ్యోద్దేశ్యం. కృషి విజ్ఞాన కేంద్రాలను 1202 కోట్లతో అభివృద్ధిచేసేందుకు ఆమోదం తెలిపారు. అలాగే సహజవనరుల పర్యవేక్షణ, అభివృద్ధికి 1115 కోట్లతో మరో కొత్తపథకానికి కూడా కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. అదేవిధంగా భారత్ సెమికండక్టర్ మిషన్‌లోభాగంగా కేబినెట్ గుజరాత్‌లోని సనంద్‌లో 3300 కోట్లతో కొత్తసెమికండక్టర్ యూనిట్‌ను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది.పారిశ్రామిక, ఆటోమోటివ్, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికామ్, మొబైల్‌ఫోన్లుకు ఎంతో ఉపకరించే సెమికండక్టర్ చిప్‌లకొరత తీరినట్లవుతుంది.

# జలవిషాదం

>> చాయి. బుడమేరు ప్రభావిత ప్రాంతాలు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. శివారు ప్రాంతాలవారు పడవల్లో ప్రయాణిస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో దాదాపు 5-7 అడుగుల మేర వరదనీరు చేరగా, ప్రధాన, అంతర్గత రహదారులపై 4 అడుగుల ఎత్తున వరద నీరు ప్రవహిస్తోంది. ప్రజలు బయటకు వచ్చేందుకు అవకాశం లేక, నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు వీలులేక బిక్కుబిక్కుమని ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వరద నీరు పెరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చేరడంతో విద్యుత్ సరఫరా ఆపేశారు. దీంతో అనేక ప్రాంతాలు చీకట్లో మగ్గుతున్నాయి. ఎత్తయిన భవనాల్లో చిక్కుకుపోయినవారు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రులు అధికారులు ఆదివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నా, సహాయక చర్యలు ఆశాజనకంగా లేక ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంతాల్లో కొన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించగా చాలామంది ఇళ్లలోనే ఉండిపోయి అవస్థలు పడుతున్నారు. నూజివీడు వైపు వెళ్తున్న ఓ కుటుంబం వరదనీటిలో చిక్కుకుపోగా వాహనం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. వారు తప్పించుకుని సింగ్‌నగర్‌లో ఎత్తయిన ఓ ఇంటిలో తలదాచుకోగా చుట్టూనీరు చేరడంతో వారికి ఆహారం, తాగునీరు అందలేదు. విజయవాడ శివారు వాంబేకాలనీలోకి నాలుగు అడుగుల మేర నీరు చేరింది. బుడమేరు ఉద్ధృతి పెరిగి కట్ట పై నుంచి పొంగి ఏలూరు కాలవలోకి పొర్లడంతో విజయదుర్గనరగ్ బుడమేరు మధ్యకట్ట అంచున ఉన్న 600 నివాసాలు మునిగాయి. కండ్రికలోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆన్‌లైన్ పరీక్షలు రాసేందుకు 50 మంది విద్యార్థులు వచ్చారు. ఇంతలో బుడమేరు పొంగడంతో వరదనీటిలో చిక్కుకున్నారు. వీరిని కొందరు ట్రాక్టర్ ద్వారా సీమపంలోని ఓ హోటల్‌కు తీసుకొచ్చి అక్కడ ఉంచారు. ఇప్పటివరకు సురక్షిత ప్రాంతానికి తరలించలేదు. జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ పూర్తిగా మునిగిపోయింది. 20వేల మంది బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. పోలవరం కుడి కాలువతో పాటు బుడమేరకు కొంపల్లి , వెలగలేరు మధ్య చాలా ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. దీనివల్ల వరద మరింతగా ముంచెత్తే ప్రమాదం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇబ్రహీం పట్నం మండలం ఈలప్రోలు వద్ద బుడమేరకు గండి పడింది. వెలగలేరు వద్ద 11 షట్టర్లను 11 అడుగులు ఎత్తి దిగువకు నీరు వదలడంతో ఆ ప్రభావం విజయవాడ నగరంపై పడింది. వెలగలేరు వద్ద షట్టర్లను ఎత్తకపోతే ఎగువ ప్రాంతాలకు తీవ్ర నష్టంవాటిల్లుతుందని, కృష్ణా వరద వెనక్కు తన్ని ఎన్టీటీపీఎస్ ప్లాంట్‌లోకి నీరు చేరే ప్రమాదం ఉందని ఒత్తిళ్ల రావడంతో వెలగలేరు షట్టర్లను శనివారం రాత్రికి ఎత్తిడంతో విజయవాడను వరద అతలాకుతలం చేసినట్లు తెలుస్తోంది.

**ఎదలంకలో కొట్టుకు పోయిన 300 పాడిగేదెలు**

కృష్ణానది సమీపంలో లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. రాయపూడి పెద లంకలో సుమారు 300 పాడిగేదెల వరద నీటిలో కొట్టుకుపోయాయు. సుమారు 300 మంద్రి గ్రామస్థులను సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం పునరావాస కేంద్రానికి తరలిం చారు. ఇంకా సుమారు 70 మంది బాధితులు పెదలంకలోనే ఉన్నారు. వారంతా ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అభ్యర్థిస్తున్నారు. హెలికాప్టర్లద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గ్రామంలో 170 కుటుంబాలు ఉండగా..సుమారు 400 మంది జనాభా నివసిస్తున్నారు. కృష్ణానదిలో వరద ఉద్ధృతి కారణంగా మంతెన సత్యనారాయణ ఆశ్రమం సమీపంలో కరకట్టకు ఉన్న గేటు వద్ద వరద నీరులీక్ అవుతోంది.

**పునరావాస శిబిరానికి వస్తున్న బోటు గల్లంతు**

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలంలో పునరావాస శిబిరానికి తీసుకొస్తున్న బోటు గల్లంతైంది. అన్నవరపులంక నుంచి బాధితులను తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బోటులో 8మంది ఉన్నారు. వీరిలో ఆరుగురిని స్థానికులు కాపాడారు మరో ఇద్దరి ఆచూకీ కోసం సహాయం బృందాలు గాలిస్తున్నాయి.

# కొట్టుకుపోయిన ఏడు వంతెనలు

## 5 వందల మందికిపైగా సిబ్బందిచే పునరుద్ధరణ పనులు

### నాలుగు వందలకుపైగా రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగాపడింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అనేకచోట్ల రైల్వే ట్రాక్ దెబ్బ తినింది. విజయవాడ-ఖాజీపేట రైల్వే సెక్షన్‌లో రెండు వేర్వేరు చోట్ల మొత్తం ఏడు వంతెనలు కొట్టుకుపోయినట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం సమీపంలో ఇంటికన్నె వద్ద రైలు మార్గం పూర్తిగా దెబ్బతిన్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మహబూబాబాద్ సమీపంలో అయోధ్య చెరువుకట్ట పరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవడంతో రైలు ట్రాక్‌పై భారీ వరదనీరు ప్రవాహానికి కంకర పూర్తిగా కొట్టుకుపోయిందని సంబంధిత ఉన్నతాధికారులు చెప్పారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం సోమవారం ఎక్కడి రైలు సర్వీసులను అక్కడే నిలిపివేసి ప్రయాణికుల భద్రతా, రక్షణ చర్యలలో భాగంగా అల్పాహారం, భోజనం, ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా సమీప స్టేషన్‌లకు తరలించారు. యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గాల పునరుద్ధరణ చర్యలను చేపట్టామని మంగళవారం నాటికి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు దాదాపు 15 మందికిపైగా అధికారులు, 500 మందికిపైగా కార్మికులు రైలు మార్గాల పునరుద్ధరణ పనులను చేస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

ఇదిలా ఉండగా, కడపటి వార్తలు అందే సరికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 438 రైళ్లు రద్దు చేయగా, పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18, కాగా దారిమళ్లించిన రైళ్లు మరో 137 వెరసి మొత్తం 593 రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# అడ్డంకులు లేవు

>>వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు సహాయం అందించే చర్యలు సరైన విధంగా జరిగేలా చూస్తున్నారు. డివిజన్ల స్థాయిలో వార్డు సచివాలయ స్థాయిలో మంత్రులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి వివిధ అధికారులను క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. గత ప్రభుత్వంకాలువలు డ్రైన్లను సరైన మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల ఈ దుస్థితి ఎదురయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను బోట్లను రంగంలోకి దిగేలా చేశారు. ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయి. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాల నుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

## వరద ప్రభావం

**రద్దు అయిన మొత్తం రైళ్లు 471**

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18**

**దారి మళ్లించిన రైళ్లు 160**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగా పడింది. సోమవారం సాయంత్రం వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రద్దు చేసిన మొత్తం రైళ్లు 471 కాగా, పాక్షికంగారద్దు చేసిన రైళ్లు 18, దారి మళ్లించిన రైళ్లు మరో 160 వెరసి మొత్తం 649 రైళ్ల నిర్వహణకు, అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 676865
2nd Prize Rs.7000/- 35372
3rd Prize Rs.3500/-
01423 10356 24145 54208 60014
61271 62818 64021 73117 74203
4th Prize Rs.200/-
1125 1649 3298 5298 7358
8032 8199 8573 9112 9838
5th Prize Rs.100/-
0837 1105 1318 1751 2097
3599 4697 6533 7703 9488
6th Prize Rs.50/-
0123 1513 3226 4985 7007 8527
0206 1873 3291 5111 7066 8549
0249 1946 3409 5189 7152 8574
0293 1967 3449 5261 7350 8833
0301 1995 3534 5386 7354 8869
0306 2103 3540 5422 7419 8916
0620 2155 3817 5476 7487 8950
0633 2159 3849 5768 7502 8961
0693 2183 3884 5838 7772 9012
0732 2325 4020 5985 7831 9095
0762 2375 4328 6014 7855 9354
0832 2410 4362 6152 7870 9368
1007 2425 4433 6264 8136 9540
1124 2463 4677 6284 8206 9607
1297 2558 4870 6700 8356 9805
1384 2847 4900 6755 8362
1421 2979 4984 6808 8400

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 629529
2nd Prize Rs.7000/- 29160
3rd Prize Rs.3500/-
11015 13466 38566 50624 52081
58633 75033 88526 92941 93744
4th Prize Rs.200/-
0107 1705 4068 4430 4708
6907 7279 7678 8244 9356
5th Prize Rs.100/-
2148 2973 3312 3455 5449
5971 6038 6483 6728 9929
6th Prize Rs.50/-
0021 2069 3274 4741 6335 8094
0202 2083 3301 4851 6360 8129
0231 2297 3401 5052 6442 8172
0337 2392 3411 5225 6460 8328
0408 2452 3485 5287 6503 8576
0448 2473 3550 5455 6567 8796
0547 2515 3791 5531 6626 8898
0758 2775 3898 5656 6636 9067
0784 2788 4028 5875 6814 9088
0800 2794 4063 5938 6826 9105
0847 2979 4115 6008 6946 9245
0989 3032 4185 6051 7306 9267
1159 3059 4346 6073 7664 9374
1586 3091 4407 6106 7669 9539
1638 3109 4519 6128 7735 9729
1707 3142 4524 6229 7809
2044 3204 4714 6257 8024

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 997346
2nd Prize Rs.7000/- 71836
3rd Prize Rs.3500/-
06752 09534 16547 47673 55780
59997 68695 72501 76453 89530
4th Prize Rs.200/-
1109 1326 2041 3421 3474
3560 7012 8258 8860 9784
5th Prize Rs.100/-
0070 0481 2394 3862 4562
5853 6225 7712 9029 9956
6th Prize Rs.50/-
0004 1871 3697 5289 7379 8828
0014 1937 3706 5318 7406 8898
0198 2059 3823 5362 7487 8920
0547 2257 3965 5826 7489 9077
0679 2375 4017 5839 7661 9094
0712 2393 4085 5843 7723 9097
0780 2532 4210 5893 7804 9167
0839 2727 4256 5906 7869 9242
0840 2743 4298 6395 8158 9304
0912 2854 4330 6436 8207 9457
1162 3040 4342 6536 8229 9554
1272 3107 4414 6681 8302 9623
1347 3136 4611 6720 8679 9639
1375 3275 4799 6727 8727 9685
1412 3372 5051 6827 8768 9827
1802 3576 5207 7069 8817
1838 3679 5286 7233 8822

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 771822
2nd Prize Rs.7000/- 80796
3rd Prize Rs.3500/-
01229 04636 34591 49706 50659
57497 59414 68108 80761 93341
4th Prize Rs.200/-
0110 0680 0960 1316 3581
5078 5201 8469 9441 9841
5th Prize Rs.100/-
2033 2588 3410 4115 4203
5789 5923 5965 8289 8846
6th Prize Rs.50/-
0115 1523 3618 5523 7678 8812
0139 1576 3699 5677 7702 8875
0232 1588 3798 5775 7722 8927
0253 1591 3831 5805 7800 9005
0285 1696 3909 5810 7943 9036
0385 1821 4028 6124 7945 9105
0449 1970 4039 6465 8160 9222
0562 2050 4225 6589 8329 9313
0712 2140 4834 6744 8372 9379
0823 2333 4957 6765 8420 9432
0882 2350 4963 6984 8483 9446
1064 2575 5203 7054 8501 9688
1076 3202 5255 7058 8506 9697
1304 3210 5257 7078 8581 9762
1311 3244 5318 7353 8703 9837
1475 3390 5392 7587 8739
1517 3506 5441 7617 8756

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 648124
2nd Prize Rs.7000/- 12121
3rd Prize Rs.3500/-
07787 10156 12391 21244 31466
51506 55587 57503 59195 77066
4th Prize Rs.200/-
0623 1039 1148 1288 2268
3241 3401 3835 4388 8102
5th Prize Rs.100/-
0120 0476 0605 0777 1638
2209 2471 6443 8842 9889
6th Prize Rs.50/-
0301 1922 3855 5311 7145 9082
0406 2048 3955 5345 7456 9164
0728 2064 3969 5384 7481 9224
0763 2318 4303 5579 7710 9228
0824 2469 4344 5629 7713 9262
0943 2588 4415 5663 7801 9482
1044 2666 4441 5763 7827 9488
1058 2857 4539 5797 7861 9520
1071 2943 4735 5951 8070 9573
1134 3010 4766 6069 8112 9599
1168 3096 4826 6106 8222 9703
1181 3234 4828 6145 8403 9706
1206 3328 4873 6211 8584 9794
1287 3506 4878 6262 8675 9924
1483 3721 4912 6545 8686 9949
1490 3801 5179 6849 8863
1800 3820 5231 6903 8996

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 813700
2nd Prize Rs.7000/- 94866
3rd Prize Rs.3500/-
00617 17297 20956 45763 48350
63632 75021 92744 93172 97664
4th Prize Rs.200/-
0988 1200 2053 2091 3236
3509 7053 8179 9260 9715
5th Prize Rs.100/-
0672 1410 3924 5137 5246
7485 8296 8671 9550 9710
6th Prize Rs.50/-
0002 1225 3282 4752 6488 8489
0010 1285 3635 4925 6612 8518
0075 1290 3716 4928 6647 8603
0078 1308 3723 5182 6914 8763
0108 1332 3777 5388 6987 8989
0302 1486 3849 5449 7264 9284
0349 1810 4003 5461 7294 9322
0351 1835 4016 5615 7413 9394
0432 2005 4059 5626 7539 9395
0548 2041 4093 5645 7777 9404
0625 2150 4095 5796 7785 9534
0679 2231 4134 5866 7902 9761
0742 2361 4205 5945 8016 9810
0776 2500 4221 6231 8107 9891
0860 2597 4491 6240 8210 9992
0894 2853 4671 6404 8405
1215 2900 4701 6422 8449

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661618
2nd Prize Rs.7000/- 21405
3rd Prize Rs.3500/-
10954 16280 18269 20147 35985
62461 84828 88020 91428 96783
4th Prize Rs.200/-
0471 3562 3767 4313 5927
6193 8217 8362 9732 9833
5th Prize Rs.100/-
0141 0498 3404 3668 4049
4393 5352 6722 7002 8553
6th Prize Rs.50/-
0022 1939 3652 5407 6758 8744
0063 2049 3666 5625 6794 8766
0130 2177 3689 5699 6808 8847
0182 2260 3730 5700 6897 8873
0438 2302 3738 5769 7127 8903
0720 2338 3965 5829 7277 8995
0789 2360 4292 6030 7421 9012
0847 2474 4332 6196 7494 9147
1063 2550 4421 6296 7518 9198
1285 2587 4547 6320 7520 9345
1301 2668 4555 6337 7536 9353
1394 2686 4589 6362 7562 9409
1526 2775 4748 6390 7788 9641
1729 2779 5004 6531 8018 9829
1764 2943 5134 6552 8610 9866
1915 3105 5251 6553 8664
1935 3534 5294 6687 8739

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 267965
2nd Prize Rs.7000/- 20822
3rd Prize Rs.3500/-
05477 14582 15730 19015 19675
45867 54269 64337 72395 86598
4th Prize Rs.200/-
1430 1945 2617 3227 4865
5085 5551 5778 6815 9676
5th Prize Rs.100/-
1639 2122 2803 3705 4640
4742 7344 7939 8356 9537
6th Prize Rs.50/-
0011 2014 3372 4898 6336 8370
0056 2048 3635 4996 6356 8443
0339 2181 3700 5207 6424 8444
0455 2265 3789 5260 6490 8597
0470 2330 3829 5432 6641 8799
0532 2331 4088 5710 6945 9026
0662 2335 4201 5742 6966 9046
0849 2676 4245 5810 7198 9324
0990 2821 4250 5832 7246 9400
1007 2963 4324 5903 7533 9425
1071 3089 4382 5940 7646 9464
1381 3122 4414 5967 7670 9623
1387 3226 4476 6000 7726 9699
1447 3237 4511 6034 7917 9881
1546 3267 4562 6162 8009 9907
1673 3340 4579 6287 8149
1907 3342 4749 6331 8168

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 178334
2nd Prize Rs.7000/- 51276
3rd Prize Rs.3500/-
10502 28505 31042 43933 49949
60123 61310 61997 68862 79353
4th Prize Rs.200/-
2481 2753 2874 3100 3351
5179 6095 6587 6984 7398
5th Prize Rs.100/-
0897 3233 3292 5740 6314
6777 7509 7627 7687 8630
6th Prize Rs.50/-
0183 1414 2926 4450 6408 8208
0334 1423 2988 4669 6463 8243
0430 1436 3002 4780 6808 8295
0495 1647 3011 5148 6880 8328
0543 1673 3021 5174 6971 8680
0623 1767 3268 5178 7037 8743
0888 1945 3469 5193 7212 8819
0952 2041 3575 5525 7224 9004
0967 2097 3654 5827 7229 9015
1007 2134 3681 5962 7301 9084
1017 2189 3858 6090 7510 9092
1059 2241 3877 6152 7644 9522
1083 2248 3921 6189 7709 9587
1120 2384 3922 6199 7765 9588
1180 2502 4049 6232 7817 9902
1185 2653 4265 6238 7846
1284 2839 4418 6299 7977

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 573559
2nd Prize Rs.7000/- 10999
3rd Prize Rs.3500/-
07317 10484 24461 50313 50689
69262 76152 77209 84831 98156
4th Prize Rs.200/-
0610 1406 4071 5102 6646
7768 7793 8643 8655 9292
5th Prize Rs.100/-
0330 0817 1955 2460 4452
4756 5414 6204 6340 6353
6th Prize Rs.50/-
0061 2284 4422 5430 7123 8943
0282 2306 4584 5539 7339 8977
0343 2448 4609 5649 7416 8986
0401 2645 4628 5773 7488 9011
0468 2647 4675 5923 7720 9029
0693 3074 4824 6029 7728 9113
1009 3239 4841 6164 7876 9203
1219 3313 4907 6256 7924 9225
1237 3445 4928 6257 8063 9240
1254 3485 5099 6404 8106 9255
1318 3633 5126 6410 8178 9495
1373 3756 5190 6492 8195 9534
1483 3834 5240 6504 8374 9640
1666 3922 5253 6617 8577 9705
1969 4127 5283 6716 8692 9801
1993 4231 5302 6737 8819
2015 4269 5391 6911 8860

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 859511
2nd Prize Rs.7000/- 94591
3rd Prize Rs.3500/-
15349 15587 26306 26764 37574
48171 61559 72556 83282 94388
4th Prize Rs.200/-
1300 1449 2061 2882 4458
4701 4762 5138 6822 9492
5th Prize Rs.100/-
0331 1152 1842 2156 2702
4797 6505 6965 8147 9735
6th Prize Rs.50/-
0002 1447 3095 4346 5878 8386
0048 1753 3260 4432 5974 8535
0078 1811 3390 4536 6594 8798
0162 1833 3513 4552 6797 8811
0341 1835 3547 4641 6913 8915
0365 1906 3610 4830 6973 8987
0729 1986 3693 4862 7046 9185
0953 2058 3711 4979 7088 9318
1031 2435 3743 5057 7246 9510
1036 2555 3774 5111 7395 9552
1084 2576 3895 5366 7556 9569
1093 2711 3901 5386 7705 9607
1112 2818 3942 5410 7759 9623
1260 2849 4045 5579 7767 9711
1292 2870 4130 5594 8200 9835
1344 3017 4212 5630 8263
1353 3037 4234 5652 8360

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558625
2nd Prize Rs.7000/- 82933
3rd Prize Rs.3500/-
14302 14792 25291 36146 36419
47320 47824 58198 69720 71767
4th Prize Rs.200/-
0244 1345 3620 3632 3729
4375 5691 6688 8112 8259
5th Prize Rs.100/-
0838 1034 2247 2305 6065
7149 7705 7917 8344 9909
6th Prize Rs.50/-
0194 1594 3098 4939 6266 8641
0237 1823 3153 4978 6488 8727
0256 1941 3393 5001 6505 8862
0633 2146 3405 5044 6600 8929
0786 2263 3514 5211 6653 8966
0926 2362 3521 5229 6944 8990
0999 2543 3685 5348 7123 9083
1038 2605 3709 5416 7146 9144
1124 2606 3794 5502 7187 9185
1263 2616 3801 5590 7332 9419
1271 2630 3852 5789 7578 9637
1317 2721 4049 5803 7651 9718
1415 2826 4162 5818 7828 9777
1497 2921 4287 5865 7855 9864
1509 3003 4312 5930 7958 9920
1517 3006 4381 5953 8218
1567 3053 4891 5973 8365


# ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పరిశీలించి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. తన కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఆయన సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలించారు. విజయవాడ-ఖాజీపేట్ సెక్షన్‌లో ఇంటికన్నె-కేసముద్రం రైలు మార్గాల పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ట్రాక్ పునరుద్ధరణ పనులపురోగతిని సమీక్షించారు. ఇంటికన్నె-కేసముద్రం సెక్షన్‌లోని కిలోమీటర్ నెంబర్ 418, 432 సమీపంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రైలు పట్టాలపై పొంగి ప్రవహిస్తుండటంతో రైల్వేట్రాక్ దెబ్బతినడమైంది. ఈ సందర్భంగా పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించి, సమీక్షించారు. ఇంటికన్నె-కే సముద్రం స్టేషన్‌ల మధ్య వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్ధరణ ప్రణాళికలపై వివరణాత్మక చర్చలు జరిపారు. పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు, వీలైనంత త్వరగా రైలు మార్గాలను పునరుద్ధరించి, రైలు సర్వీసులను వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ రేయింబవళ్లు చిత్తశుద్ధితో పునరుద్ధరణ పనులు తెస్తున్నట్లు తెలిపారు.

కిలోమీటర్ నెంబర్ 418 కి.మీ వద్ద సెక్షన్‌లోని ఐదు ప్రాంతాలలో రైలుమార్గం తీవ్రంగా దెబ్బతినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతిన్న రైలు మార్గాలను పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే 432 కిలోమీటర్ వద్ద 4 ప్రాంతాల వద్ద వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిలో మూడింటిని పునరుద్ధరించగా, మిగిలిన ప్రాంతంలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

# వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ తాజా వరద ప్రభావితంశాలను సోమవారం రాత్రి వెల్లండించింది., రాష్ట్రంలో ఇంత వరకు 19మంది మృతిచెందగా ఇద్దరు గల్లంతు అయ్యారు.136 పశువులు,59,700 కోళ్లు మరణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా 808 కిలో మీటర్లు పొడవున ఆర్‌అండ్‌బి రోడ్లు దెబ్బతిన్నవి, 1,72,542 హెకార్లులో వరి పంట, 14,959 హెకార్డుల్లో హెకార్టుల్లో ఉద్యాన వన పంటలు నీట మునిగాయి, ఈ నష్టంపై కచ్చితమైన అంచనా రావాల్సి ఉంది.ప్రకాశం బ్యారేజీ వద్ద 11,25చచ876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల,41927 మందికి పునరావాస కేంద్రాలుద్వారా ఆశ్రయం కల్పించాం. 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా ఆశ్రయం ఇచ్చారు.171 వైద్యశిబిరాలును ఏర్పాటు చేసామన్నారు. సహాయక చర్యల్లో 36 ఎన్‌డిఆర్పిఎఫ్,ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు నిరంతర సేవలు అందిస్తున్నాయి,బాధితులకు ఈ రోజు3లక్షలఆహర ప్యాకేట్లు,మంచినీరు, ఎప్పటికప్పుడు అందించేందుకు 5హెలికాపర్టులును వినియోగిస్తున్నారు.188 బోట్లురె,238 బందిగజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచారు. టోల్‌ఫ్రీ నెంబరు 112, 1070, 18004250101 అందుబాటులో ఉన్నాయి.

# ఇంత అలసత్వమా?

>> కుండా చూడాలన్నారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమస్యను రెండుమూడు రోజుల పాటు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు.యనమలకుదురు,పటమట,రామలింగేశ్వర్ నగర్.జక్కంపూడి.భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో ప్రయాణించి, మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు.బురదనీటిలోను కాలినడకనే తన పర్యటన కొనసాగించారు,మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటుద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 03-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.7.25
పుబ్బ రా.3.09
వర్జ్యం ఉ.9.16-11.03
దు.ఉ.8.31-9.21
2) రా.11.28-12.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి. కోర్టుకేసులనుండి బయటపడతారు.

**సింహం :** పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** పనులు శ్రమానంతరం పూర్తికాగలవు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ధన లాభం.

**వృశ్చికం:** ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంవల్ల కొంత ఊరటచెందుతారు.

**మకరం:**రాజకీయ, పారిశ్రామిక రంగాలవారు అరుదైన సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** అకారణంగా వివాదాలు ఏర్పడతాయి. జాగ్రత్త అవసరం. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కరకట్టను కాపాడి, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం



## మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు2 ,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా కరకట్ట బలహీనంగా ఉన్న చోట్ల మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా పరిధిలో కరకట్టను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు బలహీనంగా ఉన్నచోట్ల మరమ్మతులు చేస్తున్నామన్నారు. కృష్ణానది వరద దృష్ట్యా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మొత్తం 12 చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. దాన్ని కాపాడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు స్వీయ పర్యవేక్షణలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు.వరద బాధిత శిభిరాలకు అవసరమైన ఆహారం,పాలు, నీళ్ళు,వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం చేపట్టే సహాయక చర్యలతో పాటు నాయకులు,శ్రేణులు కూడ సహాయం చేయడం అవసరమన్నారు. ఆహారం,రక్షిత నీరు అందించాలని, అదే విధంగా పిల్లలకు పాలు,బ్రెడ్, బిస్కెట్లు వంటివి అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవరసమన్నారు. అందరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి, తమ పార్టీనేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు పేరిట వేడుకలు చేయ వద్దన్నారు. వాటికి బదులుగా ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్నారు.ప్రతి ఒక్క రికి అండగా నిలవాలన్నారు.క్షేత్రస్థాయికి వెళ్ళి సేవలు అందించాలన్నారు. విధానం అమలు చేసామన్నారు,



## సిఎం చంద్రబాబుకు విరాళమందిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలతో,వరదలతో ఇబ్బంది పడుతున్న బాధితుల సహాయక చర్యలు కోసం విజయ లక్ష్మి, నిర్మలాదేవి, రాణి అనే ముగ్గురు అక్క చెల్లెళ్ళు ఒక్కొక్కరు రూ.50వేల విరాళాన్ని సీ ఎం చంద్రబాబుకు నేరుగా అందించారు. ముఖ్యమంత్రి విజయవాడలో వరద సహాయక చర్యల్లో ఉండగా ఆయనను కలుసుకుని మొత్తాన్ని ఇచ్చారు. చంద్రబాబు వారిని అభినందించారు.

## వరదలకు పంట నష్టం బాగానే జరిగింది, అధికారిక లెక్కలు రావాలి : వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలకు ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారమని వ్యవసాయశాఖా మంత్రి కె,అచ్చెన్నాయుడు తెలిపారు. వరదల్లో ముగ్గురు గల్లంతయ్యారని తెలిపారు.20 జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నామన్నారు.ఇంకా అధికారిక లెక్కలు రావాల్సి ఉందన్నారు.1067,57 మీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.సుమారు 4లక్షల ఎకరాల మాగాణి,ఉద్యాన పంటలపై వరద ప్రభావం ఉందన్నారు.రైతులందరికి అండగా ఉంటామన్నారు.విజయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు.వరద నీటిలోకి దిగి సహాయక చర్యలను నేరుగా మంత్రి పర్యవేక్షిస్తున్నారు.వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు.వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు.వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిభిరాల్లో ఉంచుతామన్నారు.

# 'లడ్డూ'పై ఆంక్షల దుమారం!



**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు....అనాధరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులు తీసుకెళ్ళే విషయంపై టిటిడి అధికారుల ఏకపక్ష నిర్ణయం పెద్ద దుమారంరేపుతోంది. అటు భక్తులనుండేగాక ఇటు ప్రజాసంఘాలు, రాజకీయనేతల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోజువారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులు పలు రకాలుగా ఏడు కొండల వేంకటేశ్వరుని దర్శించు కుంటున్నారు. అన్ని రకాల దర్శనాల భక్తులకు ఒక ఉచిత లడ్డూను టిటిడి అందిస్తున్న విషయం విదితమే. అదనంగా లడ్డూప్రసాదాలు కావాలంటే 50 రూపాయలు ఒక్కోలడ్డూ కొనుగోలుచేస్తున్నారు. ఈ లడ్డూలు కొనుగోలుకు కూడా తాజాగా టిటిడి అధికారులు ఆంక్షలు అమలుచేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రోక్తం లడ్డూ ధర 50 రూపాయలు విక్రయిస్తున్నారు. కళ్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ) 200 రూపాయలుగా నిర్ణయించి భక్తులకు అమ్ముతున్నారు. ఇక వడ ప్రసాదం 100 రూపాయలు ధర పెంచినా అరుదుగా మారినా సామాన్య భక్తులకు వడలు దొరకడం గగనమే. ఈ నేపథ్యంలో రోజువారీగా తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు వస్తున్నారు. రోజుకు సరాసరి 70వేలమంది నుండి 80వేలమంది వరకు భక్తులు స్వామివారిని దర్శనం చేసు కుంటున్నారు. తిరుమలలో ప్రస్తుతం టిటిడి పోటులో 4నుండి 4.20లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. 70వేలలడ్డూలు ఉచితంగా అందిస్తే మిగిలిన 3.50లక్షల లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరాంధ్రకు చెందిన భక్తులేగాక తెలుగురాష్ట్రాల నుండి వస్తున్న శ్రీవారి భక్తులు

> - భక్తుల విషయంలో టిటిడి వైఖరిపై భిన్నాభిప్రాయాలు
> - దర్శనం భక్తులకు తగినన్ని ఇస్తామంటున్న టిటిడి

కూడా ఒక్కో కుటుంబం కనీసం 10లడ్డూల నుండి 20లడ్డూల వరకు తమవెంట తీసుకెళుతున్నారు. తిరుమల దర్శనం అంటేనే స్వామివారి లడ్డూప్రసాదం ప్రియంగా స్వీకరిస్తున్నారు. అంతేగాక ఇష్టదైవమ్ దర్శనం చేసుకువచ్చామని చెబితే లడ్డూతీసుకురాలేదా అని అడిగే స్నేహితులు, కుటుంబసభ్యులు, బంధువులు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కనీసం ప్రతి భక్త బృందం ఒక్కొక్కరు 10లడ్డూలు వెంట తీసుకెళ్ళినా 4లక్షల వరకు లడ్డూలు తిరుమలలో అవసరం అవుతాయి. లడ్డూల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాల్సిన టిటిడి అధికారులు ఉన్న విధానం లోపభూయిష్టమని, దళారులు లడ్డూలను అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలతో భక్తులపై ఆంక్షలు అమలు చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత,భక్తివిశ్వాసం ప్రపంచంలో మరే దేవుని లడ్డూకు లేదంటే అతిశయోక్తిలేదు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి లడ్డూలకు ప్రత్యేకత సంతరించుకుంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ముడిసరుకుల ధరలను బట్టి ఒక్కో లడ్డూతయారీకి 38రూపాయల వరకు వ్యయం చేస్తున్నారు. ఇంకా 12రూపాయలు టిటిడికి లాభం చేకూరుతుందని ప్రజాసంఘాలు, టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పుడు లడ్డూప్రసాదాలు దళారులు కొనుగోలుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని టిటిడిఅధికారుల వాదనపై రాజకీయనేతలు, ప్రజాసంఘాలు భిన్నాభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి యాజమాన్యం ఇప్పుడు లడ్డూప్రసాదాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, అకారణంగా లడ్డూల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 1.30లక్షలమంది భక్తులు వస్తుంటే లడ్డూప్రసాదాలకు డిమాండ్ లేక పోతుందా?!అదనపు లడ్డూలు ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాల్సింది పోయి భక్తుల లడ్డూలపై ఆంక్షలు ఎంతవరకు సమంజసమనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలపై ఆంక్షలను ఎత్తివేయాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి, సిపిఎం నేత కందారపు మురళి టిటిడికి విజ్ఞప్తి చేశారు.

టిటిడి అధికారులు మాత్రం దర్శనం చేసుకున్న భక్తులకు తగినన్ని లడ్డూలు ఇస్తామంటున్న విషయంలో తేడా ఉందని చెబుతున్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న దర్శనంతో సంతోషం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉంటుందని, ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఎంపి నాగరాజు, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్, మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ జివి లక్ష్మి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## అక్టోబర్ 7నుండి 9వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిషేధం

**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అక్టోబర్ 4నుండి జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు ముందురోజు నుండి 48గంటలు పాటు ద్విచక్రవాహనాలు నిషేధం అమలుచేస్తున్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు అత్యంత విశిష్టమైన గరుడసేవకు భక్తులు దేశంనలుమూలల నుండి విచ్చేస్తారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా అక్టోబర్ 7వతేదీ సాయంత్రం నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు టిటిడి పూర్తిగా నిషేధించింది. తిరుమల, తిరుపతి స్థానికులు ,భక్తులు సహకరించాలని కోరారు.

# కుప్పం రెస్కో మాజీ ఛైర్మన్ సెంథిల్‌కుమార్ అరెస్ట్

**- 23.85లక్షలు డీజిల్ బిల్లుల పేరిట దుర్వినియోగం .. 13వతేది వరకు రిమాండ్!**



మాజీ రెస్కోఛైర్మన్ సెంథిల్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకెళ్తున్న దృశ్యం

**కుప్పం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) మాజీ ఛైర్మన్ సెంథిల్‌కుమార్‌ను కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు అరెస్ట్ చేశారు. కుప్పం రెస్కో పరిధిలో సంస్థ నిధులను దుర్వినియోగం చేశారనే ఫిర్యాదు మేరకు రెస్కోఛైర్మన్ సెంథిల్‌కుమార్, మాజీ ఎండి సుబ్రమణ్యం, జెఎఒ కృష్ణమూర్తిలపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రెస్కో ఛైర్మన్ సెంథిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. అనంతరం పోలీసులు సెందిల్‌కుమార్‌ను మదనపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ ఆగస్టు 23వతేది కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు అర్బన్ సిఐ జిటి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రెస్కో ఛైర్మన్‌గా పనిచేసిన సెందిల్‌కుమార్ రెస్కో మేనేజింగ్ డైరెక్టర్‌కు కేటాయించిన స్కార్పియో వాహనం (ఎపి03సిటి4242)ను జెఎఓ కృష్ణమూర్తి సహకారంతో దుర్వినియోగపరచినట్లు రెస్కో ఎంపి సోమశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెస్కో పరిధిలో ఉండే ఈ వాహనానికి డీజిల్ బిల్లుల పేరిట 23.85లక్షల నిధులు పక్కదారి పట్టించి సంస్థకు ఆర్థికంగా నష్టపరచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్బన్ సిఐ జిటి నాయుడు బృందం సెందిల్‌కుమార్ ఆచూకీ కోసం గాలించగా తమిళనాడులో సోమవారం ఉదయం సెందిల్‌కుమార్ పట్టుబడడంతో సాయంత్రం కుప్పం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో సెందిల్‌కుమార్‌ను పోలీసులు మదనపల్లి సబ్‌జైలుకు గట్టి బందోబస్తు మధ్య తరలించారు. మరో పక్క కుప్పం రెస్కోలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తులు సైతం కొనసాగుతున్నాయి. ఓ పక్క సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి ఇదివరకే రెండుసార్లు విచారణ చేపట్టారు. అలాగే ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారుల బృందం కూడా రెండు దఫాలుగా రెస్కో కార్యాలయంలో విచారణ చేపట్టి పలు ఫైళ్లను తీసుకెళ్లారు. త్వరలోనే ఈ విచారణ నివేదికలు సైతం

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో అపశ్రుతి

### విద్యుత్ షాక్‌తోయువకుడు మృతి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలలో సోమవారం అపశృతి చోటుచేసుకున్నది. విద్యుత్ షాక్‌తో యువకుడు బత్తల గోపి (38) మృతి చెందాడు. స్థానిక వివరాల మేరకు.. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అనుప్పల్లి కూడలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా పైన వున్న 11 కెవి విద్యుత్ తీగలు ఫ్లెక్సీల ఫ్రేమ్‌లకు తగలడంతో బత్తల గోపి మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మధుకు తీవ్రగాయా లయ్యాయి. మధును హుటాహుటిన తిరుపతి రుయాకు తరలించి, వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామా జంనేయులు సంఘటనా స్థలికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి, కేసు విచారణ చేపట్టారు.

# వాడ వాడల్లో సంబరాలు: సామాజిక కార్యక్రమాలు

## పుణ్యక్షేత్రంలో డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ సంబరాలు మిన్ను ముట్టాయి.కార్యకర్తల్లో నూతనోత్సహాం చోటు చేసుకుంది. ఆయన జన్మదిన సందర్భంగా అన్నదానాలు, రక్తదానాలు,కేక్ కటింగ్‌లు నిర్వహించారు. జనసేన,బిజెపి,తెలుగుదేశం నాయకులు హాజరై సంబరాలను జరుపుకున్నారు.నియోజకవర్గం ఇన్‌చార్జి వినూత కోట ఉదయం నుంచి నియోజకవర్గంలో సుమారు 24 కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అదే పార్టీకి చెందిన ఉమ్మడి జిల్లా కార్యదర్శి చక్రధర్ సారథ్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌లు హాజరయ్యారు.పలు చోట్ల 'క్లీన్ అండ్ గ్రీన్'కార్యక్రమాల్లో భాగంగా వీధులను పరిశుభ్రం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు.

**జనసైనికుల్లో నూతనోత్సహం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధి,కృష్ణారెడ్డి మండపం వద్ద నియోజకవర్గం వినూత కోట సారథ్యంలో జనసేన జెండా ఆవిష్కరణ జరిపారు.రామసేతు వంతెన వద్ద జెండాను ఎగురవేసి కేక్ కటింగ్ జరిపారు. పేదలకు అన్నదానం జరిపారు. తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ జరిపారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధిలో జెండాఆవిష్కరణ గావించారు. అక్కడ అభిమానుల మధ్య కేక్ కటింగ్ జరిపి సంబరాలు నిర్వహించారు. రాచగున్నేరి పంచాయతీలోని కోళ్ళ పారం లోనూ, గ్రామంలో సామాజిక కార్యక్ర మాలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఏర్పేడు మండలంలోని ఏర్పేడు పంచాయతీ, పాపానాయుడుపేటలో నిర్వహించిన కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు, వారికి ధృవ పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి వినూత

**రక్తదానాలు:చెట్లు నాటే కార్యక్రమాలు:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు ప్రకృతికి ఉపయోగపడే కార్యక్రమాలను జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ,రోటరీ క్లబ్ నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది జనసైనికులు రక్తదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోట చంద్రబాబు,జనసైనికలు, వీర మహిళలు రక్తదానం జరిపారు. కాగా శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి,తొట్టంబేడు మండలంలోని గురుకుల పాళెం,శ్రీకాళహస్తి మండలంలోని మిట్ట వీధి,ఏర్పేడు మండలంలోని మండల అభివృద్ధి కార్యక్రమాలు,రేణిగుంట మండలం విప్పమాను కండ్రిగ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లను నాటారు. కాగా రేణిగుంటలోని అభయక్షేత్రం దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసారు.వారికి అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమాల్లో జనసైనికులతో పాటు వీర మహిళలు పాల్గొన్నారు.

# 1000 కేజీల కేకుతో జనసేనాని పవన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త -విద్య** నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గుడి హరిరెడ్డి, పెనుమల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా గంగపట్నం గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 1000కేజీల(టన్ను) భారీ బరువున్న కేకున్‌కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 500మందికి పైగా అభిమానులు స్వచందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. రానున్న రోజుల్లో పవన్ అభిమానులు మిరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, సన్నా రవీంద్రా రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపుకు గురైన విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటించారు.మోకాటి లోతు నీటిలో ఆయన కృష్ణలంక,ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల్లోను,కరకట్ట ప్రాంతాల్లోను పర్యటించారు.అక్కడి వరద బాధిత ప్రజలను ఆయన పరామర్శించారు.వారికి సహాయక చర్యలు అందుతున్నది లేని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.జగన్ ప్రభుత్వం కట్టిన రివాల్వింగ్ వాల్ వలన మంచి జరిగిందని ,వరద పోటు తమ ప్రాంతాలపై రాకుండా అడ్డుకుందని ఆయనకు పలువురు వివరించారు.వారికి సహాయక చర్యలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని మాజీ సీఎం జగన్ తెలిపారు. తమ పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు.అందరికి మంచి జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు కడప వెళ్ళి తిరిగి వస్తూ మాజీ సీఎం జగన్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు


# ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ఉధృతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు , వాహనాలతో అక్కడరదద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజి వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది.

# విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**- లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

**- బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ - రవాణా,యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త:** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించారని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినుల పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణమాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి వర్యులు ప్రభుత్వం తరుపున తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పేనారావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు.లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్తను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారని కఠినమైన చర్యలు పోలీసులు తీసుకుంటారని అన్నారు.ఆస్పత్రి సూపరిటెంట్ ,డాక్టర్ సులోచన,పద్మావతి, మదనమోహన్, ఆరిఫుల్ల, షఫీ నాయక్, అమీర్, మల్లికార్జున, నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారతావని

### బిజెపినేత సాయి లోకేష్‌కుమార్

**చౌడేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లోనూ పోటీ పడుతోందని రాజంపేట పార్లమెంటరీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కుమార్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఐక్యరాజ్య సమితిలో భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ పరంగా శాశ్వత సభ్యత్వానికి పోటీ పడుతోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి చేయూత నివ్వాలని కోరారు. బిజెపిని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి పాటు పడాలన్నారు. సభ్యత్వ నమోదులో ముందుండాలని పిలుపునిచ్చారు.

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-జేన్ పోర్టర్

# ఆదుకోవాల్సిన తరుణమిది

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను చిగురుటాకులా వణికించాయి. ముఖ్యంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా ఏకధాటిగా కురిసిన వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందకుండా ఈ వర్షాలు ఒక్కసారిగా జనజీవనంపై విరుచుకుపడ్డాయని చెప్పొచ్చు. తెలంగాణలో ఇరవైనాలుగు గంటల వ్యవధిలో ఎనిమిది ప్రాంతాల్లో ఏకంగా దాదాపు యాభై సెంటీమీటర్ల వరకు వర్షం కురిసి సరికొత్త రికార్డును సృష్టించింది. సాధారణంగా ఒక్కరోజులో ఇరవై సెంటీమీటర్లకుపైగా వానలు కురిస్తే కుంభవృష్టిగా పరిగణిస్తారు. కానీ ఎన్నో జిల్లాల్లోఅంతకుమించి కురిసిన వర్షాలతో వరదలు పోటెత్తి జనం విలవిల్లాడారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పరిస్థితి క్లిష్టంగా మారింది. ఖమ్మం జిల్లాలో కాకరవాయిలో యాభైరెండు సెంటీమీటర్లకుపైగా అలాగే మహబూబాబాద్‌జిల్లా ఇనుగుర్తిలో నలభైఐదున్నర సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. అటు ఆంధ్రప్రదేశ్ లోని బుడమేరు విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. ఒకపక్క కుంభవృష్టి, మరొక పక్క బుడమేరు పొంగి విరుచుకుపడడంతో విజయవాడ వాసులు విలవిల్లాడారు. దాదాపు మూడు లక్షల మందికిపైగా ముంపునకు గురై ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వేలాది ఇళ్లు నీటమునగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో పది మంది వరకు గల్లంతయినట్లు చెప్తున్నారు. భారీ వరదల కారణంగా భవిష్యత్ ఉన్న ఒక యువ సైంటిస్టుఅసువులు బాసింది. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించిన ఆ యువతి వ్యవసాయ విద్యలో పిహెచ్‌డి సాధించింది. ఆమె తండ్రితోపాటు ప్రయాణిస్తున్న కారు ఆకేరువాగులో కొట్టుకుపోయింది. ఎట్టకేలకు ఆమె మృతదేహం దొరికినా తండ్రి శవం కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో తొమ్మిది గంటలపాటు సహాయం కోసం ఎదురుచూసిన ఒక కుటుంబం చివరకు వరద ఉధృతితో భార్యాభర్తలిద్దరూ కొట్టుకుపోగా వారి కుమారుడినిమాత్రం అధికార యంత్రాంగం రక్షించగలిగింది. రహదారులపై నీరు పొంగిపొర్లి ప్రవహించడంతో ట్రాఫిక్ అనేక ప్రాంతాల్లో స్తంభించిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు తదితర జాతీయ రహదారుల్లోవందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం, బుధవారం వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హెచ్చరికలు వెలువడడంతో ఇప్పటికే వరదలకు గురైన ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుపోయి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నవారు ఎందరోఉన్నారు. వర్షాల దెబ్బకు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఎనభై రైళ్లుపూర్తిగా మరికొన్ని పాక్షికంగా రద్దయ్యాయి. గుక్కెడు మంచినీటి కోసంకూడా అలమటించాల్సిన దుర్భర పరిస్థితుల్లో వరద బాధితులు నరకం అనుభవిస్తున్నారు. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లుఅంచనాలు వెలువడుతున్నాయి. వాయుగుండాలు, తుఫాన్లు, పెనుతుఫాన్ల వల్ల సాధారణంగా కోస్తా ప్రాంతాల్లో అపారనష్టం జరుగుతుందనే అంచనాలు ఉండేవి. కానీ ఇప్పుడు వచ్చింది తుఫాన్ కాదు. క్లౌడ్‌బస్టర్ కాదు. వాయుగుండంతో కలిసి రుతుపవనాలు చేసిన బీభత్సమేనన్నంటున్నారు. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వాలు శక్తి మేరకు కృషి చేశాయనే చెప్పొచ్చు. ఆ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలతో ఆస్తినష్టాన్ని నివారించలేకపోయినా ప్రాణనష్టాన్ని నియంత్రించగలిగారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు ఎవరు అధికారంలోఉన్నా, బాధితులందరిని అన్నిరకాలుగా ఆదుకోవడం మానవ మాత్రులకు సాధ్యమయ్యేపనికాదు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాంకాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించడం అనవాయితీగా మారిపోయింది. అలాగే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్నిపనులను అధికార పార్టీ సమర్థించుకోవడం పరిపాటిగా మారిపోయింది. నిజనిజాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. అన్ని సక్రమంగా సకాలంలో బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పడంలేదు. కానీ ఎంతవరకు ప్రభుత్వమే చేయగలుగుతుందే ఆలోచించాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మరెన్నో ప్రజా సంఘాలు తమకు తాముగా ముందుకు వచ్చి చేతనైనంత సహాయం అందించేవారు. మేమున్నాం, అధైర్యపడకండి అంటూ బాసటగా నిలిచేవారు. రానురానుతగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరుగుతున్నా ఆచరణకు వచ్చేసరికి ఇలాంటి ఉపద్రవాల్లో బాధితులకు చేయూతను అందించడంలో వారిపాత్ర తగ్గుతుందేమోననిపిస్తున్నది. ఇలాంటి ఉపద్రవాలు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు శక్తిమేరకు కృషి చేస్తున్నాయి. తాత్కాలిక సహాయం అందిస్తున్నాయి. కానీ కేంద్ర పాలకులు మాత్రం అవసరమైన రీతిలో ప్రజలకు చేయూతనివ్వడంలేదనే విమర్శ ఏనాటినుంచో ఉంది. ఈసారి ప్రధానమంత్రి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సహాయ, సహకారాలు ఏమేరకు కేంద్రం అందిస్తోందో వేచి చూడాలి. అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వాల్సిన తరుణమిది.

# కోర్టు తీర్పులపై వ్యాఖ్యలు అవాంఛనీయం

**నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహావారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.**



డాక్టర్ నీలం సంపత్

అవినీతి విశ్వవ్యాప్తమైంది. అయితే అన్నిరకాల అవినీతులకు మూలం రాజకీయ అవినీతేననే నానుడి లోకవిదితమే. ఈ నేపథ్యంలో నేడు దేశంలో రాజకీయాలన్నీ ధనమే కేంద్ర బిందువుగా కొనసాగుతుండడం, అవి నూటికి నూరుపాళ్లు ఫక్తు వ్యాపార సంస్కృతిని సంతరించుకోవడం, అందులో భాగంగా లాభాల కోసం రాజకీయ క్రీడ కొనసాగుతుండడం సర్వసాధారణంగా మారుతోంది. ఆధునిక సామ్రాజ్యంలో కోట్ల రూపాయల సంపద కలిగిన కోటీశ్వరులే ఎన్నికల్లో గెలిచి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం ఓ ఒరవడిగా మారుతోంది. దీనికి తాజా ఉదాహరణ మనదేశ పెద్దనిమిదవ లోక్‌సభకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా గెలిచిన మొత్తం పార్లమెంటు సభ్యుల్లో 93శాతం మంది కోటీశ్వరులే కావడం. ఈనేపథ్యంలో ఎన్నికల్లో గెలిచిన ప్రతి రాజకీయ నాయకుడూ తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో గెలవాలంటే ప్రస్తుతం గెలవడానికి ఖర్చు చేసిన డబ్బులకు వందరెట్లు డబ్బులను పోగు చేసుకోవాల్సిందే. ఈ రాజకీయ అవినీతి విషవలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రమాద వశాత్తు పడిపోవడం లేదు. అన్నీ తెలిసి ఉద్దేశపూర్వకంగానే రాజకీయాల్లో చేరుతున్న నేతలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం అవసరమయ్యే కోట్ల రూపాయల సంపదను పోగుచేసుకోవడానికి అనేక అడ్డదారులను తొక్కుతూ ఆర్థిక అవినీతికి పాల్పడక తప్పదనేది రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఎనిమిది సంవత్సరాల కాలంలో ఎప్పుడో ఒకప్పుడు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు వివిధ రకాలైన ఆర్థిక నేరాల్లో, రకరకాల కుంభకోణాల్లో చిక్కుకున్న వారేననే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ స్కామ్‌ల పరంపరలో దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రులతోపాటు అనేక మంది కేంద్ర మంత్రుల, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, రాష్ట్రమంత్రుల పేర్లు సైతం చోటు చేసుకున్న వైనం బహిరంగ రహస్యమే. మెజార్టీ సందర్భాల్లో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల నేతలే కుంభకోణాలకు తెరతీస్తున్నారనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అయితే అన్ని రకాలైన ఆర్థిక నేరాలకు మూలకారణం ప్రభుత్వ పాలనకు, ప్రభుత్వ విధానాల అమలుకు వెన్నెముకగా కొనసాగే అత్యున్నత స్థాయి కార్యనిర్వాహక వ్యవస్థ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోతూ పాలక పక్షపార్టీల నేతలను ఆర్థిక నేరస్తులుగా మారి దేశ ప్రజల సంపదను దోచుకోవడానికి సహకరిస్తుందేమోననే భావన కలుగుతుంది. ఆది నుండి ఏ రాజకీయ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో కొలువుతీరినా ఆప్రభుత్వం పంజరంలో చిలకలా మారుతుందనే అప్రతిష్టను కొనసాగిస్తున్న సిబిఐతోపాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లు ప్రభుత్వ ప్రోద్బలంతో గంపగుత్తగా ప్రతిపక్ష నేతలపైనే గురిపెడుతూ వారిపై ఆర్థిక నేరారోపణలతో అక్రమ కేసులు పెడుతూ వారిని జైళ్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం గమనార్హం. రాజ్యాంగసంస్థలుగా వ్యవహరిస్తూ స్వతంత్ర ప్రతిపత్తితో నేర పరిశోధన చేయాల్సిన అత్యున్నతస్థాయి విచారణ సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతుల్లో కీలుబొమ్మగా మారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలతో పుంఖానుపుంఖాలుగా కేసులు పెడుతున్న వైనాన్ని గణాంకాలే స్పష్టం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీటికి కొనసాగింపుగా మీడియాలో పతాక శీర్షికలతో, ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్లలో బ్రేకింగ్ న్యూస్‌తో ఊదరగొడుతూ సోషల్ మీడియా సైన్యంతో, వాట్సాప్ యూనివర్సిటీల తోడ్పాటుతో గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతూ ప్రజల దృష్టిని మరలించడం ద్వారా ఎన్నికల సమరంలో తాత్కాలిక రాజకీయ లబ్ధిని పొందగలుగుతుండడం గమనార్హం. నిజానికి కాలగమనంలో సదరు విచారణ సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేతలపై పెట్టినకేసుల్లో తొంభై శాతం కేసులు న్యాయస్థానాలలో ఎలాంటి ఆధారాలు లేని కేసులుగా వీగిపోతున్న నేపథ్యంలో అధికార పార్టీలు విపక్షాలపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులనే సత్యం న్యాయస్థానాల తీర్పులద్వారా రుజువవుతోంది. సమీప గతంలోకి తొంగి చూసినప్పుడు 2003లో వెలుగులోకివచ్చిన మాయావతి తాజ్ కారిడార్ కుంభకోణం, 2007లో మూలాయం సింగ్ యాదవ్ డి.ఏ కుంభకోణం, 2010లోఅశోక్ చౌహాన్ ఆదర్శ హౌసింగ్‌కుంభకోణం, 2011లో కనిమొళిపై మోపబడిన 2జి స్పెక్ట్రమ్ స్కామ్, 2013లో సోనియాగాంధీ, ఇతరులపై మోపబడిన ఆగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ల కుంభకోణం, 2014లో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్‌వాద్రాపై మోపబడిన భూకుంభకోణం, 2015లో సోనియా, రాహుల్ తదితరులపై మోపబడిన నేషనల్ హెరాల్డ్ స్కామ్‌లన్నీ ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా సదరు రాజకీయ నేతలపై దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నేరపరిశోధనా సంస్థలుగా పేరుగాంచిన సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితరరాజ్యాంగ సంస్థలచే కేసులునమోదు చేయబడి సుదీర్ఘ న్యాయ విచారణ తర్వాత నిరాధార ఆరోపణలతో నమోదు చేయబడిన కేసులేనని కొట్టి వేయబడడం గమనార్హం. ఈ క్రమంలో ఇ.డి కేసుల నమోదు ఒరవడిని పరిశీలించినప్పుడు 2005 నుండి 2014వరకు మధ్య పదేళ్లకాలంలో ఆనాటి యూపిఏ ప్రభుత్వంలో ఇ.డి కేవలం 112 మందిపై అభియోగాలు మోపినప్పటికీ న్యాయవిచారణలో ఒక్కరిని కూడా దోషులుగా రుజువు చేయలేకపోవడం గమనార్హం. తదనంతరం 2014నుండి 2022వరకు తొమ్మిదేళ్ల కాలంలో యన్.డి.ఏ ప్రభుత్వంలో ఇ.డి 3010మందిపై నేర అభియోగాలు మోపగా అందులో కేవలం 23మందికి శిక్ష పడటం జరిగింది. గంపగుత్తగా గత పదిసంవత్సరాల కాలంలో ఇ.డి 5000ల మందిపై ఆర్థికనేరాల అభియోగాలు మోపగా అందులో 40 మందికి మాత్రమే శిక్షలు విధించబడిన వైనాన్ని పరిశీలించినప్పుడు సదరు దర్యాప్తుసంస్థ స్వతంత్ర ప్రతిపత్తితోనే విచారణ కొనసాగిస్తుందా? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే విచారణ జరుపుతుందా? అనే అనుమానాలు తలెత్తక తప్పడంలేదు.




నిన్నటికి నిన్న భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఇ.డి నమోదు చేసిన ఓ కేసువిచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల త్రిసభ్య ధర్మాసనం నిందితులపై ఇ.డి చేస్తున్న నేరారోపణలను, అభియోగాలను, ప్రామాణిక సాక్ష్యాలతో రుజువుచేయడంలో వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో సదరు కుంభకోణాలన్నీ నిజంగానే జరిగినవా?లేదా కుట్రపూరితంగా, కృత్రిమంగా సృష్టించబడుతున్నవా? అనే సందేహాలు తలెత్తకమానవు. దేశరాజధాని ఢిల్లీలో పాలనలో కొనసాగుతూ బిజెపికి రాజకీయ ప్రత్యర్థిగా మారిప్రాంతీయ పార్టీ ఆఫ్‌సౌత్ గ్రూప్ సహకారంతో లిక్కర్ కుంభకోణానికి తెరదీసిందని ఇ.డి ఆరోపించింది. అందులో అత్యంతకీలకమైన వ్యక్తిగా ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఈ లిక్కర్ కుంభ కోణంలో మరో ప్రాంతీయపార్టీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తోపాటు భా.రా.స ఎమ్మెల్సీని కూడా అరెస్ట్‌చేయడం గమనార్హం. సదరు కుంభకోణంలోఆరోపణలను ఎదుర్కొంటున్న ముద్దాయిలు అప్రూవర్‌లుగా మారుతూ ఇస్తున్న సాక్ష్యాల ఆధారంగా సాక్షాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఇతర మంత్రులను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన తర్వాత ఇ.డి తన దర్యాప్తును పూర్తి చేసి అభియోగపత్రాన్ని దాఖలు చేసిన తర్వాత కూడా సాక్ష్యాలను తారుమారు చేస్తారనేనెపంతో ముద్దాయిలకు కనీసం బెయిల్ రాకుండా అడ్డుపడిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ఇడివాదనలను తోసి రాజంటూ సుదీర్ఘ కాలం పాటు నేరారోపణ మోపబడిన వ్యక్తులను జ్యుడిషల్ కస్టడీ రూపంలో జైలులో ఉంచడం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా అభియోగాలు రుజువు కాకుండానే శిక్షించడంగా భావించాల్సి న వస్తుంది. నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహా వారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ●

తక్కువ తెలుసుకోవడం ఎక్కువ అర్థం చేసుకోవడం మనకు చాలా అవసరం.



మహాత్మాగాంధీ

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## లడ్డూల కోతలా?

**తిరుపతి** అంటే లడ్డూ ప్రసాదం. లడ్డూ అంటే తిరుపతి. అనంతగా భక్తులకు ప్రియమైనది తిరుపతి లడ్డు. స్వామి వారి ప్రసాదాన్ని, బంధుమిత్రులకు పంచడం ఆనవాయితీ. అటువంటి తరుణంలో భక్తులకు కేటాయించిన లడ్లకు కోతలు పెట్టడం సరైన పద్ధతి కాదు. లడ్డూ బ్లాక్ మార్కెటర్ను నివారించే ప్రయత్నంలో భాగంగా భక్తులకు లడ్డలను తగ్గించడం భావ్యంకాదు. ఇది ముమ్మాటికీ భక్తుల సెంటిమెంట్స్‌నీ భక్తులను నిరాశపరచడమే. కావున ఇకనైనాటిటిడిఅధికారులు లడ్డూలపైఆకాంక్షల్ని తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఇస్తున్న సామాజిక పెన్షన్ల మొత్తాన్ని 'నేటి అధికారపక్షం పెంచి ఇస్తూండటం సంతోషకరం. ఇది ఎంతో మంది వృద్ధులకు చాలా ఉపయుక్తంగా ఉంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి, పేదవర్గాల ప్రజల్లో మందులు, ఇతర అవసరాలకు పిల్లలపై ఆధారపడి ఉండే ఇబ్బంది తగ్గింది. అలాగే పిల్లలు కూడా తమ తల్లి లేక తండ్రుల విషయంలో పడే ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన కొంతవరకూ తగ్గించాయి. ఈ పెంచిన పెన్షన్లు అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనే నిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖు కల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపి వేస్తారనే ప్రచారం భయపెడుతోంది.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కడుపు తరుక్కుపోతుంది

**విద్యాసంస్థల్లో** జరుగుతున్న పలు సంఘటనలతో కడుపు తరుక్కుపోతుంది. నూజివీడు ట్రిపుల్ ఐటి కళాశాలలో అపరిశుభ్రత, నాసిరకం ఆహారం కారణంగా వందలాది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి జ్వరంతో ఆస్పత్రుల బాటపట్టడం, ఇటువంటి కారణాలతోనే ఏలేశ్వరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను కూడా వైద్యశాలలో చేర్పించాల్సి రావడంకలిచివేస్తుంది. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. విధి లేని పరిస్థితుల్లో బడిలో భోజనం చేస్తున్నారు. అన్నివిద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత.

-చల్లా ఉమాదేవి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మట్టి గణపతులను పూజించాలి

**గణేష్** ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రజలందరు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పూజించాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేయాలి. పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థల వారు అక్కడక్కడ మట్టి గణపతులను పంచుతున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని ప్రజలందరు మట్టి విగ్రహాలను పూజించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## వర్షాలతో అతలాకుతలమవుతున్న నగరాలు

**అత్యధికంగా** కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు వల్ల రెండు తెలుగురాష్ట్రాలు అతలాకుతలం అయిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం అధిక వానల వల్ల పల్లపు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నవారి ఇండ్లలోకి వరదనీరే కాక నీటిలో కొట్టుకు వచ్చేపాములు ఇతర విషపురుగులు ప్రవేశించి ఎక్కడో మూలకు చేరి కనబడకుండా భయాన్ని కలుగచేస్తున్నాయి. ప్రభుత్వం హైడ్రా మీద పెడుతున్న అమిత శ్రద్ధ డ్రైనేజీ మీదకు కూడా మళ్లిస్తే బాగుంటుంది. వర్షం కురిసిన తరువాత క్షణాలలో డ్రైనేజీ పైపుల ద్వారా నీరు సురక్షిత ప్రాంతాలకుతరలించే విధంగా ఏర్పాటుచేయాలి. మరొక ముఖ్య విషయమేమిటంటే ట్రాఫిక్ సమస్య. పది కిలోమీటర్ల దూరానికి కారులో గంటన్నర టైమ్ పడుతోంది. ఈ రెండు ప్రధాన సమస్యల మీద స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

-ఎస్.రామలక్ష్మి, సికింద్రాబాదు

## నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

**నిజానికి** తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి మెదక్ రంగారెడ్డి జిల్లాల్లో ఒక శాతం మాత్రమే ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మరింత దూరమవుతున్న విదేశీ విద్య

**ఐ.ప్రసాదరావు**

సహజంగా మనదేశంలో చాలా మందికి విదేశాల్లో చదవాలని, అక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని, స్థిరపడిపోవాలని ఆకాంక్ష గత దశాబ్దాల కాలంగా కొనసాగుతున్నది. గతంలో ధనికులు భూస్వాములు సమాజంలో అగ్రభాగాన ఉన్నవారు మాత్రమే విదేశాలకు వెళ్లి చదివేవారు. అయితే 1990 దశకం నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు కాలక్రమేణా దేశంలో అన్ని ప్రాంతాల్లో విస్తరించి ప్రజలకు అందుబాటులోకి రావడంతో సమాజంలో ముఖ్యంగా సామాన్య కుటుంబ సభ్యులు అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ విదేశాలకు వెళ్లి చదవడానికి క్యూ కడుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు, బ్యాంకులు ఆర్థిక సహకారం అందించడం, మధ్యతరగతి ప్రజలు వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉపాధి సాధించి తమ పిల్లల భవిష్యత్తుకోసం ముఖ్యంగా విద్యకోసం శ్రమిస్తూ ఇతర దేశాలకు పంపడానికి ముందుకు రావడంతో ముఖ్యంగా గత 2023లో సుమారు 13లక్షల మంది, ఈ 2024లో 13.25 లక్షల మంది విద్యార్థులు విదేశీ చదువుల కోసం వెళ్లడం జరిగింది. ఈవిదేశీ చదువులకు ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు అత్యధికంగా వెళ్లట జరుగుతుంది. దీంతో ఇటీవల కాలంలో ఆయా దేశాల్లో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా దేశాలు ఇతర దేశాల నుంచి తమ తమ దేశాలకు వస్తున్న విద్యార్థుల రాకను కట్టడి చేయడానికి నూతన కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. దీంతో భారతీయ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా అమెరికావంటి దేశాలు వీసా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. మినిమం బ్యాంకు బ్యాలెన్సు 16లక్షల రూపాయలపైబడి ఉండాలని నిర్దేశిస్తున్నాయి. ఇక బ్రిటన్ వంటి దేశాల్లో ఇండ్లకొరత వెంటాడుతున్నది. పి.జి కోర్సులు ప్రవేశానికి మెకాళ్లు అడ్డుపెడుతున్నాయి. ఇంటర్నెషిప్, ఖాళీ సమయాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుండటంతో చాలా ఇక్కట్లుపడుతున్నారు. చాలా శ్రమించి, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని విదేశీ చదువుకు వెళ్లిన విద్యార్థులు తమ లోన్‌తిరిగి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అక్కడ ఉండలేక, ఇక్కడికి రాలేక త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం ప్రభుత్వాలు కూడా ఆయా దేశాల ప్రభుత్వాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి. అదే సందర్భంలో మన దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యారంగంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రిసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పరిశ్రమలు ఏర్పాటుచేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా విదేశీమోజు తగ్గించుకోవాలి. ప్రాంతీయ అసమానతల కారణంగానే ఇటీవల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం మరువరాదు. ఇదేపరిస్థితి దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ప్రాంతీయ అసమానతలు, వివక్షతలు ఏర్పడి వివిధ సమస్యలకు కారణం అవుతుందని ఇకనైనా గ్రహించాలి. అందుచేతనే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం సమానంగా అందించాలి. సేవా, ఫార్మా, మౌలిక సదుపాయాలు మరింతవిస్తరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయాప్రాంతాల ప్రజల అవసరతలకు అనుగుణంగా విద్య, వైద్యం ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే ఇటు కుటుంబీకులు, అటు దేశంసుస్థిర అభివృద్ధి సాధిస్తుందని గ్రహించాలి. కేవలం ఉచిత పథకాలు, రాయితీలు, సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు ఏమాత్రం శాశ్వత భద్రత చేకూర్చలేవు అని ఇకనైనా గ్రహించాలి. ●

# ప్రపంచాన్ని మార్చేది డిజిటల్ సాంకేతికతే!

**డి.జె మోహన రావు**

డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వీటి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. యువత కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో, ఆవిష్కరింపచేయడంలో ముందంజలో ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ట్రెండ్‌లను రూపొందించే వినియోగదారులు, డెవలపర్‌లుగా అతిపెద్ద జనాభాను ఏర్పరుస్తారు. మొబైల్ పరికరాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. 2030గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతిక పరివర్తన శక్తినిపెంచడంలో యువత ముఖ్యమైన జనాభా సమూహం. ప్రపంచవ్యాప్తంగా 2022లో 15 నుండి 24 యేళ్ల మధ్య వయస్సున్న వారిలో 75శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తరాల అంతరం తగ్గుతుందనే పాయింట్లుగా ఉంది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఈ వయస్సు ఉన్న వ్యక్తులు పెద్దవారు లేదా అంతకంటే తక్కువ వయస్సుగల వ్యక్తుల కంటే ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. సాపేక్షపరంగా అతిపెద్ద అంతరం తక్కువ ఆదాయం ఆర్థిక వ్యవస్థలలో గమనించబడింది. ఇక్కడ 39 శాతం మంది యువకులు ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. మిగిలిన జనాభాలో 23శాతం మాత్రమే ఉన్నారు. ఇతర వయోవర్గాల కంటే ఎక్కువ రేటుతో, డిజిటల్ స్వీకరణ ఆవిష్కరణలో యువత అగ్రగామిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ డేటా ప్రకారం భూమిపై 808 కోట్ల మంది నివసిస్తున్నారు. గత సంవత్సరం నుండి ప్రపంచ జనాభా 7.4 కోట్లు పెరిగింది.



ఇది సంవత్సరానికి 0.9 శాతం వృద్ధికి సమానం. 2024 ప్రారంభంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 561 కోట్లకు చేరుకుంది. జిఎస్‌ఎంఎ ఇంటెలిజెన్స్ నుండి వచ్చిన తాజా డేటా ఇప్పుడు ప్రపంచ మొత్తం జనాభాలో 69.4 శాతం మంది మొబైల్ పరికరాన్ని ఉపయోగిస్తున్నారని వెల్లడిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13.8కోట్లు గతయేడాది కంటే పెరిగారు. ఇప్పుడు భూమిపై ఉన్న మొత్తం వ్యక్తుల లో 66శాతం కంటే ఎక్కువమంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తాజా డేటాతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం వినియోగదారుల సంఖ్య 535కోట్లగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారులు గత 12నెలల్లో 1.8శాతం పెరిగారు. 2023 ప్రారంభం నుండి 9.7కోట్ల కొత్త వినియోగదారులు చేరారు. కెపియోస్ విశ్లేషణ ప్రకారం క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారు గుర్తింపులు 500 కోట్ల మార్కును అధిగమించాయి. తాజా వినియోగదారుల సంఖ్య ప్రపంచ జనాభాలో62.3 శాతానికి సమానం. అయినప్పటికీ అసమానతలు కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి తక్కువ ఆదాయ దేశాలలో యువతుల మధ్య మగవారితో పోలిస్తే తరచుగా ఇంటర్నెట్, డిజిటల్ నైపుణ్యాలకు తక్కువ అందుబాటులో ఉంది. రాజకీయ సంక్షోభం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న అసమానతలు, అధ్వాన్నంగా పర్యావరణ సంక్షోభం ఎందుర్కొంటున్న ప్రపంచంలో 2030నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం ప్రపంచవ్యాప్తంగా ప్రమాదంలోఉంది. పెరుగుతున్న సంఘర్షణలతో కూడిన వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాలు, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో పురోగతిని తిప్పికొట్టగల భయంకరమైన పోకడలకు దోహదం చేస్తున్నాయి. ఆశ్చర్యకరంగా 72 దేశాలలో 30.9కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలిక ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే 220 కోట్ల మందికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. మే 2024లో బలవంతపు స్థానభ్రంశం 120 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. పేదరికాన్ని నిర్మూలించడానికి, ఆకలిని అంతం చేయడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శాంతియుత, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడానికి ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇప్పుడు చర్య తీసుకోవాలి. సంఘర్షణలు, వాతావరణ మార్పుల నుండి పేదరికం, ఆకలికి అత్యంత తీవ్రమైన అంతరాయాలను నివారించడానికి గతంలో కంటే ఇప్పుడు వేగవంతమైన చర్య అవసరం. పరస్పర సంఘీభావం అంతర్జాతీయ సహకారానికి మన నిబద్ధతను పునరుద్ధరించు కోవాలి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను కొనుగొనడానికి ప్రభుత్వాలు ,ప్రైవేట్ రంగం, పౌర సమాజం కలిసి పనిచేయాలి. ●

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా, లేదా?



## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం సూటిప్రశ్న

**ఢాకా, సెప్టెంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. 'మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసింది.

భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బిఎన్‌పి (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందనా ఆయన తెలిపారు.

హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాన షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులో నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బిఎన్‌పి పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

# ఒక్కడే 41 మంది పోలీసులను గాయపర్చాడా?



## బెంగాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నాయకుడి బెయిల్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అత్యున్నత న్యాయస్థానం పదవి విరిచింది. ఆందోళనలకు సంబంధించి కేవలం ఒకే వ్యక్తిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఛాత్రసమాజ్ ఆగస్టు 27న చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. 'నబన్నా అభియాన్' పేరుతో ర్యాలీ చేపట్టిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో నిరసనకారులు, పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ క్రమంలోనే ఛాత్ర సమాజ్ నిర్వాహకుల్లో ఒకరైన సయన్ లాహిరిని అదేరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆయన తల్లి కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా.. గత వారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీనిపై బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. 'ఎంతో మంది ఆందోళనలు చేస్తే.. కేవలం ఈ వ్యక్తినే ఎందుకు అరెస్టు చేశారు?' అని ప్రశ్నించింది. దీనికి ప్రభుత్వం బదులిస్తూ.. ర్యాలీకి పిలుపునిచ్చిన వారిలో లాహిరి ఒకరని, నాడు జరిగిన ఘర్షణల కారణంగా 41 మంది పోలీసులు గాయపడ్డారని తెలిపింది. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. 'అంటే ఈ ఒక్క వ్యక్తే 41మందిని గాయపర్చారని మీరు చెబుతున్నారా?' అని ఆగ్రహించింది.

ఈ పిటిషన్‌ను విచారణ అర్హతలేదంటూ కొట్టివేసింది. కోల్‌కత్తా లో ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ హత్యాచార ఘటనపై బెంగాల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవ డంపై ఇటీవల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిపై అధికారం ప్రదర్శించాలనుకోవద్దని మమతా బెనర్జీ సర్కారును హెచ్చరించింది.

# మాజీ కార్పొరేటర్ హత్యలో బావలు, సోదరీమణులదే పాత్ర

## పుణే అండేకర్ హత్య కేసును తేల్చిన పోలీసులు

**పుణే, సెప్టెంబరు 2:** పూణె మాజీ కార్పొరేటర్ వన్‌రాజ్ అండేకర్ హత్య కేసులో ఆతని సోదరీమణులు, వారి భర్తలతో ఉన్న వివాదమే కారణమని పోలీసులు నిగ్గుతేల్చారు. అండేకర్ సోదరీమణులు సంజీవని, కళ్యాణిలు వారి బావలు జయంత్, గణేష్‌లను అరెస్టుచేసిన పోలీసులు విచారణచేసారు. అండేకర్ తండ్రి బండు అండేకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా ఉన్న కాలంలో వారి సొంతషాపుపైనే ఆనరకమణల నిరోధక చర్యలకు ఆదేశించారు. దీనితో వారి కుటుంబసభ్యులమధ్యనే వివాదం నడిచింది. అంతకు కొన్ని గంటల తర్వాతే



బైక్‌లపై వచ్చిన మనుషులు కత్తులు కొడవళ్లు, ఇతర మారణాయుధాలతోఅ ండేకర్‌పై దాడిచేసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు ఆధారాలు తేల్చారు. నలుగురు నిందితులను అరెస్టు చేసామని, వీరంతాకూడా బాధితుడి సోదరీమణులు, బావలేనని ఎఫ్ఐఆర్‌లో మొత్తం పది మంది నిందితులున్నారని పోలీసులు తెలిపారు. మరో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులని కూడా తేల్చారు. మిగిలినవారిని పట్టుకునేందుకు తమ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఈ సంఘటన కేవలం స్తిరాస్థి వివాదానికి సంబంధించినదని గుర్తించినట్లు పోలీస్ జాయింట్ కమిషనర్ రంజన్ కుమార్‌శర్మ తెలిపారు. రెండువైపులా తీవ్ర స్థాయిలో వాగ్వాదాలు నడిచాయని ఇది కుటుంబసంబంధమైన అంశం కావడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పం పించినట్లు తెలిపారు. ఈ సంఘటన రాత్రిపూట జరిగిందని, ఆస్థితగాదాయేనని తేలితే అందుకు సంబంధించిన చర్యలు కూడా ఉంటాయన్నారు. ఎఫ్ఐఆర్‌లో కుటుంబసభ్యులు వారి సోదరీ మణులు వాణ్ణి చంపేయండి అని గట్టిగా అరుస్తు న్నట్లు కూడా ఫిరానయదులున్నాయని ఆ సంఘటనపైనా దర్యాప్తు చేస్తామన్నారు. పూణెలోని నానాపేట్ ప్రాంతంలో గతరాత్రి జరిగింది. ఈసంఘటన మొత్తం సిసిటివి కేమేరాలో బంధించారు. కనీసం 12మంది ఆరు టూవీ లర్లపై అక్కడకు వచ్చి మారణాయుధాలతో ఉన్నారని, అండేకర్ ఆసమయంలో ఒక్కరే ఉన్నారన్నారు. అండేకర్‌పై ఐదురౌండ్ల కాల్పు లుజరిపారని, పదునైన పొడవాటి కత్తులతో దాడిచేసారని కెఇఎం ఆసుపత్రికి వచ్చేసరికే ఆతడు చనిపోయినట్లు నిర్ధారించారని జాయింట్ కమిషనర్ చెప్పారు. ఈ హత్యకేసును పూణె క్రైమ్‌బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. ఎన్సీపీలో అజిత్‌పవార్ వర్గంలో కొనసాగుతున్నట్లు తేలింది.

# జెజెపి మాజీ మంత్రి సహా ముగ్గురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిక

**చండీగఢ్, సెప్టెంబరు 2:** జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీతోసహా ముగ్గురు హర్యానా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీల్లో నాయకుల చేరికలు, నిష్క్రమణలు పెరిగిపోతున్నాయి. ఈసారి ఎన్నికల్లో కూడా అధికారంలోని బిజెపి మరోసారి తన పట్టును నిరూపించుకోవాలనిచూస్తోంది. ఇపుడు కొత్తగాచేరిన ముగ్గురు నాయకులు కూడా జాట్‌కులస్తులు కావడం గమనార్హం. దుష్యంత్ చౌతాలా జెజెపితో బ్రేకప్ అయిన తర్వాత బిజెపి సింగిల్‌గానే ఈ సామాజికవర్గ ఓటర్లను కూడా చేర్చుకునేందుకు సిద్ధం అవుతోంది. అందుకోసమే ఇపుడు జాట్‌లకు పట్టున్న ప్రాంతాల్లోనే తన సత్తాను నిరూపించుకోవాలనిచూస్తోంది. తోహానా నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దేవేందర్‌సింగ్ బబ్లీ మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు.



ఖట్టర్ ప్రభుత్వంలో జెజెపి నుంచి రెండో మంత్రిగా కొనసాగారు. మరొకరు జెజెపి చీఫ్ దుష్యంత్ సింగ్ చౌతాలా ఇద్దరే ఉన్నారు. అయితే బబ్లీకి టికెట్ ఇచ్చి ఆ సామాజికవర్గం ఓట్లను మరింతగా రాబట్టేందుకు యోచిస్తోంది. అందుకోసమే మరిన్ని ఫిరాయింపులను కూడా బబ్లీద్వారానే ప్రోత్సహిస్తోంది. అయితే ముందు బబ్లీ కాంగ్రెస్‌లో చేరాలని భావించారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆయనకు తోహానా టికెట్‌పై ధీమా ఇవ్వలేకపోయింది. అనేక మంది నాయకులు కూడా ఈ సీటుపై కన్నేయడంతో బబ్లీ తన ప్రతిపాదనను మానుకున్నారు. మరో ఇద్దరు నాయకులు సునీల్ సాంగ్వాన్ హర్యానా మాజీ మంత్రి సత్పాల్ సాంగ్వాన్ కుమారుడే. మరొక నాయకుడు సంజయ్ కబ్లానాకూడా బిజెపిలో చేరారు. బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ సమక్షంలోనే వీరు ముగ్గురూ బిజెపి తీర్థం తీసుకున్నారు. త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్‌దేబ్, హర్యానా బిజెపి అధ్యక్షుడు మనోహర్‌లాల్ బడోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధికోసమే తాను బిజెపిలో చేరుతున్నాన,ఇ మూడోపర్యాయం కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని హర్యానాలో బిజెపికి ఆదరణ పెరిగిందని ఆయన అన్నారు. ఈ ఫిరాయింపుతో ఇపుడు జెజెపిలో కేవలం ముగ్గురే ముగ్గురు మిగిలారు. ఒకరు దుష్యంత్ కాగా ఆయన తల్లి నైనా చౌతాలా. మూడో వ్యక్తి అమర్‌జీత్‌సింగ్ ధండా మాత్రమే మిగిలారు.

# మమతా సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'

## నేడు అసెంబ్లీ ముందుకు



**కోల్‌కతా, సెప్టెంబరు 2:** అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన బిల్లును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆమోదించనుంది. ఇందుకోసం సోమవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రతిపాదిత బిల్లుకు 'అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ బిల్లు 2024గా' పేరు పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 9న కోల్‌కతాలోని అర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ట్రెయినీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు తీవ్ర సంచలనమైన నేపథ్యంలో కఠినమైన అత్యాచార వ్యతిరేక బిల్లును పదిరోజుల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించనున్నట్లు మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాగా, అత్యాచారం, హత్యకేసుల్లో దోషులకు మరణశిక్ష పడేలా ఈ బిల్లు ప్రతిపాదించనుంది. బిల్లుపై ఎన్ని గంటలసేపు చర్చ జరపాలనే దానిపై బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సోమవారం సమావేశమై ఒక నిర్ణయం తీసుకోనుంది. ఈ బిల్లుకు బిజెపి మద్దతు తెలిపే అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ నెల 3వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శోభన్‌దేబ్ ఛటోపాధ్యాయ తెలిపారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసుపై సిబిఐ రెండు సమాంతర దర్యాప్తులు జరుపుతోంది. మొదటిది అత్యాచారం, హత్యకేసుకు సంబంధించినది కాగా, రెండవది అర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆర్థిక అవకతవకలకు సంబంధించినది. ఈ నేరానికి సంబంధించి కోల్‌కతా పోలీస్ సివిక్ వాలంటీర్‌ను అరెస్టు చేశారు.

**బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం: మూడు టివి ఛానెళ్లపై దీదీ ప్రభుత్వం నిషేధం!:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఆర్‌జికార్ మెడికల్ వైద్య కళాశాలలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు టివి ఛానెళ్లపై బహిష్కరణ వేటు వేసింది. వైద్య విద్యార్థిని హత్యాచారంపై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సహా బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈమేరకు ఎబిపి ఆనంద, రిపబ్లిక్, టివి9మూడు ఛానెళ్లను బహిష్కరించింది. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా ఆయా టివి ఛానెళ్లు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. టివి ప్రమోటర్లు ఇడి, సిబిఐ కేసుల నుంచి బయటపడేందుకు ఢిల్లీలోని జమీందారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వారి ఒత్తిడిని మేము అర్థం చేసుకున్నామంటూ ఎద్దేవా చేసింది.

# '10 వేలు చెల్లిస్తే రక్షిస్తాం..'

## ఈ లోగా కొట్టుకుపోయిన ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్



**లక్నో,సెప్టెంబర్ 2 :** నదిలో కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని కాపాడాలంటే డబ్బులు చెల్లించాల్సిందే అని డ్రైవర్లు మొండికేసిన ఘటన యూపీలో చోటు చేసుకొంది. వారికి సొమ్ములు ఇచ్చేసరికి బాధితుడు గంగానదిలో గల్లంతయ్యాడు. కాపాడగలిగి కూడా ఓ వ్యక్తి ప్రాణాలను ప్రమాదంలో పడేసిన ఘటన యూపీలో చోటు చేసుకుంది. అది కూడా ఓ ఉన్నతాధికారికి ఈ పరిస్థితి రావడం గమనార్హం. యూపీలోని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న ఆదిత్యవర్ధన్ సింగ్ బిల్‌హౌర్లోని నానమౌ వద్ద గంగానది ఘాట్‌లో సూర్యడిని ఆరాధిస్తూ పుణ్యస్నానానికి దిగాడు. తన స్నేహితులు ఫొటోలు తీస్తుండంతో కొంత దూరం నదిలోకి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన వార్నింగ్ మార్క్‌ను కూడా దాటేశాడు. అతడికి ఈత బాగానే వచ్చినా ప్రవాహం తీవ్రంగా ఉండటంతో తట్టుకోలేక నదిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూస్తున్న ఆదిత్య మిత్రులు అక్కడే ఉన్న ప్రవేటు గజ ఈతగాళ్ల వద్దకు వెళ్లి.. ఆదిత్యను రక్షించాలని కోరారు. వారు రూ.10,000 చెల్లిస్తే గానీ నదిలోకి దిగమని మొండికేశారు. తమ వద్ద అంత మొత్తం నగదు రూపంలోలేదని చెప్పినా వినలేదు. యూపీఐలో చెల్లించాలన్నారు. దీంతో అతడి మిత్రులు చెల్లింపులు చేసేసరికి.. ఆదిత్య ప్రవాహంలో గల్లంతైపోయాడు. గాలింపు కొనసాగించినా కానీ ఇప్పటి వరకు ఆచూకీ లభంచలేదని బిల్‌హౌర్ ఏసీపీ అజయ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, ఫ్లడ్ యూనిట్, పోలీసులు, ప్రవేటు డైవర్స్ కూడా రంగంలోకి దిగారు. మరోవైపు డ్రైవర్ల డబ్బు డిమాండ్ ఆరోపణలపై డీసీపీ సింగ్ స్పందిస్తూ.. ఈ విషయంలో ఈతగాళ్ల వాదన భిన్నంగా వుందని పేర్కొన్నారు. తాము కేవలం స్టీమర్ ఇంధనం కోసం డబ్బులు అడిగామని చెబుతున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ జరిపి చట్టపరమైనచర్యలు తీసుకొంటామని చెప్పారు.



## గవర్నర్ పదవిని రద్దు చేయాలి: అభిషేక్ సింఘ్వి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గవర్నర్ పదవిని రద్దు చేయాలని లేదా చిల్లర రాజకీయాలకు పాల్పడని వ్యక్తిని ఏకాభిప్రాయంతో నియమించాలని కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి అన్నారు. గవర్నర్‌లు, ప్రతిపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి సవాల్‌గా లేదా బెదిరింపుగా మారితే గవర్నర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎన్నికలు జరిగేది సిఎంను ఎన్నుకునేందుకు కానీ, గవర్నర్‌ను ఎన్నుకునేందుకు కాదని అన్నారు. కాగా, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచడంపై అభిషేక్ సింఘ్వి మండిపడ్డారు. గవర్నర్లు బిల్లులను ఆమోదించకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు కోర్టులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీని వల్ల పరిపాలన బాధాకరంగా మారుతోందని, ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయని తెలిపారు. మరోవైపు గవర్నర్ మరో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లా,ఒకే ఒరలో రెండో కత్తిలా వ్యవహరిస్తున్నారని అభిషేక్ సింఘ్వి విమర్శించారు. గవర్నర్‌లు, సిఎం కోసం అంబేద్కర్ రూపొందించిన సూత్రాన్ని కేంద్రప్రభుత్వం సిగ్గులే కుండా ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక వంటి విపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్‌ల మధ్య పదేపదే ప్రతిష్టంభనలు నెలకొంటున్న నేపథ్యంలో సింఘ్వి ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



## వైష్ణోదేవి ఆలయమార్గంలో విరిగిపడ్డ కొండచరియలు..

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 2:** జమ్మూకశ్మీర్‌లో విషాదం చోటు చేసుకుంది. శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ సమీపంలోని పంచి హెలిప్యాడ్ రోడ్డు మార్గంలో ఈ రోజు కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులు మరణించారు. మరికొంత మంది భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న వెంటనే మాతా వైష్ణోదేవి మందిరం బోర్డు రెస్క్యూ సిబ్బంది రిలీఫ్ పనులను ప్రారంభించింది. గత రెండు రోజులుగా వైష్ణోదేవి ఆలయ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొండచరియలు విరిగిపడ్డాయి. వాతావరణం అనుకూలించకపోవడం వల్లే కొండచరియలు విరిగిపడగా, సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వైష్ణోదేవి హిమకోటి పర్వతంపై నుంచి హెలిప్యాడ్ సమీపంలో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. హెలికాప్టర్ ల్యాండ్ అయిన కొద్ది సెకన్లకే కొండచరియలు విరిగిపడటంతో హెలికాప్టర్ సేవలు నిలిచిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో ఫుట్‌పాత్‌పై నిర్మించిర టిన్‌షెడ్ విరిగిపోయింది. హిమకోటి రహదారిపై పెద్ద ఎత్తున శిథిలాలు వచ్చి పడ్డాయి. అధికారులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం కారణంగా రెస్క్యూ పనిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైష్ణోదేవి బోర్డు వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటివరకు రెండు మృతదేహాలను తొలగించారు. అంబులెన్స్ ఘటనాస్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హిమకోటి పర్వతంలో క్షతగాత్రులను కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిలో ఓ బాలిక కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురి నుంచి నలుగురు గాయపడ్డారు. హిమకోటి మార్గంలో ప్రయాణాన్ని ప్రస్తుతానికి నిలిపివేశారు. బ్యాటరీ కార్ సర్వీస్ కూడా నిలిపివేయబడింది. పాత సంప్రదాయ మార్గంలోనే యాత్రను ప్రారంభించారు.

# ఆప్ నేత అమానుతుల్లా ఖాన్‌ను అరెస్టు చేసిన ఇడి


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వక్ఫ్ ఆస్తుల లీజు కేసులో ఆప్ నేత అమానుతుల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఈడీ తీరును ఆప్ నేత సంజయ్ సింగ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఆప్‌నేత, ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. నేటి ఉదయం నుంచి ఆయన ఇంట్లో సోదాలు చేపట్టింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డ్‌లో నియామకాలు, ఆ సంస్థకు చెందిన రూ.100 కోట్లు విలువ చేసే ఆస్తుల లీజుకు సంబంధించిన అవకతవకల్లో అమానుతుల్లా హస్తం ఉనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన ఇంట్లో తనిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తకిఖీలు ప్రారంభమైన సమయంలో అమానుతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తనిఖీల



పేరిట వచ్చి తనను అరెస్టు చేయడానికి ఈడీ ప్లాన్ చేస్తోందని దీనిలో ఆరోపించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన అత్తగారు ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఈడీకి వెల్లడించినట్లు తెలిపారు. దాదాపు రెండేళ్లుగా తప్పుడు కేసుకు బనాయించి ఆ దర్యాప్తు సంస్థ తనను వేధిస్తున్నట్లు చెప్పారు. కేవలం తానే కాదని, తన పార్టీ మొత్తాన్ని ఈడీ వెంటాడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమాతుల్లా పోస్టు చేసిన వీడియోలో ఈడీ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యాలు ఉన్నాయి. అమానుతుల్లా ఖాన్ ఇంట్లో తనిఖీలపై ఆప్ కీలక నేత సంజయ్ సింగ్ స్పందించారు. దురుద్దేశాలతోనే ఈడీ ఆయనపై దర్యాప్తు చేపట్టిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు పలుమార్లు మందలించినా ఈడీ ఈ చర్యలను ఆపడంలేదని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్షాలను జైల్లో పెట్టడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఈ కుంభకోణంలో దాదాపు ఆరేళ్లుగా దర్యాప్తు చేసినా.. ఈడీ, సీబీఐలు ఏమీ తేల్చలేక పోయాయని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. అసలు ఇప్పటికే అమానుతుల్లా న్యాయవాది ఈడీకి లేఖ రాసి సమయం కోరినా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కోర్టు ఎదుట తమకు న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కులగణన సున్నితమైన అంశం: ఆరెస్సెస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో దీనిని ఎన్నికల అంశంగా వాడకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కాడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి. సంస్థ జాతీయ స్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు డేటా అవసరాల కోసం దీనిని చేపట్టవచ్చు. మన సమాజంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు, జాతీయ సమసగ్రతకు అవి చాలా ముఖ్యం. ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్ని పక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. ఇటీవల ఆరెస్సెస్ నేత శ్రీధర్ గడ్గే మాట్లాడుతూ కులగణన పనికిరాని కసరత్తు అని.. ఇది కేవలం సమాజహితానికి ఏ మాత్రం పనికిరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ వివరణ రావడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో కూడా కులగణనపై సంస్థ తన వైఖరి వెల్లడించింది. ఇక కోల్‌కతాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం ఘటనపై కూడా ఆరెస్సెస్ స్పందించింది. అది పూర్తిగా దురదృష్టకర ఘటన. ఈ పరిణామాలను చూస్తే చట్టాలను పునఃసమీక్షించి వాటిల్లో మార్పులు చేసి దర్యాప్తు, విచారణ వేగవంతం చేయాలి. అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుంది అని వ్యాఖ్యానించారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రభుత్వాలు, చట్టాలు, ప్యానల్ యాక్షన్‌పై చర్చించినట్లు పేర్కొన్నారు.



# కేంద్ర మంత్రి కారుకు చలానా!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 :** కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయింది. అతివేగమే అందుకు కారణంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయ్యింది. అతివేగం కారణంగా అపరాధం విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చిరాగ్ పాసవాన్ ప్రయాణిస్తున్న వాహనం బీహార్‌లోని హాజీపూర్ నుంచి చంపారన్ వెళుతుండగా ఈ చలానీ జారీఅయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. జాతీయ రహదారిపై పరిమితికి మించిన వేగం వెళుతుండగా.. దాన్ని గుర్తించిన ఈ డిటెక్షన్ సిస్టమ్ అయన వాహనానికి ఆటోమేటిక్ చలానాను జారీచేసినట్లు తెలుస్తోంది. అతివేగమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఆయన వాహనానికి రెండువేల రూపాయల వరకు చలానా విధించారు. ఈ చలానాతో కేంద్ర మంత్రికి సంబంధం లేదంటూ చిరాగ్ సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళ్లడం, డాక్యుమెంట్ లోపాలను సులువుగా ఈ డిటెక్షన్ గుర్తిస్తుంది. ఈ సిస్టమ్ బీహార్ ప్రభుత్వం రాష్ట్ర



వ్యాప్తంగా అమలు చేస్తోంది. ఆటోమేటిక్ చలానాల జారీ కోసం అన్ని టోల్ ప్లాజా వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమంచిన వారికి జరిమానాలు విధించేందుకు ఈ సిస్టమ్‌ను ఆగస్టు నుంచి అమలు చేస్తోంది. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య, డాక్యుమెంట్ లోపాలు, అతి వేగంగా వెళ్లినప్పుడు చలానా జారీ అవుతుంది.

# కొండచరియలు విరిగిపడకుండా శాశ్వత పరిష్కారం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి


వరదబాధితులకు పులిహోర పొట్లాలు అందజేస్తున్న దేవదాయ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి, హోంమంత్రి అనిత

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 2, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వెలసిన ఇంద్రకీలాద్రి కొండపై కొండచరియలు విరిగిపడకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని, ఈ దిశగా పరిష్కారా మార్గాన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, దుర్గమ్మ ఆలయ ఇఓ కెఎస్ రామారావులకు ఆదేశాలిచ్చారు. సోమవారం మంత్రి దుర్గమ్మ ఆలయంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితిని కమీషనర్, ఇఓలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ పాల్గొన్నారు.

**- పులిహోర పొట్లాల పంపిణీ:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున సిద్దం చేసిన 50వేల పులిహోర పొట్లాలను మంత్రి రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనితలు వరదబాధితులకు పంపిణీ చేశారు. అలాగే ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావులు కూడా పంపిణీ చేశారు.

**- కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు:** వరదముంచెత్తుతున్న పవిత్ర కృష్ణమ్మ ఉగ్రరూపం నుండి శాంతించి ప్రజలను అనుగ్రహించాలని ప్రార్థిస్తూ సోమవారం పవిత్ర కృష్ణ నదికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావులు ఈ పూజల్లో పాల్గొని కుంకుమ, గాజులు, పూలు తదితర పూజాద్రవ్యాలు కృష్ణమ్మకు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఇఇలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ, ఇంజనీరింగ్, అర్చక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నాలు..

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చేరుకున్న పవర్ బోట్స్. నిన్న కేంద్రంతో మాట్లాడిన తరువాత వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు బోట్స్. బోట్స్ ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతం. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలన్న సీఎం, పాల ప్యాకెట్లు, ఆహారం నీళ్ల బాటిల్స్ అందిస్తున్న ప్రభుత్వం, ప్రైవేటు హోటల్స్ దుర్గగుడి, అక్షయపాత్ర ద్వారా ఆహారం సమకూర్చిన ప్రభుత్వం. ముంపు ప్రాంతాల్లో మరో సారి పర్యటనతో సహాయక చర్యలను పర్యవేక్షించిన సీఎం. ఫలితాన్నిస్తున్న ముఖ్యమంత్రి నిరంతర సమీక్షలు, మానిటరింగ్. సీఎం సూచనలతో క్షేత్ర స్థాయి పర్యటనలతో వేగంగా కదిలిన యంత్రాంగం నిరంతర పర్యవేక్షణతో ఉదయం వరకు ఆహారం సిద్దం చేసి పంపిణీ చేపట్టిన అధికారులు . ముంపు ప్రాంతాల్లో స్వయంగా సీఎం రాత్రంతా తిరగడంతో వేగం పుంచుకున్న సహాయక చర్యలు వర్షంలోనే బోటు ఎక్కి బాధితుల వద్దకువెళ్లిన ముఖ్యమంత్రి. అటు సిఎం సమీక్షలు, ఇటు క్షేత్రస్థాయిలో పర్యటనలతో వరద సాయంపనులు వేగవంతం ముంపు ప్రాంతంలో రిలీఫ్. కనిపిస్తుంది.

## వరద బాధితుల కోసం 3వేల సౌరవిద్యుత్తు దీపాలను సిఎం

### చంద్రబాబుకు అందజేసిన ఇంధన శాఖ


సౌరవిద్యుత్తు దీపాన్ని సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న ఇంధనశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వరద బాధితుల కోసం 3వేల సౌర విద్యుత్తు దీపాలను ఏపీ సీఎం చంద్రబాబుకు ఇంధనశాఖ అందజేసింది. వరద ముంపు కారణంగా విజయవాడలో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ప్రత్యామ్నయచర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆదేశించారు. దీంతో మంత్రి ఈ అంశాన్ని ఇంధనశాఖాధికారులతో సమీక్షించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ మూడువుల సౌర విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసారు. వీటిని సీఎం చంద్రబాబుకు ఇంధనశాఖ అందజేసింది. ఆయన ఆదేశాల మేరకు ఇంధనశాఖ వరద బాధితుల అందజేసేందుకు సన్నాహకాలు ప్రారంభించింది.

# క్రికెట్ బాల్ తెచ్చిన తంటా

**- రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ.. పలువురికి తీవ్రగాయాలు**

**- చిత్తూరు జిల్లా వి.కోటలో ఉద్రిక్త పరిస్థితులు !**

**వి.కోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగగా దాడులు చోటు చేసుకోవడంతో పలువురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. అసలు పట్టణంలో ఏక్షణాన ఏ ం జరుగుతుందోననే ఆ ందోళన జనంలో నెలకొంది. ఇంతకీ కారణం ఓ క్రికెట్ బాల్ తెచ్చిన తంటా.. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. వి.కోట పట్టణ ం మసీదు వీధిలో సోమవారం కొందరు యువకులు క్రికెట్ ఆడుతుండగా క్రికెట్ బాల్ మరో సామాజిక వర్గానికి చెందిన వారి ఇంటి వద్ద పడింది. ఈ గొడవ చిలికి చిలికి గాలివానగా మారి భారీ ఉద్రిక్తతలకు దారి తీసింది. క్షణాల్లోనే రెండు సామాజిక వర్గాల వారు వందల సంఖ్యలో పోగై ఘర్షణలకు దిగారు. ఓ వర్గం వారు చేసిన దాడుల్లో మరో వర్గంకు చెందిన నేతలు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. ఇరు వర్గాల వారు భారీగా రోడ్లపైకి చేరుకోవడంతో వాహనాల రాకపోకలు సైతం ఆగిపోయాయి.

పలమనేరు డిఎస్పీ ప్రభాకర్‌నాయుడు వి.కోటకు చేరుకుని పరిస్థితి సమీక్షించి ఇరువర్గాల వారిని శాంతింపజేసే యత్నాలు చేపట్టారు. సోమవారం రాత్రి బాగా పొద్దుపోయేవరకు వి.కోట పట్టణంలో వాతావరణం కొంత అలజడిగానే కన్పించింది.

# రానున్న 24 గంటల్లో మళ్లీ భారీ వర్షాలు వాతావరణశాఖ హెచ్చరికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న తుపాను భీభత్సం కొంతమేర క్షీణించింది. ఆస్నాతుపాను వాయవ్య అరేబియా సముద్రంనుంచి దక్షిణంవైపు, నైరుతివైపు కదలింది. దీనితో ఇదే ప్రాంతంలో అల్పపీడన ప్రభావం ఏర్పడుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. రానురాను నైరుతిదిశనుంచి కదులుతూ క్రమేపీ క్షీణించి వాయవ్య అరేబియా సముద్రంలో అల్పపీడన ప్రభావం ఏర్పడుతుందని తేల్చింది. రానున్న 24 గంటల్లో గుజరాత్‌ప్రాంతంలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని, ఒకదశలో



భారీ అతిభారీ వర్షాలు కూడా కురుస్తాయని అంచనావేసారు. ఇక మద్యమహారాష్ట్రలో కూడా తేలికపాటినుంచి ఒకమోస్తరు వర్షాలుగా ప్రారంభం అయి అతిభారీ వర్షాలుగా మారతాయి. మరాట్వాడా ప్రాంతంలో ఒకమోస్తరు వర్షాలుంటాయి, విదర్భలో తేలికపాటి ఒకమోస్తరు వర్షం ఎక్కువ ప్రాంతాల్లో ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా కురుస్తాయని తూర్పుమధ్యప్రదేశ్‌లో తీరప్రాంతాలుగా ఉన్న చోట్ల ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుంటాయి. పశ్చిమమధ్యప్రదేశ్‌లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనావేసింది. ఇక పశ్చిమమధ్యప్రదేశ్‌లో మంగళవారం కూడా వర్షాలు పడతాయని తెలిపింది. తూర్పురాజస్థాన్‌లో కూడా వర్షాల తాకిడి ఎక్కువ ఉంటుంది. తెలంగాణలో కూడా ఉత్తరతెలంగాణప్రాంతంలోనే వర్షాలు ఎక్కువ ఉంటాయని అంచనా. సౌరాష్ట్ర, కచ్‌ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుకురుస్తాయని భారత వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. తెలంగాణలోనిన ఇర్మల్,నిజామాబాద్, జగిత్యాల్, పెద్దపల్లె, మంచిర్యాల, కామారెడ్డి, సంగారెడినడ, మెదక్, అదిలాబాద్; కుమరంభీమ్ ఆసిఫాబాద్‌జిల్లాల్లోను విదర్భరీజియన్‌లో నాగ్‌పూర్, అకోలా, వార్ధ, వాషిమ్, బుల్దానా అమ్రవరి, చంద్రాపూర్, యావత్‌మల్ జిల్లాల్లో వర్షాలుంటాయని అంచనా. ఇక మరాట్వాడా ప్రాంతంలో పర్భని, హింగోలి, ఉస్మానాబాద్, లాతూర్, బీడ్, నాందేడ్ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు వస్తాయని కేంద్రం వెల్లడించింది. గుజరాత్‌లోని వల్సాద్, తాపి, దహోద్, మహిసాగర్, అరవల్లి, సాగర్‌కంతా, నవ్‌సారి, సూరత్, నర్మద, భరూచ్, వదోదర, పంచమహల్ జిల్లాల్లోవర్షాలుంటాయి. పశ్చిమ మధ్యప్రదేశ్‌లో ఝుముబా, అలిరాజ్‌పూర్, బర్వాని, మాంద్‌సార్, ఖర్గోన్, ధర్, ఇండోర్, రత్లాం, ఉజ్జయిని, ఖాండ్వా, దేవాస్, సెహోర్, షాజాపూర్, అగర్, మాల్వా జిల్లాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనావేసారు.

# భూమికి చేరువగా గ్రహశకలం



**న్యూయార్క్, సెప్టెంబరు 2:** రెండు ఫుట్‌బాల్ మైదానాల సైజులో ఉన్న ఒక గ్రహశకలం ఈనెలలోనే భూమికి చేరువగా రానున్నది. 2024 ఒఎన్ అని పేరుపెట్టిన 720 అడుగుల వెడల్పయిన గ్రహశకలం ఈనెల 15న మనగ్రహంనుంచి 6.20 లక్షల మైళ్ల దూరంలో వెళుతుందని ఈ దూరం చాలా పెద్దదిగా కనిపించినా ఖగోళ పరంగా ఇది చాలా దగ్గర అని భావిస్తారు. ఇది కేవలం 2.6 రెట్లు సమానం అని ఖగోళ శాస్త్రవేత్తల అంచనా. మన గ్రహం అంటే భూ గ్రహం చంద్రుని మధ్య దూరం అన్నమాట. అయితే దీనివల్ల భూమికి ఎలాంటి ముప్పు ఉండబోదని కూడా శాస్త్రవేత్తలు స్పష్టంచేసారు. ఇలాంటి దగ్గరి విదానం ప్రతి సంవత్సరాలకు సగటున ఒక సారు మాత్రమే జరుగుతుందని వర్చువల్ టెలిస్కోప్ ప్రాజెక్టు తెలిపింది. ఉత్తర అర్థ గోళంనుంచి కనిపించే ఈ గ్రహశకలం స్టార్‌గజర్‌లు ఖగోళ శాస్త్ర ఔత్సాహికులకు అరుదైన అద్భుతమైనదృశ్యాన్ని అందిస్తుంది. స్కైగేజర్స్ సెప్టెంబరు 15న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం అయ్యే దాని విధానాన్ని చూడవచ్చని, వర్చువల్ టెలిస్కోప్ లైవ్‌ఫీడ్‌ద్వారా ఇటి స్పష్టమైన ఆకాశంతో టెలిస్కోప్‌లు లేదా బలమైన బైనాక్యులర్‌ల సాయంతో కూడా దీనిని గమనించవచ్చని శాస్త్రవేత్తలు వెల్లడించారు. గ్రహశకలం 2024 ఒఎన్ యొక్క ఫెలబై దాని కూర్పు వేగం, భ్రమణ కాలం కక్ష్యమార్గంపై కీలకమైన డేటాను సేకరించడానికి ఖగోళ శాస్త్రవేత్తలకుఅరుదైన ఎంతో అమూల్యమైన సమాచారాన్ని అందిస్తుందని తెలింది. భూమికి సమీపంలో ఉన్న వస్తువులు అంచనావేయదగిన మోడల్‌లను మెరుగుపరిచేందుకు మన సౌర వ్యవస్థ సంక్లిష్ట డైనమిక్స్‌పై వెలుగునిచ్చేందుకు ఈసమాచారం చాలా ముఖ్యమైనదని తేలింది. నాసా ప్రకారం గ్రహశకలాలు 4.6 బిలియన్ సంవత్సరాలక్రితం సౌరవ్యవస్థ ఏర్పడిన తర్వాత మిగిలిపోయిన రాతిముక్కలు, అన్ని గ్రహశకలాలు ఒకేపరిమాణం ఆకారంలో ఉండకపోయినా ఇంచుమించు ఒకేఆకృతిని పోలి ఉంటాయి. గ్రహశకలాలు సూర్యునినుంచి వేర్వేరు దూరాలలో వేర్వేరు ప్రదేశాలలో ఏర్పడినందున ఏ రెండు గ్రహశకలాలుఒకేలా ఉండవు. చాలా గ్రహశకాలు వివిధ రకాల రాళ్లతో తయారుచేయబడ్డాయి. అయితే కొన్నింటిలో నికెల్ మరియు ఇనుము వంటి మట్టిలేదా లోహాలు ఉంటాయి. నాసా నిరంతరం భూమికి సమీపంలో ఉన్న వస్తువులను ట్రాక్‌చేస్తుంది. మరియు వాటిపథాల డేటాబేస్‌ను నిర్వహిస్తుంది. 150 మీటర్లుకంటే పెద్ద వ్యాసం మరియు 4.6 మిలియన్ మైళ్ల అంటే 7.4 మిలియన్ కిలోమీటర్లుకంటే దగ్గరగా ఉన్న గ్రహశకలాలు ప్రమాదకర గ్రహశకలాలుగా పరిగణిస్తారు. ఇందుకోసం నాసా గ్రహశకలం విక్షేప సాంకేతికతలను అభివృద్ధిచేస్తోంది. డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్ మిషన్ అంతరిక్షంలో ఒక గ్రహశకలం గమనాన్ని మార్చడానికి పరిశోధనలు పరీక్షలు కొనసాగుతున్నాయి.



# ముంపు గ్రామాల ప్రజలకు మంత్రి భరోసా

**బాపట్ల వరద ప్రాంతాలలో మంత్రి గొట్టిపాటి పర్యటన**

**40వేలమందికి ఆహార పొట్లాలు పంపిణీ**

**500మందితో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు**

**అద్దంకి , సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ::** బాపట్ల జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలలో రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లాయంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం పర్యటించారు. ముంపు ప్రాంతాలైన బొమ్మవానిపాలెం, కొల్లూరు, పెద్దలంక, అన్నవరపులంక, ఈపూరు లంకతోపాటు పలు ముంపు ప్రాంతాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. కృష్ణానది నుండి వరద ప్రవాహం ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా పెరుగుతుండంతో జిల్లా పరిధిలోని 9 లంక గ్రామాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికార యంత్రాంగాన్ని అదేశించారు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కూడ సూచించారు. వరద ముంపు ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షితమైన పునరావాసకేంద్రాలకు తరలించేందుకు అందుబాటులో వున్న బోట్లను కూడ వినియోగించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయక చర్యలనుకూడ దగ్గర వుండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు బాధితులకు అందిన సహాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలు ఎవరూ ఆకలితో వుండ కూడదని అన్నారు. మంత్రి స్వయంగా ఆహార పొట్లాల తయారి విషయమై తన స్వొంత నియోజకవర్గమైన అద్దంకి ప్రాంతంలో 40వేలమందికి సరిపడ ఆహారపొట్లాలను సిద్దం చేయించి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, విజయవాడ పలు ప్రాంతాలలో వరద ప్రభావిత, పునరావాస కేంద్రాలకు ఆహార పొట్లాలను వాహనాలలో తరలించారు. అదే విధంగా జిల్లాలోను, రాష్ట్రంలోను, వరద, ముంపు ప్రాంతాలలో విద్యుత్ శాఖ చేపట్టవలసిన మరమ్మత్తులపై ఆశాఖ అధికారులతో సమీక్ష చేశారు. విద్యుత్‌శాఖ సంబంధించి ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి, ప్రజల కొరకు 1912 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని మంత్రి సూచించారు. వరద ప్రభావం ఎక్కువగా వున్న ప్రాంతాలలో రాష్ట్రంలోని మూడు డిస్కంల సిఎండిలకు నిరంతరం పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి అప్పగించారు. వరద ప్రభావం ఎక్కువగా వున్న సిపిడిసిఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను చక్క దిదే ందుకు ఈపిడిసిఎల్ నుంచి 300మంది, ఎస్‌పిడిసిఎల్ నుంచి 200మందికి పైగా టెక్నిషియన్‌లను రప్పించినట్లు మంత్రి వెల్లడించారు. వరద ఉధృతి, దాని ప్రవాహం, తగ్గిన వెంటనే 200టీంలను రంగంలోకి దింపే అందుకు ప్రణాళికలు సిద్దంచేశామని మంత్రి వెల్లడించారు. ఎటువంటి విద్యుత్ సమస్యలున్న టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలని మంత్రి పెర్కొన్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్.పి. తుషార్‌డూడీ, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, నరేంద్రవర్మ, తదితరులు వున్నారు.

# విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

## - పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్

**- ఘనంగా ఎస్ఆర్ఎం 4వ స్నాతకోత్సవం - 18మంది విద్యార్థులకు బంగారు పతకాలు**



**మంగళగిరి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** ఇంజినీరింగ్ విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దేశాభివృద్ధి కి తోడ్పాటును అందించాలని పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్ పిలుపునిచ్చారు. రాబోయే 30ఏళ్ళలో భారత్ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందనీ, నేటి తరం విద్యార్థుల భాగస్వామ్యం కోసం ప్రపంచం ఎదురు చూస్తుందని ఆయన అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గోపాలక్రిష్ణన్ డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు పలు ఆచరణాత్మక సూచనలు చేశారు. గౌరవాతిధిగా హాజరైన స్విగ్గీ కంపెనీ సీఈవో రోహిత్‌కుమార్ మాట్లాడుతూ, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమకున్న ప్రతిభకు పదును పెట్టాలని సూచించారు. వర్సిటీ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ టిఆర్ పారివేందర్ మాటా ్లడుతూ, మానవ జీవితం సవాళ్ళతో ముడిపడి ఉంటుందనీ, ఒకో ్క సమస్యను పరిష్కరించుకుంటూ విజయ శిఖరాలను చేరుకోవాల్సి ఉంటుందన్నారు. వర్సిటీ కులపతి డాక్టర్ పి. సత్యనారాయణన్ మాట్లాడుతూ పట్టభద్రులుగా పట్టాలు పొందడం విద్యార్థులకు మరిచిపోలేని మైలురాయి వంటిదన్నారు. వర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి డాక్టర్ సత్యనారాయణన్ ధన్యవాదాలు తెలిపారు. 4వ సా ్నతకోత్సవం సందర్భంగా యూనివర్ ్సటీ మొత్తం 1018 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేసింది. ముఖ్యఅతిధి సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్, స్విగ్గి సీఈవో రోహిత్‌కుమార్, వర్సిటీ చాన్సలర్ సత్యనారాయణన్ లు ఈ పతకాలను విద్యార్థులకు అందించి ప్రశంసించారు. ప్రతిభ కనబరిచిన 28మంది విద్యార్థులు బంగారు, వెంట, కాంస్య పతకాలు అందుకున్నారు. అకడమిక్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయక్ ఆధ్వర్యంలో 18మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 5గురికి వెండి, 5గురికి కాంస్య పతకాలు ప్రధానం చేశారు. అదేవిధంగా 24మంది పిహెచ్ విద్యార్థులు, మరో 26మంది ఎంటెక్ విద్యార్థులు, 835మంది ఇంజినీరింగ్, 11మంది సైన్సెస్, 60మంది ఎంబిఏ, 29మంది బిబిఏ, 3బికాం చదువులు పూర్తి చేసుకొని డిగ్రీలు అందుకున్నారు. వీరితోపాటు ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్ ్స నుంచి 30మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అనంతరం అతిధులను డాక్టర్ టిఆర్ పారివేందర్, డాక్టర్ సత్యనారాయణన్, మనోజ్ అరోరా లు ఘనంగా సత్కరించారు. ఇద్దరికీ జ్ఞాపికలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ వినాయక్, ప్రొఫెసర్లు విష్ణుపథ్, ప్రొఫెసర్ సివి టామి, డాక ్టర్ భరద్వాజ్, డైరెక ్టర్లు అనూప్‌సింగ్, రేవతీ బాలక్రిష్ణన్, పంకజ్ రాయ్ ఫెర్నాండేజ్, సీఎఫ్ఎవో సుమ, అరుంధతీ తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల మాయాజాలం:శివయ్యకు శఠగోపం

## కుళ్లుతున్న టెంకాయ చిప్పలు: దుర్గంధ భరితంగా మండపాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టెండర్ల మాయాజాలంతో శివయ్యకు శఠగోపం పడుతుంది. రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా ఆలయానికి వచ్చే టెంకాయ చిప్పల టెండర్ మాయాజాలంతో శివయ్య ఆదాయాలకు లక్షల్లో నష్టం వాటిల్లుతుంది. ఓ వైపు శివయ్యకు నష్టం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భక్తులకు దుర్గంధం భరించలేక ముక్కుపుటలదిరే దుర్వాసనతో సతమతమౌతున్నారు. అయితే సంబంధిత అధికారులు టెండర్లు పిలుద్దామంటూ మీన మేషాలు లెక్కిస్తున్నారు. అధికార పార్టీ నాయకులేమో టెండర్లు తమ అనుచరులకే దక్కాలనే లక్ష్యంతో వ్యవహారించటం చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భకక్తులు ఉపయోగించే టెంకాయ చిప్పలను దేవస్థానానికి వదలిపెడతారు. ఇలా నెలకు లక్ష టెంకాయలు రావాలన్నది లక్ష్యం. ఈ మేరకు దేవస్థానం టెండర్లను పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించి లాభం సాధిస్తారు. అయితే గత ప్రభుత్వ హాయాం నుంచి టెండర్లు నియమనిబంధనలు అటకెక్కాయి. ప్రస్తుత పాలకులు కూడా ఆదే విధానాలను అమలు చేస్తున్నారు. దాంతో శివయ్య ఆదాయాలకు శఠోపం, భక్తులకు దుర్గంధం మిగులుతుంది. గత వారం రోజులుగా రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు సమర్పిస్తున్న టెంకాయ చిప్పలను కాంట్రాక్టర్ లేకపోవటంతో దేవస్థానం అమ్ముకోలేక కొన్ని వందల బస్తాలు కట్టి రూ.500 పూజా రాహుకేతు మండపం లోనూ, వెనుక పడేసారు. 15రోజులుగా ఇవి కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది. ఇక మరి కొన్ని పోటు పై భాగంలో వేసారు. వర్షాలు కురు స్తుండటంతో అవి కుళ్లి పోయాయి. అవి దేనికి పనికి రాకుండా పోయాయి. ఆలయంలోని పూజా మండపాల్లో అడుగు పెట్టాలంటే ముక్కు పుటలదిరే దుర్వాసనతో భకక్తుఉ ఇబ్బందులు వ డుతున్నారు. అయితే దేవస్థానం అధికారులేమో టెండర్లు పిలుస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారు. కాళహస్తీశ్వరాలయంలో టెండర్ల నిర్వహణ ప్రహసనంగా మారింది. టెంకాయ చిప్పల సేకరణకు సంబంధించి పరిశీలించగా గతంలో కాంట్రాక్టర్ ఏడాదికి రూ.77లక్షలు చెల్లించి పాడుకున్నారు. అయితే ఆతని టెండర్ ఆగస్టు 15తో పూర్తి కావస్తుండటంతో తనకు నష్టం వాటిల్లిందని రూ.60 లేదా 61లక్షలకు అప్పగిస్తే కొనసాగుతానని దేవస్థానంను కోరారు. అయితే దేవస్థానం టెండర్‌ను పిలిచారు. కొత్తగా టెండర్ రూ.52లక్షలకు దాఖలైంది. అయితే దేవాదాయశాఖ ఉన్నతాధికారులు తక్కువ మొత్తం కాబట్టి ఇవ్వటానికి వీలు లేదన్నారు. మళ్ళీ టెండర్ పిలవమన్నారు. ఇప్పటికే 20రోజుల నుంచి దేవస్థానంకు వచ్చిన కొబ్బరి చిప్పలు కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది. వీటిని దేవస్థానమే


మండపాల్లో కుళ్లిన కొబ్బరి చిప్పలు

అయినా స్థానికంగా వేలం వేసి అమ్మవచ్చు. కానీ అలా చేయరు. ఇప్పటికే లక్ష టెంకాయలు కుళ్ళుతున్నాయి. గతంలో టెండర్ దారుడు ఆర్నెల్ల సొమ్ములు చెల్లించి మిగిలింది బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి. కానీ నిబంధనలను మార్చారు. పాడుకున్న సొమ్ము అంతా ఒకే సారి చెల్లించాలనే నిబంధన విధించారు. దాంతో కాంట్రాక్టర్లు భయపడుతున్నారు. టెండర్లు పిలిచాము! శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొబ్బరి చిప్పల దుర్గంధం గురించి సంబంధిత ఎఇఓ హేమామాలినిని వివరణ కోరగా టెండర్లు పిలిచామని కానీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని మరోసారి మంగళవారం టెండర్ పిలిచినట్లు వివరించారు. కుళ్ళుతున్న టెంకాయ చిప్పల గురించి వివరణ కోరగా భనరదపరుస్తున్నామన్నారు.

## సామాజిక ఆహార అలవాట్ల మార్పుతోనే పోషకాహార లోపనివారణ: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్, సెప్టెం బరు 2, ప్రభాతవార్త:** సామాజిక, ఆహారపు అలవాట్ల మార్పుతో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. పోషణ్ మాస్ (జాతీయ పోష కాహార మాసోత్స వం) సందర్భంగా కేంద్ర సమాచార సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమగ్ర సమాచార, అవగాహన కార్యక్రమాన్ని గవర్నర్ బిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల సంస్కృతులు, భాషలతో కూడిన వైవిధ్యభరితమైన మన దేశంలో పోషకాహార అంశాలపై అవగహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికి చేరవేయడం సవాలుగా మారిందన్నారు. పీఐబీ, సీబీసీ అదనపు డైరె క్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ ఇటీవల ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో చిన్నారులకు పోషకాహార ఆవశ్యకత గురించి ప్రధాని ప్రస్తావించారన్నారు.

# ప్రభుత్వాస్పత్రుల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలి

## ప్రతి ఆస్పత్రిలో సెక్యూరిటీహౌస్‌ను నిర్మించాలి

## హాస్పిటళ్లలో భద్రతపై వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష



సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో సెక్యూరిటీ బలోపేతంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టంచేసి మహిళా వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి రక్షణగా షీం టీంలను ఏర్పాటు చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అలాగే, అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌లో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సోమవారం సచివాల యంలో ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో సెక్యూరిటీ బలో పేతంపై సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభు త్వం 2008లో రూపొం దించిన ప్రివెన్షన్ ఆఫ్ వయొలెన్స్, డ్యామేజ్ టు ప్రాపర్టీ యాక్ట్‌పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించామన్నారు. రాష్ట్రంలోని 10 టీచింగ్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించడం జరిగిందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్స్ యాక్ట్ 2015 ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని ఆదేశించారు.

రాష్ట్రంలోని పిహెచ్‌సి నుంచి అన్ని ఏరియా హాస్పిటల్స్ వరకు ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపి) రూపొందించాలనీ, ఆసుపత్రి వైద్య శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయం చేసుకుని భద్రతను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ, ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనలపై హాస్పిటల్ సేఫ్టీ కమిటీని నియమించాలన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ భద్రతాపరమైన నియమాలను రూపొందించాలనీ, ఈ నెల 14లోగా రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. అలాగే, ఆసుపత్రి వైద్యులు నర్సులు భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను వెంటనే సమర్పించాలన్నారు. ఉమ్మడి 10 జిల్లాల ప్రాతిపదికన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కేసుల విచారణ వేగవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. హోం శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ విడివిడిగా సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతీ ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్‌ను ఏర్పాటు చేయాలనీ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది భద్రతకు అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, ఎస్పీఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, డీఎంఈ డా.వాణి, నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప, వివిపి కమిషనర్ డా.అజయ్ కుమార్, ఎంఎన్‌జె హాస్పి టల్ డైరెక్టర్ డా.శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ అధికారి త్రినాథ్ పాల్గొన్నారు.

# హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో లక్ష మట్టిగణనాథులు సిద్ధం

## రేపటి నుంచి 33 ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో లక్ష మట్టి గణపతులను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. ఎనిమిది ఇంచుల మట్టి గణపతులను లక్ష వరకు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్‌జిఓలు, హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో 33 ప్రాంతాలలో ఈ మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని, సెప్టెంబరు 4వ తేది నుంచి 6వ తేది వరకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పూజిద్దాం అనే నినాదంతో ఎకో గణేషా, గ్రీన్ గణేషా, క్లే గణేషా పేరుతో హెచ్‌ఎండిఏ 2017 ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నగర వ్యాప్తంగా ఎంపిక చేసిన 33 ప్రాంతాలలో ఈ మట్టిగణపతులను ఉచితంగా అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# వరద సహాయక చర్యల్లో పాల్గొనాలి

## పార్టీ శ్రేణులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు సంభవిస్తున్నాయని.. వరద సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొనాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ కేడర్‌ను ఆదేశించారు. భారీ వర్షాలతో కొన్ని జిల్లాల్లో వరదలు సంభవించాయని.. వాటితో ప్రాణనష్టం, ఆస్థినష్టం కూడా జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 మంది మరణించారని.. అసంఖ్యాక ప్రజానీకం నిరాశ్రయులయ్యారని గుర్తు చేశారు. చెరువులు, వాగులు కట్టలు తెగడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయని.. రహదారులపైకి నీరు రావడంతో రాకపోకలకి తీవ్ర అంతరాయం కలిగిందన్నారు. ఈ విపత్తులో వరద బాధితులను ఆదుకోవడానికి తక్షణమే పార్టీ శ్రేణులు కదలి సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకి ప్రభుత్వం ఆర్తికసాయం అందించి ఆదుకోవాలన్నారు. వరదల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కార్‌ని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గండ్లుపడిన కట్టలు, తెగిన చెరువులకి దెబ్బతిన్న రహదార్లకి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



సంజయ్ దీక్షను విరమింపజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపి విహెచ్, కృష్ణమోహన్ తదితరులు

# కులగణనపై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలల్లో బిసి రిజర్వేషన్లను 42శాతంకు పెంచాలని గతతొమ్మిది రోజులుగా హైదరాబాద్ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేసునతన్న బిసి యూత్ అధ్యక్షులు సంజయ్ ఆమరణ నిరాహారదీక్ష తొమ్మిదోరోజుకు చేరుకుంది. ఈనేపథ్యంలో సంజయ్ ఆరోగ్యం బాగా క్షీణించడంతో సోమవారం ఎంపి.ఆర్.కృష్ణయ్యతోపాటు మాజీ ఎంపి. వి.హనుమంతరావు, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు హాస్పిటల్‌కి వెళ్ళి సంజయ్‌కి నచ్చజెప్పి దీక్ష విరమింపజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బిసిరిజర్వేషన్ల పెంపు విషయంలో స్పష్టమైన విధానం అమలు చేయడం లేదన్నారు. కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా కులగణను చేపట్టడంతో జాప్యం చేయడం బిసిల వ్యతిరేక చర్యే అని ఎన్నికలకు ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చి, హామీలను అమల్లోకి తేకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసిసంక్షేమసంఘం జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ, బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్, పోతుల నరేందర్, రామకృష్ణ, నీలవెంకటేష్, జయంతి, రవియాదవ్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పార్టీ నేతలకు నోఎంట్రీన

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగాలంటే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు ప్రత్యక్షంగా పాల్గొకూడదని ఏఐసిసి ఆదేశాలను తూచతప్పకుండా పాటించాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో యువజన ఎన్నిక నిర్వహణ సమావేశంలో ఆయన పాల్గొంటూ ఎంపిలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్సీలు, డిసిసి అధ్యక్షులు సినియర్ నాయకులకు ఏఐసిసి సూచనలు పాటించాలని కోరారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఏలాంటి ప్రలోభాలు లేకుండాజరగాలని సూచించారు. సంస్థాగత ఎన్నికలు ప్రజ్వామికంగా ఆరోగ్యకరమైన పోటీతో జరగాలని తెలిపారు.

# బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవం వాయిదా

## మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా వేసినట్లు మాజీ ఎమ్మెల్సీ రాంచందంరావు తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో అధిష్టానం సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నా మని, కొత్త తేదిని త్వరలో ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా భారీ వర్షాలు, వరదల పరిస్థితులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లు ప్రధాని మోడి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. వరద భీభత్సం, విపత్తు దృష్ట్యా సకాలంలో స్పందించి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారన్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం, వరదలతో వాటిల్లిన నష్టంపై సమీక్షించి, కేంద్ర ప్రభుత్వం తరుపున అవసరమైన సహాయక చర్యలు అందించేలా చర్యలకు ఆదేశాలు జారీ చేశారన్నారు. వరద బాధితులకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సహాయం అందించాలన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని ప్రధాని మోడి, జాతీయ అధ్యక్షులు నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారన్నారు.

## గణేశ ఉత్సవాలు, మిలాద్ ఉన్‌నబీ నేపథ్యంలో

# ఎస్ఐలకు కొత్వాల్ దిశానిర్దేశం

## విధినిర్వహణలో రాజీపడకూడదని హితవు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఈ నెల ఏడవ తేదీన మొదలవున్న గణేశ ఉత్సవాలు, ఇదే నెల 19న జరగనున్న మిలాద్ ఉన్‌నబీ వేడుకల నేపథ్యంలో నగర పోలీసు విభాగంలోని శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగాలకు చెందిన ఎస్ఐలతో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో జరిగిన ఈ భేటీలో యువ ఎస్ఐలు విధుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై కమిషనర్ దిశానిర్దేశం చేశారు. కొత్తగా పోలీసు శాఖలో ఎస్ఐలుగా చేరిన వారు భవిష్యత్తులో అనేక పదవులను అధిరోహించాల్సి ఉందని, వీటన్నింటికి ఎస్ఐ లుగా నిర్వహించే విధులే పునాదిగా ఉంటాయని ఆయన అన్నారు. జంట నగరాలలో జరిగే అతిముఖ్యమైన వేడుకల్లో గణేశ ఉత్సవాలు ఒకటని 11 రోజులపాటు సాగే ఈ ఉత్సవాల్లో పోలీసుల విధినిర్వహణపైనే అంతా ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాలలో గల ప్రజలు, గణేశ మండపాల నిర్వాహకులతో సమన్వయమై వేడుకలు సాఫీగా సాగేందు కు క్షేత్రస్థాయిలోని ఎస్ఐలు చేసే కృషి కీలకంగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో శాంతిభద్రతలతోపాటు ట్రాఫిక్ విభాగాలకు చెందిన ఎస్ఐలు రాబోయే గణేశ ఉత్సవాలతోపాటు అనంతరం జరిగే మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలని, ఎక్కడా తేడా రాకుండా చూడాలని, అసాంఘిక శక్తులను నిలువరించాలని శ్రీని వాస్‌రెడ్డి కోరారు. యువ ఎస్ఐలలో అనేక ంది భవిష్యత్తులో ఎస్‌పిల వరకు పదోన్నతులు అందుకునే వీలుందని, కొందరికి ఐపిఎస్ ర్యాంకు కూడా రావచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీ సు కమిషనర్లు విక్రం సింగ్‌మాన్ (శాంతి భద్ర తలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), జాయింట్ పోలీ సు కమిషనర్ (పరిపాలన) గజారావు భూపాల్, డిసిపిలు శిల్పవల్లి, చైతన్యకుమార్ తదిత రులు పాల్గొన్నారు.



కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఎస్ఐలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి.

# తాగునీరు సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## ఆయా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** గ్రేటర్ పరిధిలో తాగునీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానకిషోర్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం మాసాబ్‌టాంక్‌లోని టియుఎఫ్ఐడిసి కార్యాలయంలో జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, ఈడి మాయంక్ మిట్టల్‌తో పాటు ఉన్నతాధికారులతో తాగునీటి సరఫరా సమావేశం నిర్వహించారు. సివరేజ్, తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను దూరం చేసేందుకు జిఎం, డిజిఎం, మేనేజర్లు, ఇతర సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. వర్షాల వల్ల తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున నీటిని సేకరించింది మొదలు వినియోగదారులకు సరఫరా చేసే వరకు నిల్వ చేయడం శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్, పంపింగ్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో జలమండలి అధికారులు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వాటర్ లాంగింగ్ పాయింట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముంపు ప్రాంతాల్లోని నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అధికారులను ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైన ప్రాంతాల్లో క్లోరిన్ బిల్లలను పంపిణీ చేయాలన్నారు. కలుషిత సరఫరా అయ్యే ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పనిచేసే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ తెరవకుండా చూడాలన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజాఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూచించారు. భారీ వర్షాలకు జలమండలికి చెందిన ఆస్తుల నష్టం వివరాలను అందజేయాలన్నారు.

# కులగణనకు 48 గంటల్లో రూట్‌మ్యాప్ ప్రకటించాలి

## బిసి రిజర్వేషన్లు పెంచాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి : కలెక్టరేట్ ముట్టడిలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టడానికి 48గంటల్లో రూట్‌మ్యాప్ ప్రకటించాలని, బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే సెప్టెంబరు 3వ వారంలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్భందిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఈ డిమాండ్‌తోనే బిసి సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్‌ల ముట్టడికి ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో పెద్దయెత్తున నినాదాలుచేస్తూ కలెక్టరు కార్యాలయంలోకి దూసుకెళ్లారు. ఉద్యమకారులు పోలీసులకు మధ్య తోపులాట అనంతరం జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బిసి ప్రతినిధుల బృందం జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టికి విజ్ఞాపనపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి 8నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కాలయాపనతో నిర్లక్ష్యం వహిస్తోందని దుయ్యబడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్ల కార్యాలయాలను భారీవర్షాలను లెక్కచేయకుండా ముట్టడించి నిరసనలు తెలిపామన్నారు. కులగణన కోసం సుప్రీంకోర్టు చెప్పిన విధంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుచేసి కులగణన ఆధారంగా బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని, తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దొంగచాటు వ్యవహారంచేస్తే వినాయక చవితి తర్వాత లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి బిసిలకు జనాభా ప్రాతిపదిక వాటాదక్కాలని స్పష్టం చేస్తుంటే ఆయన బొమ్మతో గెలిచిన ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై మీనమేషాలు లెక్కబెట్టడం రాహుల్ ప్రతిష్టకు భంగం కలిగించడమేనని ధ్వజమెత్తారు. ఈ ఆందోళన కార్యక్రమానికి బిసి కులసంఘాల జెఏసి ఛైరన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలరాజ్‌గౌడ్, వేముల వెంకటేష్, మణిమంజరిలు నేతృత్వం వహించగా బిసి నేతలు సింగం నగేష్, మాదేశి రాజేందర్, సమతాయాదవ్, శ్యామల, దేవిక, సంధ్య, యాదయ్యగౌడ్, ప్రభాకర్, గౌతమి, వరలక్ష్మి, శంకరాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేశ్‌చారి, బాలరాజ్‌గౌడ్, వెంకటేష్, శ్యామల, దేవిక, యాదయ్యగౌడ్ తదితరులు

# వరద బాధితులకు అండగా నిలవండి

## భారీ వర్షాల నేపథ్యంలో బిజెపి కార్యకర్తలకు జెపి నడ్డా పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై కేంద్ర మంత్రి జెపి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితులను తెలుసుకున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ఎన్వీసుభాష్‌లు తెలిపారు. భారీ వర్షాలకు పలువురు మృత్యువాత పడటం, ప్రజల ఆస్తులు ధ్వంసం అవడం, పెద్ద ఎత్తున రైతుల పంటపొలాలు దెబ్బతినడంపై విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కిషన్‌రెడ్డికి సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, తాగునీరు అందించాలన్నారు. సహాయ, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర నాయకత్వానికి, కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేయాలని కిషన్‌రెడ్డికి సలహా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# ఓయో, ఫ్యాబ్ హోటళ్ల నిర్వాహకులతో మహిళా భద్రతా విభాగం డిజి భేటీ

## మహిళలు, చిన్నారుల భద్రతపై కీలక సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహిళలపై జరుగుతున్న నేరాలను నివారించేందుకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఓయో, ఫ్యాబ్ హోటళ్ల నిర్వాహకులతో ఈ విభాగం డిజి శిఖా గోయల్ సోమవారం భేటీ అయ్యారు. ఓయో, ఫ్యాబ్ హోటళ్లకు వచ్చే సందర్శకులు ము ఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణకు చేబట్టాల్సిన చర్యలను ఆమె ఈ సందర్భంగా వివరించారు, లక్‌డికాపూల్‌లోని డబ్ల్యుఎస్‌డబ్ల్యు కార్యాలయంలో జరిగిన ఈ భేటీ లో ఓయో, ఫ్యాబ్ హోటళ్ల తరపున ఆశిష్ సౌరవ్, సోవనా ష్రోఫ్, అనుపం సాహత్, దీప్ జైన్, ఇంతియాజ్, ఫారుఖీ పింజారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర భంగా శిఖా గోయల్ మాట్లాడుతూ ఓయో, ఫ్యాబ్ హోటళ్లకు వచ్చేవారి ఐడి కార్డులతో పాటు పూర్తి వివరాలను తీసుకోవడంతో పాటు వాటిని రిజిస్టర్‌లో నమోదు చే యాలని సూచించారు. సందర్శకులు వుండే గది బయట, వారు తిరిగే ప్రాంతాలలో సిసి కెమెరాలు కచ్చితంగా పనిచేసేలా చూడాలని సూచించారు. సందర్శకుల ఐడి కార్డులు అసలైవిగా వుండాలని ఆమె అన్నారు. సందర్శకుల గదిలో అత్యవసర సమయంలో సంప్రదించేందుకు పోలీసు నంబర్లు వుండేలా చూడాలని ఆమె తెలిపారు. హోటళ్లలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు తావు వుండకూడదని, సందర్శకులు కూడా నిబంధనలు పాటించేలా చూడాలపి ఆమె ఈ సందర్భంగా కోరారు. హోటళ్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆమె సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా భ ద్రతా విభాగం అధికారులు, స్థానిక పోలీసులతో కలిసి హోటళ్ల నిర్వాహకులతో తరచూ భేటీ అవుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికా రులు పలువురు పాల్గొన్నారు.



మర్కజి మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో భేటీ అయిన కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి.

# మిలాద్ ఉన్‌నబీ నేపథ్యంలో మర్కజి మిలాద్ జులూస్ కమిటీతో కమిషనర్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ఈ నెల 19న నిర్వహించేందుకు మతపెద్దలు అంగీకరించిన నేపథ్యంలో మర్కజి మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా కమిషనర్ కమిటీ సభ్యులకు కీలక సూచనలు చేశారు. మిలాద్ ఉన్‌నబీ వేడుకలు సాఫీగా నిర్వహించేలా చూడాలని ఆయన కోరారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని కమిషనర్ కోరారు. మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న హైదరాబాద్‌లో ఈ వాతావరణం మరింత పదిలంగా ఉండేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ వేడుకల రోజున జరిగే ర్యాలీ సాఫీగా సాగేలా కమిటీ సభ్యులు, మతపెద్దలు పోలీసుల సూచనలను పాటించాలని, ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్‌మాన్ (శాంతిభద్రతలు),దక్షిణమండల డిసిపి స్నేహమెహ్రా తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి సంక్షేమం అభివృద్ధి విధానాలతో ప్రజలలో చెరగని ముద్ర వేశారని దేశం ఉన్నంత కాలం ఆయన హృదయాల్లో గూడుకట్టుకొని ఉంటారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి జరిపారు. రాజశేఖర్‌రెడ్డి ఒక ముఖ్యమంత్రిగా కాకుండా సహచరుడిగా అందరితో కలిసి ఉండేవాడని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆరోగ్యశ్రీ పేదల ఇళ్ళ పథకం, ఫీ రియంబర్స్‌మెంట్ ,రుణమఫి ఇలా ఎన్నో అమల్లోకి తెచ్చారు అన్నారు. గాంధీభవన్‌లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపి అనిల్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, రోహిన్‌రెడ్డి చల్లా నర్సింహారెడ్డి నిరంజన్‌కుమార్‌రావు, అల్లం భాస్కర్ మెట్టుసాయికుమార్ బొజ్జ సంధ్యారెడ్డి, ప్రేమలత అగార్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి పిజిఇసెట్ వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 9న సీట్ల కేటాయింపు

## 10 నుంచి 13 వరకు కాలేజీల్లో చేరాలి

## అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2024కి సంబంధించి రేపటి(సెప్టెంబర్ 4) నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 4, 5 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి వకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఈ నెల 6న ఎడిట్ ఆప్షనకి అవకాశమిచ్చారు. అనంతరం వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 9న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 13 వరకు ఆయా ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరాలని సూచించారు. జులై 20న ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. జులై 30 నుంచి ఆగస్టు 24 వరకు వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. ఆగస్టు 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి పేర్లను ప్రకటించారు. వారికి రేపు, ఎల్లుండి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. 9న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

# ఘనంగా బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుక

నటుడిగా నందమూరి బాలకృష్ణ ప్రయాణానికి 50 యేళ్లు. ఈ సందర్భంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో భారీ స్థాయి స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించింది. టాలీవుడ్‌తో పాటు ఇతర సినీ పరిశ్రమల ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. బాలకృష్ణతో సినిమాలు చేసిన దర్శకులతో పాటు సినీ ప్రముఖులు చిరంజీవి, వెంకటేశ్, శ్రీకాంత్, రానా, నాని, గోపీచంద్, శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాఘవేంద్రరావు, బీ.గోపాల్, పరుచూరి బ్రదర్స్, సిద్దు జొన్నలగడ్డ, విజయ్ దేవరకొండ, అల్లరి నరేష్, నిర్మాతలు డి సురేష్ బాబు, జెమినీ కిరణ్, సుహాసిని, ఇంద్రజ, మాలశ్రీ, సుమలత తదితరులు ఈవెంట్‌లో పాల్గొన్నారు. కృష్ణం రాజు సతీమణి శ్యామలా దేవి బాలకృష్ణను



శాలువాతో సత్కరించారు. బోయపాటిశ్రీను మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ అంత కలిసి ఇలా వచ్చినందుకు అభినందిస్తున్నాను. 110సినిమాలు చేయడం చాలా కష్టం. 50సంవత్సరాలు సినిమాలు చేసినందుకు అభినందనలు. మీకు ఓపిక ఉన్నంత వరకు, ఊపిరి ఉన్నంత వరకు మీకు సినిమాలు చేయాలి. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, బాలయ్య గురించి మాట్లాడడం ఓ వరం. ఆయన గురించి డైలాగ్స్ రాయాలంటే బాలయ్య నుంచి పుట్టేస్తాయి. బాడీ లాంగ్వేజ్ నుంచి వచ్చేస్తాయి. నటుడిగా, రాజకీయ నాయకుడు, మానవత్వం ఉన్న మనిషిలా ఆయనలా ఉండడం ఆయనకే సాధ్యం అని అన్నారు. వేదికపైకి వచ్చిన దిల్ రాజు, సాన బుచ్చి బాబు, గోపీచంద్ జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఏపి సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్ సుదీర్ఘకాలం పాటు నటిస్తూ 50 సంవత్సరాల పాటు యావత్ భారతదేశంలో ఉన్న తెలుగు వారి కోసం సినిమాలు తీసిన బాలయ్యకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున కృతజ్ఞతలు. ఇలా ఆయనతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషం. ఆయనతో అసెంబ్లీలో కూర్చుంటూ ఉంటాం. ఆయన కీర్తి 100యేళ్ల పాటు ఇలాగే ఉండాలని ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రి వరదల కారణంగా రాలేకపోయారు. ఆయన తరపున నేను వచ్చాను. బాలయ్య సినిమా రంగంలో, వైద్య సేవరంగంలో, రాజకీయ రంగంలో ఇలాగే కొనసాగాలి అని, దేవుడు మిమ్మల్ని నిండు నూరేళ్ల చల్లగా ఉండేలా దీవించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. తమన్ మాట్లాడుతూ, అఖండ, వీర సింహారెడ్డి వంటి సినిమాలను నాకు ఇచ్చినందుకు చాలా సంతోషం. జై బాలయ్య అని అన్నారు. సుమలత నేను బాలయ్యతో రెండు చిత్రాలుచేశా. నాకు తెలిసినంత వరకు చాలా సింపుల్‌గా ఉంటారు. మనస్ఫూర్తిగా మాట్లాడతారు. కమల్ హాసన్ మాట్లాడుతూ, సంస్కారం వల్ల అందరూ గుర్తుపెట్టుకుని వ్యక్తి బాలయ్య. ఆయనకు తండ్రి, దైవం, గురువు ఒక్కరే, ఆయన తండ్రి ఎన్‌టిఆర్. బాలయ్య అంటే స్వచ్ఛమైన మనసు, స్వేచ్ఛగా ఉండేతత్వం అన్నారు. మంచు విష్ణు మాట్లాడుతూ, నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను అంటే అది నాన్న, బాలయ్య వల్లే అన్నారు. నాని మాట్లాడుతూ, సినీ జర్నీ నా వయసుకి 10 సంవత్సరాలు ఎక్కువ. ఆయన్ను ఒక్కసారి కలిసినా, దగ్గరగా చూసిన వెంటనే ఆయనను ఇష్టపడిపోతారు అన్నారు. చిరంజీవి మాట్లాడుతూ, బాలయ్య బాబు 50సంవత్సరాల ఈవేడుకలోమేము పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉంది.

# 'మిస్టర్ సెలెబ్రిటీ' టీజర్ లాంచ్

సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమాను ఎన్.పాండురంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబందించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. సోమవారం టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రామాయణం కాలంలో చాకలి వాడు అన్న పుకార్ల మాటలకు సీతాదేవీ అరణ్యవాసం, అగ్నిప్రవేశం చేయాల్సి వచ్చింది. కాలం మారింది కానీ ఈ పుకారు మాటల వల్ల పోయే ప్రాణాలు ఇంకా పోతూనే ఉన్నాయి అంటూ ప్రారంభమైన ఈ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది అన్నారు. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నేను, మా తమ్ముడు కలిసి ఈ సినిమాను చూశాం. మా తమ్ముడు చాలా మంది విమర్శకుడు. సుదర్శన్ బాగున్నాడని, సినిమా బాగుందని మెచ్చుకున్నారు. హీరోల కొడుకులు హీరోలు అవుతుంటారు. కానీ మా మనవడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు అన్నారు. పరుచూరి సుదర్శన్ మాట్లాడుతూ, మిస్టర్ సెలెబ్రిటీతో ఇండస్ట్రీలోకి పరిచయం అవుతుండడం ఆనందంగా ఉంది. నేను హీరో అవుతానని చెప్పగానే మా తాత నాకు కొన్ని పరీక్షలు పెట్టారు. ఎవ్వరికీ నా గురించి చెప్పకుండా జూనియర్ ఆర్టిస్ట్‌గా పని చేశాను అన్నారు. డైరెక్టర్ రవి కిషోర్ మాట్లాడుతూ, మిస్టర్‌సెలెబ్రిటీ కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఓ ప్రయోగాత్మక కథ. సుదర్శన్‌కి ఈ కథను చెప్పినప్పుడు చాలా బాగుందని అన్నారు. పరుచూరికి స్క్రిప్టు చూపించాం. చిన్న చిన్న కరెక్షన్స్ చేశారు అన్నారు. చిన్నరెడ్డయ్య మాట్లాడుతూ, సుదర్శన్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. పరుచూరి వారి ఇంటి నుంచి హీరోని పరిచయం చేస్తుండడం ఆనందంగా ఉంది. ఈ జనరేషన్‌కు తగ్గ కంటెంట్‌తో సినిమాను తీశాం. ఈ మూవీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు. ఎడిటర్ శివ శర్వాణి మాట్లాడుతూ, ఈ చిత్రానికి ఎడిటర్‌గా నాకు ఛాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. మమ్మల్ని ఆశీర్వదించేందుకువచ్చిన పరుచూరి వెంకటేశ్వరరావుకి థాంక్స్ అన్నారు. రఘుబాబు మాట్లాడుతూ, సుదర్శన్ అద్భుతంగా నటించాడు. మొదటిసినిమానే అయినా అన్నీ సింగిల్ టేక్‌లోనే చేసేశారు. తెలుగుని చాలా స్పష్టంగా పలికారు. పరుచూరి మనవు అంటే ఆ మాత్రం ఉంటుంది అన్నారు. సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ, మిస్టర్ సెలెబ్రిటీ అనే టైటిల్‌లోనే చాలా పాజిటివిటీ ఉంది.



# ఎన్టీఆర్ ఫ్యామిలీ కేశవనాథేశ్వర గుహ ఆలయ దర్శనం

జూనియర్ ఎన్టీఆర్ గత మూడు రోజులుగా కుటుంబసమేతంగా కర్ణాటకలోని ప్రముఖ పురాతన దేవాలయాల్ని దర్శించుకుంటున్న సంగతి విదితమే. అయితే తాజాగా కేశవనాథేశ్వర గుహ ఆలయాన్ని ఎన్టీఆర్ సందర్శించారు. కాంతార హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి ఇల్లు ఉన్న కెరడి మూడగల్లు గ్రామ సమీపంలో ఈ ఆలయం ఉంది. ఎన్టీఆర్ ఫ్యామిలీతో పాటు హీరో రిషబ్ శెట్టి, అతని భార్య ప్రగతి శెట్టి, అలాగే దర్శకుడు ప్రశాంత్ నీల్, ఆయన భార్య లిఖిత కూడా కేశవనాథేశ్వర గుహలో కొలువై ఉన్న పరమేశ్వరుని దర్శనం చేసుకున్నారు.

కేశవనాథేశ్వర గుహ చుట్టూ ఉన్న ప్రాంతంలోని సహజ సౌందర్యానికి ఎన్టీఆర్ ఆకర్షితుడయ్యాడని, ఆ అటవీ ప్రాంతంలోన పురాతన గుహలో స్వయంభువుగా కొలువైన ఆ పరమేశ్వరుడిని తారకతో కలిసి దర్శించుకోవడం గొప్ప అనుభూతి అని ఓ విడియోని షేర్ చేస్తూ తాజాగా హీరో రిషబ్ శెట్టి ట్విట్టర్ ఎక్స్ ద్వారా తెలియచేశాడు. రిషబ్ శెట్టి మెసేజ్ చేస్తూ నవ్వు, జ్ఞాపకాలు, ఆశీర్వాదాలు, నా బెస్ట్ ఫ్రెండ్, నా ప్రియమైన సోదరుడు జూనియర్ ఎన్టీఆర్‌తో పాటు



మూడగల్లు కేశవనాథేశ్వర ఆలయ దర్శనం ఒక శుభప్రదమైన ప్రయాణం అని రిషబ్ చెప్పుకొచ్చాడు.

# '35-చిన్న కథ కాదు' ట్రైలర్ రిలీజ్

రానా దగ్గుబాటి సమర్పణలో న్యూ ఏజ్ క్లీన్ ఫ్యామిలీ డ్రామా '35- చిన్న కథ కాదు' టీజర్, పాటలతో బజ్ క్రియేట్ చేసింది. నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రచన, దర్శకత్వం వహించారు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్నారు. కింగ్ నాగార్జున సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. మ్యాథ్స్ సబ్జెక్ట్‌తో ఇబ్బందిపడుతున్న ఓ స్టూడెంట్‌ని పరిచయం చేస్తూ ట్రైలర్ ఓపెన్ అయింది. తల్లిదండ్రుల పాత్రలు పోషించిన నివేద థామస్, విశ్వదేవ్ ఈ చిన్న పిల్లాడి భవిష్యత్ విషయంలో ఆందోళన చెందుతుంటారు. ఆ పిల్లాడిని ఫ్రెండ్స్, టీచర్స్ సున్నా అని పిలుస్తుంటారు. చిన్న పిల్లవాడు సవాళ్లను అధిగమించి, 35 మార్కులతో ఉత్తీర్ణత సాధించగలిగాడా అనేది కథలో ప్రధానాంశం. దర్శకుడు నంద కిషోర్ ఈమని చాలా ఎఫెక్టివ్‌గా సబ్జెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. అందరికీ కనెక్ట్ అయ్యే కథని అద్భుతంగా ప్రజెంట్ చేశారని టీజర్ చూస్తే అర్థమవుతోంది. విశ్వదేవ్, నివేదా థామస్ మధ్యతరగతి తల్లిదండ్రులుగా తమ నేచురల్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశారు. ప్రియదర్శి, గౌతమి, భాగ్యరాజ్ తమ పాత్రల ద్వారా కథకు డెప్త్‌ని యాడ్ చేశారు. సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి గ్రామీణ నేపథ్యాన్ని ఎఫెక్టివ్‌గా తీశారు. వివేక్ సాగర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనాన్ని అందంగా తీర్చిదిద్దింది. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్‌లో ఉంది. టిసి ప్రసన్న ఎడిటింగ్ బ్రిలియంట్‌గా ఉంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 35 చిన్న కథ కాదు తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో సెప్టెంబర్ 6న విడుదల కానుంది. తారాగణం: నివేదా థామస్, విశ్వదేవ్, ప్రియదర్శి, గౌతమి, భాగ్యరాజ్.



# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ పోస్టర్


విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్ వదులుతున్నారు. సినిమాలోని ప్రతీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి బజ్ పెంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయగా, అవన్నీ మంచి హైప్ క్రియేట్ చేశాయి. తాజాగా మరో పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను టీం విడుదల చేసింది. కన్నప్ప నుంచి కాలాముఖ పాత్రకు సంబంధించి అర్పిత్ రంకా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. గాంధార దేశం..వాయు లింగం సొంతం చేసుకునే ధ్యేయం..వేలాది మంది రక్తపాతాన్ని చూసే దాహం..అడివిని, అడవి వీరుల్ని కూడా అంతం చేసే క్రూరత్వం అంటూ కాలాముఖ పాత్రకు ఇచ్చిన ఎలావేషన్, పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయన్న విషయం విదితమే. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంవహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



# 'బిల్లా రంగ బాషా' విడియో రిలీజ్

సూపర్ స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్, దర్శకుడు అనూప్ భండారీ బ్లాక్ బస్టర్ 'విక్రాంత్ రోణ' తర్వాత మరో సారి చేతులు కలిపారు. హనుమాన్‌తో పాన్ ఇండియన్ బ్లాక్ బస్టర్ అందుకున్న నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హై బడ్జెట్, భారీ కాన్వాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కిచ్చా సుదీప్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యూచర్‌లో జరగబోయే కథను పరిచయం చేసే కాన్సెప్ట్ విడియోతో పాటు బిల్లా రంగ బాషా అఫీషియల్ లోగోని మేకర్స్ రివిల్ చేశారు. యూనిక్ అప్రోచ్ సినిమాలు చేయడంలో అనూప్ భండారి దిట్ట. ఈ విడియో ప్రేక్షకులని మెస్మరైజ్ చేసింది. ఈ కొలాబరేషన్ గురించి డైరెక్టర్ అనూప్ భండారి మాట్లాడుతూ, విక్రాంత్ రోణ తర్వాత నిరంజన్ రెడ్డి నాతో కలిసి పనిచేయాలనుకున్నారు. మేము ఇంతకు ముందు హనుమాన్ పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో కలుసుకున్నాము. నా తర్వాతి చిత్రం కూడా బాద్‌షా కిచ్చా సుదీప్‌తోనే ఉంటుందని, బిల్లా రంగ బాషా కథాంశాన్ని, ఆ వరల్డ్ వివరించినప్పుడు ఆయన థ్రిల్ అయ్యారు. వారు తమ నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను పెద్ద ఎత్తున నిర్మించాలని కోరుకున్నారు. బిల్లా రంగ బాషా దీనికి పర్ఫెక్ట్. కిచ్చా సుదీప్‌తో జతకట్టడం గురించి అనూప్ మాట్లాడుతూ, సుదీప్‌తో కలిసి పనిచేయడం ఎప్పుడూ గొప్ప అనుభవం. ప్రజలు విక్రాంత్ రోనాను ఇష్టపడ్డారు. వారు దీన్ని మరింత ఇష్టపడతారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను అన్నారు. కిచ్చా సుదీప్‌తో అనూప్ భండారి సినిమా చేస్తున్నారని మొదట విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాం. విక్రాంత్ రోనా తెలుగులో విజయవంతమైంది. ఈ కొలాబరేషన్ ఇప్పటికే సంచలనం సృష్టించింది అని అన్నారు. బిల్లా రంగ బాషా అన్ని ప్రధాన భారతీయ భాషలలో నిర్మాణమవుతుంది. అతి త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.





సంయుక్త మీనన్ నయా లుక్

# 13న 'భలే ఉన్నాడే'

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవి కిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈచిత్రానికి ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 7న విడుదల కావాల్సిన ఈ మూవీ అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు తెలియచేసిన మేకర్స్, న్యూ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. సెప్టెంబరు 13న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి సక్సెస్ ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. నగేష్ బానెల్లా డివొపిగా పని చేస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివకుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. బి.గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్, సింగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, లీలా శాంసన్, వీటీవీ గణేష్, హైపర్ ఆది.



# 'ఉత్సవం' థాట్-ప్రొవోకింగ్ ట్రైలర్

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మేకర్స్ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం చెప్పిన స్టేజ్ ప్లేలోని పవర్ ఫుల్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. థియేటర్ ప్లేస్ చుట్టూసాగే నెగేటివ్‌లో మన బ్రతుకులు కలలు కావు కళలని గుర్తించే రోజులు రావా' అని ప్రకాష్ రాజ్ చెప్పిన డైలాగ్ కథలోని ఎసెన్స్‌ని ప్రజెంట్ చేసింది. కృష్ణ, రామ లవ్ స్టోరీ ఉత్సవంలో మరో ప్రధాన ఆకర్షణ. ఈ లవ్‌స్టోరీ, కాన్ఫ్లిక్ట్ ట్రైలర్‌లో చాలా ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. దర్శకుడు అర్జున్ సాయి థాట్-ప్రొవొకింగ్ కాన్సెప్ట్‌ని ఎంచుకోవడం అభినందనీయం. ఎమోషన్స్, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులని కట్టిపడేశారు. దిలీప్ ప్రకాష్ ఛాలెంజింగ్ పాత్రలో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశాడు. తన స్క్రీన్ ప్రజెన్స్ చాలా ఎఫెక్టివ్‌గా ఉంది. ప్రకాష్ రాజ్ నటన మరో ఆకర్షణగా నిలిచింది. దిలీప్ లవ్‌గా, థియేటర్ ప్లేస్ అంటే ఇష్టం ఉండే అమ్మాయిగా రెజానీ కసాండ్రా ఆకట్టుకుంది. నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రల్లో కనిపించారు. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ సినిమా ఎసెన్స్‌ని బ్రిలియంట్‌గా ప్రజెంట్ చేసింది. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ స్కోర్ నెగేటివ్‌కి డెప్త్‌ని యాడ్ చేసింది. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. తారాగణం: దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా, ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: అర్జున్ సాయి, నిర్మాత: సురేష్ పాటిల్, సమర్పణ: హార్న్‌బిల్ పిక్చర్స్, సంగీతం: అనూప్ రూబెన్స్, సాహిత్యం: వనమాలి, భాస్కరభట్ల, అనంత శ్రీరామ్. గాయకులు: అనురాగ్ కులకర్ణి, కైలాష్ ఖేర్, అర్మాన్ మాలిక్, విజయ్ ప్రకాష్, పెంచల్ దాస్. ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, డివొపి:రసూల్ ఎల్లోర్.



# అమ్మాయి తలలో పేలా?



చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచురల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి. ◻

# పిల్లలకు బోర్డ్‌గేమ్‌లో పౌరాణిక కథలు!



**రామాయణ, మహాభారతాలు పౌరాణిక గాథలే కావచ్చు. కానీ, వాటినుంచి నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు ఎన్నో ఉన్నాయి. అందుకే, వాటిని పసిప్రాయంలోనే పిల్లలకు పరిచయం చేయాలనుకున్నారు పిల్లల వైద్య నిపుణురాలు, చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్.. డాక్టర్ అమూల్య మైసూరు. కానీ, కథలుగా చెబుతామంటే ఈ కాలం పిల్లల వినరు కదా! అందుకే వాటిని బోర్డ్‌గేమ్‌ల రూపంలో తీసుకొచ్చారీమె. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. దాంతో పిల్లలకు అనేక విషయాలు నేర్చుకునే వీలుండేది. కానీ, ఇప్పటి పిల్లలకు ఆ అవకాశం తక్కువ. దీంతో డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడిపోయి అనేక జీవన నైపుణ్యాలు నేర్చుకోవడంలో వెనకబడుతుతన్నారు. అందుకే మన సంప్రదాయం, సంస్కృతుల్లోని విలువలను ఆటల ద్వారా వారికి నేర్పించాలనుకున్నా. నేను పుట్టి, పెరిగింది హైదరాబాద్‌లోనే. ఇంట్లో వాళ్లంతా వైద్యులే కావడంతో నేనూ వైద్యవృత్తినే ఎంచుకున్నా. 15 ఏళ్లుగా చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నా. మాంటిస్సోరి టీచర్ శిక్షణ కూడా పొందా. నా భర్త ఇంజినీర్. మాకు ఇద్దరు పిల్లలు. కొవిడ్ సమయంలో, ఆ తరవాత కూడా పిల్లలు బాగా మొబైళ్లకు అలవాటు పడ్డారు. దాన్ని తగ్గించేందుకు ఏదైనా చేయాలనుకున్నా. అప్పుడు వచ్చిన ఆలోచనే' అవిన్యా గేమ్స్. అందులో భాగంగా ఏడాదిక్రితం 'రైడ్ విత్ రామా' పేరుతో బోర్డుగేమ్‌ని తీసుకొచ్చి. ఈ ఆట స్నేక్ అండ్ ల్యాడర్‌లానే ఉంటుంది. వాల్మీకీ రామాయణం ఆధారంగా.. రాముడు గురువు దగ్గర ఉన్నప్పటి నుంచీ లంక నుంచి సీతను తిరిగి తెచ్చుకునే వరకూ జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ ఇలస్ట్రేషన్ రూపంలో పొందుపరిచా. పాచిక వేశాక, అక్కడ ఉన్న సంఘటనను బట్టి ముందుకు వెళ్లాలా? వెనక్కు రావాలా? అనే సూచనలు ఉంటాయి. ఆ కథను తెలిపే కార్డ్‌లూ ఉంటాయి. దాన్నిబట్టి మనం ఏం నేర్చుకోవచ్చో కూడా వాటిలో రాసి ఉంటుంది.

**అవార్డులు వచ్చాయి.....** ఇటీవలే 'ప్లే విత్ కృష్ణ' బోర్డు గేమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చా. ఇదో సాహస క్రీడ. కన్నయ్య బాల్యంలో చేసిన సాహసాలకు సంబంధించిన బొమ్మలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. ఈ బోర్డులో రెండు మోడ్‌లు ఉంటాయి. ఎక్కువ కాయిన్లు సేకరించి గెలుపొందడం ఒకటి. కాయిన్లతో సంబంధం లేకుండా గమ్యాన్ని చేరుకోవడం మరొకటి. ఏ సంఘటన మీద పడితే ఎన్ని కాయిన్లు సేకరించాలి? వేరే వాళ్లకు ఎన్ని ఇవ్వాలి? అనే సూచనలు అందులో ఉంటాయి. మధ్యలో యాంగర్, కామ్‌డౌన్, ట్రూ, గ్రాటిట్యూడ్.. లాంటి జోన్లమా ఏర్పాటుచేశాం. ఈ పేర్లకు తగినట్లే యాక్టివిటీస్ ఉంటాయి. ఉదాహరణకు కామ్‌డౌన్ జోన్‌లో అడుగుపెట్టి నప్పుడు, పాచిక వేస్తాం. 1 పడితే.. ఐదుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి, 2 పడితే.. అంకెలను వెనక క్రమంలో చదవాలి, 3 పడితే.. ధ్యానం చేయాలి. . ఇలా మిగతా జోన్లకీ సంబంధిత యాక్టివిటీలు ఉంటాయి. ఈ ఆటల వల్ల పిల్లల్లో కమ్యూనికేషన్, బృందంతో కలిసి పనిచేయడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయి. నియమ నిబంధనలు పాటించడం, గెలుపోటముల్లో స్థితప్రజ్ఞతతో ఉండడం నేర్చుకుంటారు. పాచిక వేసే అవకాశం వచ్చే దాకా వేచి ఉండే సమానం, ఓర్పు.. లాంటి కృష్ణునిలోని సుగుణాలన్నీ పిల్లలకు అలవడతాయి. హైపరాక్టివ్, ఏడిహెచ్‌డి.. లాంటి సమస్యలు ఉన్న పిల్లల్లో ఈ నైపుణ్యాలను నేర్పించడం అవసరం. దానివల్ల వారిలో కుదురుగా కూర్చోవడం, ఏకాగ్రత వంటివి పెరుగుతాయి. ప్రస్తుతంఒ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ, ఇస్కాన్ దేవాలయంలో స్టోర్లను ఏర్పాటుచేశాం. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్‌ల్లోనూ అందుబాటులో ఉంచాం. యూఎస్‌ఎ, సింగపూర్, యూకెల్లోనూ అమ్ముతున్నాం. భవిష్యత్తులో హనుమంతుడు, గణేశుని మీదా బోర్డుగేములు తీసుకురావాలనుకుంటున్నా. పుస్తకాలు, పజిల్స్ రూపంలోనూ తేవాలనే ప్రణాళిక ఉంది. ఇక, కొవిడ్ సమయంలో.. కచ్చితమైన సమాచారం అందరికీ అందాలనే ఉద్దేశంతో పేరెంటింగ్ విత్ డాక్టర్ అమూల్య పేరుతో ఇన్‌ఫ్లూయెన్సర్‌గానూ మారా. అందుకుగానూ గతేడాది ఇన్‌స్పైర్ బియాండ్ మదర్‌హుడ్ అనే కమ్యూనిటీ నుంచి బెస్ట్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు అందుకున్నా. ◻




# గాలిని శుద్ధి చేసే మొక్కలివి..



సీజన్ మారేటప్పటికల్లా అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కువ సమయం ఇంటికే పరిమితం కావడం వల్ల వ్యాధినిరోధక శక్తీ తగ్గుతోంది. అలాకాకుండా ఇంట్లోని వాతావరణమూ ఆరోగ్యకరంగా మారాలంటే.. గది లోపల ఈ మొక్కల్ని పెంచమని సూచిస్తున్నారు నిపుణులు. స్వచ్ఛమైన గాలి కోసం ఎక్కడెక్కడికో వెళ్లక్కర్లేదు. మనం ఉన్న చోటే పచ్చని మొక్కను పెంచితే అదే మనకు ప్రాణ వాయువును ఇస్తుంది. అలా గాలిని శుభ్రం చేయడంలో స్పైడర్ ప్లాంట్ ముందుంటుంది. దీన్ని హాలులో ఓ మూలన పెడితే అందంగా కనిపించడమే కాదు.. తగినంత ఆక్సిజన్‌నీ ఇస్తుంది.

- రబ్బర్ ప్లాంట్ కూడా తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తుంది. గాల్లోని టాక్సిన్లనూ శుద్ధి చేస్తుంది.
- ఇంటి అలంకరణ ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలనట వెదురుకి మించింది లేదు. మీకున్న స్థలాన్ని బట్టి చిన్న కుండీ నుంచి పెద్ద తొట్టె వరకూ ఎందులోనైనా వెదురుని పెంచేయొచ్చు. దీన్ని ముందుగదిలో ఉంచితే చూడ్డానికీ బాగుంటుంది.
- పీస్‌లిల్లీ గాలిని శుభ్రం చేయడమే కాదు.. రాత్రిపూట ఆక్సిజన్‌నూ ఎక్కువగా విడుదల చేస్తుందట. అందుకే, దీన్ని హాల్లోనో, పడకగదికి దగ్గరగానో పెడితే సరి. హాయిగా నిద్రపడుతుంది.

**స్నేక్ ప్లాంట్..** సన్నగా, పొడవాటి చారల ఆకులతో కనిపిస్తుంది. ఇది గాల్లోని సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది., ఇంటిలోపల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. పైగా నీళ్లు పోయాల్సిన అవసరమూ ఎక్కువగా ఉండదు. ఇంకేం ఎంచక్కా పెంచుకోవచ్చు. ◻

# ఈ గరిటెలు తేలుతాయి..



**ఫ్లోటింగ్ కట్లరీ అదేనండీ నీటలో తేలియాడే** వంట సామాను గురించి తెలుసా? అయితే చదవండి. వంట చేయడం, తినడం వరకూ బాగానే ఉంటుంది. ఆ తర్వాత ఉంటుంది అసలు పని. పాత్రలన్నీ సింకులో వేస్తాం. ఇక వాటిల్లో వ్యర్థాలు సింకు రంధ్రానికి అడ్డంపడి.. నీళ్లు నిల్వ ఉండిపోతాయి. వాటిల్లో మనం ముందుగా వేసిన చెంచాలు అడుగున ఉండిపోతాయి. ఆ ఎంగిళ్లలో చేతులుపెట్టి తీయాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ ఫ్లోటింగ్ కట్లరీతో ఆ బాధ ఉండదట. ఎందుకంటే ఈ చెంచాలు, గరిటెలు నీటిలో తేలతాయి. కాబట్టి. అంతేకాదు పెద్ద పాత్రల్లో సూపులు చేస్తున్నప్పుడు గరిటెలు అందులో పడిపోతుంటాయి. వీటతో ఆ సమస్య ఉండదు. మీరు వదిలేసినా అవి పైకే తేలుతాయి. ◻

# ఇవి సైనస్‌ను తగ్గిస్తాయి..



సైనస్ మహా ఇబ్బందిక రమైంది. తరచూ జలుబు, తలనొప్పితో అవస్థపెడుతుంది. చల్లదనం సోకినా, సరిపడని పదార్థాలు తిన్నా క్షణాల్లో శ్వాస ఇబ్బంది, ముక్కు దిబ్బళ్లు వచ్చేస్తాయి. ఈ చలి కాలం దాన్నుంచి బయటపడాలంటే ఇలా చేసి చూడండి.

**వేడివేడిగా...** సైనస్‌తో బాధపడే వారు ఫ్రిజ్‌లోవి తినొద్దు, తాగొద్దు. అన్నం, ఫలహారాలూ ఏవైనా వేడిగా తీసుకోవాలి. సూప్, పాలు, టీ.. ఇలా ఏదైనా వెచ్చగా తాగుతుంటే.. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలుగుతుంది. శొంఠి, ధనియాలతో కషాయం చేసి తాగితే ఇంకా మంచిది.

**ఇట్రస్ ఫ్రూట్స్..** ఆయా కాలాల్లో దొరికే పండ్లు తింటుండాలి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉన్న నారింజ, నిమ్మ, ద్రాక్ష, కివి లాంటివి రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఈ ఆమ్లఫలాల్లో యాంటీ ఇన్‌ఫమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందున జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. తేనె రోజూ ఉదయాన్నే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో చెంచా తేనె, పావు చెంచా నిమ్మరసం వేసుకుని తాగుతుంటే సైనస్ బాద నుంచి బయటపడొచ్చు. నీళ్లు ఎంత ఎక్కువ నీళ్లు తాగితే శరీరంలో ఉన్న కల్మషాలు అంత తగ్గిపోతాయి. రోజుకు 2 లీటర్ల చొప్పున నీళ్లు తాగుతుంటే సైనస్ తగ్గే అవకాశం ఉంది.

**అల్లం, వెల్లుల్లి....** వీటిలోని యాంటీ ఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నొప్పి, వాపు, అలర్జీలను తగ్గిస్తాయి. కనుక అల్లం, వెల్లుల్లి ఏదో రూపంలో తింటుంటే సైనస్ నుంచి ఉపశమనం కలుగుతుంది. ◻

# అమ్మతోనే బజ్జోవాలని..



చంటి గాడు నిద్రపోవాలంటే పక్కన అమ్మ ఉండాలి. లేదంటే గోల చేస్తాడు. ఇక బుజ్జి అయితే అమ్మతోనే బజ్జుంటా అంటూ నానా అల్లరి చేస్తుంది. ఇలా తల్లితో కలిసి నిద్రపోయే చిన్నారుల్లో మానసికాభివృద్ధి ఎలా జరుగుతుందనే దానిపై ఇటీవల ఓ సర్వే జరిగింది. లండన్ మిలీనియం కోహోర్ట్ ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 11 ఏళ్ల వయసు ఉన్న దాదాపు 17వేల మంది పిల్లలపై అధ్యయనం చేపట్టారు. తల్లి మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థికస్థితి, నమ్మకాలు, తల్లిపాలు, శిశువు రాత్రిపూట మేల్కొనే ఫ్రీక్వెన్సీ వంటి విషయాలనినన్నంటినీ అనుసంధానించి మరీ పరిశీలించారట. దగ్గర పడుకోబెట్టడం వల్ల అధిక ప్రయోజనాలతోపాటు ఏడెనిమిదేళ్లు దాటినా కొన సాగిస్తే కొన్ని నష్టాలూ ఉన్నట్లు తేలిందట.

**ప్రయోజనాలెన్నో...** పసిపిల్లలైతే మెలకువ వచ్చినప్పుడు, ఆకలి వేసినప్పుడు తల్లిపాలు వెంటనే ఇవ్వొచ్చు. ఇలా రెండుమూడేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. వీరిలో వ్యాధినిరోధక శక్తీ మెరుగ్గా ఉంటుంది. అలాగే తల్లీబిడ్డ మధ్య భద్రతాభావంతోపాటు వారి మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. సాన్నిహిత్యంతోపాటు అమ్మ తోడుందనే భరోసా పిల్లల్లో కనిపిస్తుంది. ఇంకా ఇలా నిద్రపోవడం వల్ల భరోసా కలిగించే ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలనుర ఇది ప్రోత్సహిస్తుంది. దీంతో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధం బలోపేతం చేయడమే కాకుండా భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలనూ పెంచుతోందట. అలాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజికపరమైన నైపుణ్యాలు వంటివీ అభివృద్ధి చెందుతాయట. ఇక నష్టాలకొస్తే ఏడెనిమిదేళ్లకూ సహనిద్ర అలవాటు దూరం చేయకపోతే, పెద్దయ్యాక స్వతంత్రంగా నిద్రపోవడాన్ని పిల్లలు సవాల్‌గా ఫీల్ అవుతారు. అలాకాకుండా ఉండాలంటే ఆరేడేళ్లు వచ్చేసరికి విడిగా నిద్రపుచ్చడం మంచిది. ◻

# గమ్యానికి గమకం



ఇహపరాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం.

సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం. ◻

ఆధ్యాత్మికం

# చాయ్ కోసం మసాలా ..



అన్నం తినడంలో ఆలస్యాలూ ఉండొచ్చు కానీ. చాయ్ విషయంలో అలాంటివే ఉండవు. పొద్దున్నే వేడివేడిగా కాస్త టీ తాగితే నిద్రమత్తు వదిలిపోయి చురుగ్గా ఉంటుంది. ఇక అక్కణ్ణించి రాత్రి లోగా ఎన్నిసార్లు తాగితే అంత హుషారు. మనకు ఇంతగా ఇష్టమైన చాయ్ మరింత ప్రత్యేకంగా ఉంటే ఇంకెంత బాగుంటుందో కదూ ! అందుకోసం 'చాయ్ మసాలా పొడి' ఉంటే చాలు.

**ఎలా చేయాలంటారా..** కడాయిలో 50 గ్రాముల యాలకులు, 30 గ్రాముల మిరియాలు, 25 గ్రాముల లవంగాలు, రెండు అంగుళాల దాల్చినచెక్క, ఒక టేబుల్‌స్పూన్ సోంపులను తక్కువ సెగ మీద.. మంచి వాసన వచ్చేదాకా వేయించి, పళ్లెంలోకి తీయాలి. తర్వాత 40 గ్రాముల శొంఠిని కూడా అలాగే ఘుమాయించేదాకా వేగనిచ్చి, పళ్లెంలో వేయాలి. ఈసారి తులసి విత్తనాలు కంకులు 8, సంగం జాజికాయను వేయించాలి. అన్నీ చల్లారాక.. మెత్తగా గ్రైండ్ చేసి సీసాలో భద్రం చేసుకోవాలి. టీ కాచేటప్పుడు.. ఈపొడి కాస్త జోడించారంటే ఇక ఆ అద్భుతమైన రుచీ, పరిమళాల గురించి చెప్పడానికి మాటలు సరిపోవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే. ◻

# వయసుతో పాటు అందమూ పెరుగుతుంది



సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవ యవ్వనంగా కనిపిస్తుంటారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాం రండి.,.

**ముత్యపు పొడితో మెరుపు ...** ముత్యాల్ని మనం జ్యూయలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయోగించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అందానికి రైస్ వాటర్...** బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్లు చర్మంలో పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.



**గుహ షా.. జేడ్ రోలర్ ! ..** ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్లు ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్‌జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మనికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడు తుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోవడమే కాదు.. ఉబ్బిన చర్మానికి సాంత్వన కూడా లభిస్తుంది. ఇక ఈ టూల్స్‌నీ ముఖంపై ఆయా భాగాల్లో మసాజ్ చేసుకునేలా విభిన్న ఆకృతుల్లో సౌకర్యవంతంగా రూపొందిస్తాయి. ◻



# పారాలింపిక్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం, రజతం





## ఖాతాలో 9 కి చేరిన పతకాలు

### బ్యాడ్మింటన్‌లో పసిడితో మెరిసిన నితీశ్

### డిస్కస్ త్రోలో తళుకులతో యోగేశ్

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటుతూ పతకాల వేటలో సాగుతున్నారు. దీంతో పతకాల పరంపర కొనసాగుతోంది. తాజాగా పారాలింపిక్స్‌లో భాగంగా సోమవారం జరిగిన క్రీడల్లో ఒక స్వర్ణం, మరో రజతం భారత్ ఖాతా లోకి చేరాయి. దీంతో భారత్ ఖాతాలో రెండో స్వర్ణం చేరినట్లయింది. పారిస్‌లో పతకమే లక్ష్యంగా పెట్టుకున్న నితీశ్ చరిత్ర సృష్టించాడు. పారా ఒలింపిక్స్‌లో పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో నితీశ్ అదరగొట్టాడు. ఎఫ్ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్లో నితేశ్ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెథెల్‌ను మూడు సెట్లలో ఓడించాడు. తొలి సెట్‌ను 21-14తో అలవోకగా గెలుపొందిన నితీశ్ రెండో సెట్ కోల్పోయాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో పంజా విసిరిన భారత్ షట్లర్ నితీశ్ తన ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. డానియర్ కూడా ఏ మాత్రం తగ్గ లేదు. అయినా చివరకు అతడికి ఓటమి తప్పలేదు. ఆల్ ఓవర్‌గా బెథెల్‌పై 21-14, 18-21, 23-21 తేడాతో నితేశ్ విజయం సాధించాడు. కాగా పారాలింపిక్స్‌లో భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. సోమవారం నాటి ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు.

ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ కథూనియా ఈ రజత పతకం సాధించాడు. బ్రెజిల్‌కు చెందిన క్లాడి బటిస్ట్ డోస్ శాంటోస్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. పారాలింపిక్స్‌లో బటిస్టకు ఇది వరుసగా మూడో స్వర్ణం కావడం విశేషం. నేటి ఈవెంట్‌లో బటిస్ట్ తన ఐదో ప్రయత్నంలో డిస్కస్‌ను 46.86 మీటర్ల దూరం విసిరాడు. ఇది పారాలింపిక్స్ రికార్డు. ఈ కేటగిరీలో గ్రీస్‌కు చెందిన కాన్‌స్టాంటినోస్ జోయునిస్ 41.32 మీటర్ల దూరం డిస్కస్‌ను విసిరి మూడో స్థానంతో కాంస్యం సొంతం చేసుకున్నాడు. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో బోణీ చేసింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యంతో మెరిశారు. అంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కాంస్యంతో కంచు మోత మోగించింది. అంతే కాకుండా 200 మీటర్ల టీ35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజత పతకాన్ని సాధించాడు. అలాగే 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతంతో మెరిసింది. తాజాగా నితీశ్, యోగేశ్ సాధించిన స్వర్ణం, రజతంతో ప్రస్తుత పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 9 కి చేరింది. ఇందులో 2 స్వర్ణం, 3 రజతాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు

### 190 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంక చిత్తు చిత్తుగా ఓటమిపాలైంది. లార్డ్స్ వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 190 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. 483 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 292 పరుగులకు ఆలౌట్ అయింది. లంక బ్యాటర్లలో కరుణ్‌రత్నే 55 పరుగులు, చందీమాల్ 58 పరుగులు, ధనుంజయ డి సిల్వా 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీలతో పోరాడినప్పటికీ తమ జట్టును మాత్రం గెలిలించలేకపోయారు. ఇంగ్లండ్ బౌలర్లలో గౌస్ అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగగా, క్రిస్ వోక్స్, స్టోన్ తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 251 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టుకు 231 పరుగుల భారీ లీడ్ లభించింది. ఈ ఆధిక్యాన్ని కలుపుకొని 483 పరుగుల భారీ టార్గెట్‌ను లంకేయులు ముందు ఇంగ్లీష్ జట్టు ఉంచింది. ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక విఫలమైంది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 427 పరుగులు చేయగా, శ్రీలంక 196 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లలోనూ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీలతో మెరిశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసిన జో రెండో ఇన్నింగ్స్‌లో 103 రన్స్‌తో సత్తా చాటాడు. అదేవిధంగా ఇంగ్లండ్ పేస్ బౌలర్ అటట్కిన్సన్ కూడా అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. ఎనిమిదో స్థానంలో వచ్చి సెంచరీతో చెలరేగిన అట్కిన్సన్ బౌలింగ్‌లోనూ అదరగొట్టాడు. ఓవరాల్‌గా 7వికెట్లుపడగొట్టి ఇంగ్లండ్‌విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## మహారాజా ట్రోఫీ ఛాంపియన్‌గా మైసూర్



**న్యూఢిల్లీ:** మహారాజా ట్రోఫీ -2024లో మైసూర్ వారియర్స్ ఛాంపియన్‌గా అవతరించింది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ టోర్నీలో భాగంగా బెంగుళూరు బ్లాస్టర్స్ జట్టుతో జరిగిన ఫైనల్ పోరులో 45 పరుగులతేడాతో మైసూర్ వారియర్స్ గెలు పొంది ట్రోఫీని ముద్దాడింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ టైటిల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగుళూరు బ్లాస్టర్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో ఓపెనర్ కార్తీక్ 71 పరుగులు, కెప్టెన్ కరుణ్ నాయర్ 66 పరుగులు చేసి అర్ధ శతకాలతో మెరవగా, మిడిలార్డర్ బ్యాటర్ మనోజ్ భండాగే 13 బంతుల్లోనే 44 పరుగులతో దుమ్ము లేపాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 2 ఫోర్లు ఉండగా, స్ట్రైక్ రేటు 338.46 కావడం గమనార్హం. కాగా ఈ టీ20 టోర్నీ ఆద్యాంతం బ్యాటింగ్‌తో అదరగొట్టిన మైసూర్ జట్టు కెప్టెన్ కరుణ్ నాయర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. 12 మ్యాచ్‌లలో కలిపి 560 పరుగులు సాధించి సూపర్ ఫామ్ కొనసాగించాడు.

## రోహిత్ వద్దు..ధోనీ ముద్దు

### షాక్ ఇచ్చిన హెడ్ కోచ్ గంభీర్

**న్యూఢిల్లీ:** భారత్ క్రికెట్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మకు టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎవరూ ఊహించని షాక్ ఇచ్చాడు. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ జట్టు బరిలోకి దిగనుంది. అందుకు ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే గౌతమ్ గంభీర్ తన ఆల్ టైమ్ ఇండియా బెస్ట్ వన్డే ప్లేయింగ్ 11ను సెలక్ట్ చేశాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను తమ జట్టులో చేర్చుకోకుండా దూరం పెట్టాడు. గంభీర్ తన టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా చేర్చుకున్నాడు. ద్రవిడ్‌ను మూడో స్థానంలో, నాలుగో స్థానంలో సచిన్‌ను, విరాట్ కోహ్లీకి 5వ ర్యాంక్ ఇచ్చాడు.

## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో భారత్ ప్లేయర్లు

### టీమిండియా కెప్టెన్‌కు అవమానం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా జరగబోయే ప్రతి ష్టాత్మక మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)- 2024లో 6గురు భారత్ మహిళా క్రికెటర్లు ఆడనున్నారు. అయితే భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు మాత్రం అవమానం జరిగింది. బిగ్ బాష్ లీగ్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు కలిగిన హర్మన్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపకపోవడం గమనార్హం. మహిళల బిగ్ బాష్ లీగ్ నిమిత్తం నిన్న ఆటగాళ్ల వేలం జరిగింది. ఈ మహిళల బిగ్ బాష్ లీగ్ డ్రాఫ్ట్‌లో మొత్తం 19 మంది భారత్ మహిళా ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో కేవలం టీమిండియాలోని 6గురు మాత్రమే వివిధ ఫ్రాంచైజీల చేత ఎంపిక చేసుకోబడ్డారు. ఆరుగురు మహిళా క్రికెటర్లను కొనుగోలు చేసిన వివిధ ఫ్రాంచైజీలు టీమ్ కెప్టెన్ హర్మన్‌ను తీసుకునేందుకు ఇష్టపడక పోవడం అభిమానుల్లో చర్చనీయాంశమైంది. టీమిండియాలోని వైస్ కెప్టెన్ స్మృతి మంధానను అడిలైట్ స్ట్రైకర్స్ ఫ్రాంచైజీ ముందస్తుగా (ఫ్రీ సైన్డ్) సొంతం చేసుకోగా, దయాలన్ హేమలత పెర్త్ ఫ్రాంచైజీ, యస్తికా భాటియా, దీప్తి శర్మలను మెల్ బోర్న్ స్టార్స్ ఫ్రాంచైజీ, ఆల్ రౌండర్ శిఖా పాండే, స్టార్ బ్యాటర్ జెమీయా రోడ్రిగ్స్‌లు బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ ఈ డ్రాఫ్ట్ వేలంలో కొనుగోలు చేశాయి. కానీ హర్మన్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఏవీ ముందుకు రాలేదు. హర్మన్ బిగ్ బాష్ లీగ్‌లో 62 మ్యాచ్‌లు ఆడి 117.16 స్ట్రయిక్ రేట్‌తో 1,440 పరుగులు చేసిన ట్రాక్ రికార్డు ఉంది. 35 ఏళ్ల హర్మన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్ తరపున 5 సీజన్ల పాటు బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొంది.

## ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి కుదించాలి: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. ఈ తరహా వాహనాలపై జిఎస్‌టిని 12శాతానికి పరిమితం చేయాలన్నారు. జిఎస్‌టి తగ్గించడంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. బయో ఎనర్జీ అండ్ టెక్ ఎక్స్‌పోలో ఆయన మాట్లాడారు. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించి బయో ఫ్యూయల్ వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఇంధన రకాలతో నడిస్తే వాటిని ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు అంటారు. సాధారణంగా పెట్రోల్ ప్లస్ ఇథనాల్, మిథనాల్ వంటి ఇంధనాలతో వీటిని నడపొచ్చు. అయితే ఈ తరహా వాహనాలపై జిఎస్‌టి తగ్గించాలంటే రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాయం ముఖ్యమన్నారు. ఇదే విషయమై గతంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరినట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ తోనూ ఇదే విషయమై మాట్లాడానని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో నిర్వహించే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం గురించి లేవనెత్తాలని సూచించినట్లు చెప్పారు. యేటా మన దేశం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోందని గడ్కరీ అన్నారు. ఈ ఇంధన వాడకం అనేది పర్యావరణంపైనే కాకుండా ప్రభుత్వ ఖజానాపైనా భారం పడుతోందన్నారు. అందుకే శిలాజఇంధనాల వాడకాన్ని తగ్గించి బయో ఫ్యూయల్ ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అటు వ్యవసాయ రంగానికీ మేలు చేకూర్చినట్లవుతుందన్నారు.



## 35% పెరిగిన టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు

**ముంబై, సెప్టెంబర్ 2:** పండుగల సీజన్ సమీపిస్తున్న వేళ ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన డేటా ప్రకారం, ఆగస్టు నెలలో మొత్తం విక్రయాలు 35శాతం వృద్ధిని నమోదు చేసి 30,879 యూనిట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే నెలలో దేశీయ, ఎగుమతుల్లో మొత్తం అమ్మకాలు 22,910 యూనిట్లు కాగా, ఈ సారి మరింత పెరగడం విశేషం. టయోటా కిర్లోస్కర్ ఉన్నతాధికారి శబరి మనోహర్, ఒక ప్రకటనలో మాట్లాడుతూ, పండుగల సీజన్‌ను సమీపిస్తున్నందున, మా ఉత్పత్తులకు డిమాండ్ ఉల్లాసంగా ఉంది. అన్ని డీలర్‌షిప్‌లలో వినియోగదారుల నుంచి మంచి డిమాండ్ లభిస్తుందని అన్నారు. ఎస్‌యువిలు, ఎంపివిలు కంపెనీ విక్రయాలు పెరగడానికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ఈ సెగ్మెంట్ వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ధోరణి పట్టణకేంద్రాలకు మాత్రమే పరిమితం కాకుండా టైర్-2, టైర్-3 మార్కెట్‌లకు కూడా విస్తరించిందని ఆయన తెలిపారు. కంపెనీ వినియోగదారుల నుంచి వస్తున్న డిమాంబ్ మేరకు ఆగస్టులో ఇన్నోవా హైక్రాస్ జెడ్ఎక్స్ అండ్ జెడ్ఎక్స్ మోడళ్ల బుకింగ్‌లను తిరిగి అందుబాటులోకి తెచ్చింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, సెప్టెంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి బలహీన సంకేతాలు కొనసాగినా, ఫైనాన్షియల్, ఐటి స్టాక్స్ మద్దతుతో సూచీలు వరుసగా 13వ రోజూ సూచీలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే మరోసారి సరికొత్త రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 82,725.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,725.28 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాల వద్దకు చేరిన సూచీ, చివరికి 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.92గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీఎయిర్ టెల్, ఎల్అండ్‌టి వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ 2532 డాలర్ల వద్ద కొనసాగింది.

## ఎంఅండ్ఎం టోకు విక్రయాలు భేష్




**ముంబై, సెప్టెంబర్ 2:** మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆగస్టులో మొత్తం తన టోకు అమ్మకాలు 9శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసి 76,755 యూనిట్లకు చేరుకున్నాయి. దేశీయ ప్రయాణికుల వాహన అమ్మకాలు 16శాతం పెరిగి 43,277 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే సమయంలో ఈ అమ్మకాలు 37,270 మాత్రమే. కంపెనీ మొత్తం ఎగుమతులు గత నెలలో 26శాతం పెరిగి 3,060కు చేరాయి. గతేడాది ఆగస్టులో ఎగుమతులు 2,423. క్రితం యేడాది ఆగస్టులో ట్రాక్టర్‌విక్రయాలు, 21,676గా ఉంటే, ఈ యేడాది ఆగస్టు ఒకశాతం పెరిగి 21,917కు చేరాయని ఎంఅండ్ఎం తెలిపింది. ఈయేడాది రుతుపవనాలు ఆశాజనకంగాఉండడంతో ట్రాక్టర్ అమ్మకాల్లో వృద్ధి అవకాశాలు మరింత పెరుగుతాయని మహీంద్రాఅండ్‌మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్, హేమంత్ సిక్కా తెలిపారు.

## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా ఉంటూ, ఆమె ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం తీసుకుంటున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత పవన్ ఖేడా సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇది పరస్పర విరుద్ధ ప్రయోజ నాల కిందకే వస్తుందంటూ వ్యాఖ్యానించారు. ఇది ప్రజా సేవల్లో నైతికత, జవాబు దారీతనాన్ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఒక కంపెనీలో పనిచేస్తూ ఒకచోట మాత్రమే వేతనం తీసుకోవాల్సి ఉంటుందని పవన్ అన్నారు. అలాంటిది సెబి చీఫ్ విషయంలో అలా జరగడం లేదన్నారు. సెబి పూర్తికాల సభ్యురాలిగా ఉన్న మాధబి ఐసిఐసిఐ బ్యాంకు, ప్రుడెన్షియల్ నుంచి వేతనం అందుకుంటున్నారని ఆరోపించారు. 2017-2024 మధ్య ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు కూడా అందుకున్నారని పేర్కొన్నారు. ఒక అత్యున్నత నియంత్రణ సంస్థను నడిపిస్తున్న వ్యక్తులు ఇలా వేతనం అందుకోవడం సెబి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.


2017 నుంచి సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, 2022లో చైర్‌పర్సన్ అయ్యారని పవన్ వెల్లడించారు. గత యేడేళ్ల కాలంలో ఆమె సుమారు రూ.16 కోట్లకుపైగా వేతనం అందుకున్నారని ఆరోపించారు. సెబి చీఫ్‌గా ఉంటూ ఐసిఐసిఐ నుంచి వేతనం ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై బయట వ్యక్తుల ప్రభావం పడకుండా పాదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. వేతనం అందుతుండడం వల్లే ఐసిఐసిఐ బ్యాంకుపై పలు విచారణలు నిలిచిపోయాయని ఆరోపించారు. సెబి చీఫ్ నియామకంలో కీలకమైన కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీలో కీలక వ్యక్తులైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ సాను పవన్ ఖేడా తప్పుబట్టారు.



## వాణిజ్యం

### గాలా ప్రెసిషన్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. సోమవారం ప్రారంభమైన నిమిషాల్లోనే షేర్లన్నీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. 22.24 లక్షల షేర్లు పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉండగా, 47.77 లక్షల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ సెగ్మెంట్‌లో 3.15 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల విభాగంలో 2.54 రెట్ల షేర్లకు దరఖాస్తులు లభించాయి. సెప్టెంబర్ 4 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ తమ ఐపిఒ ధరకు రూ.503-529గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,812తో కనీసం 28 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.168 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఐపిఒలో రూ.135.34 కోట్లు విలువ చేసే 25.58 లక్షల కొత్త షేర్లతో పాటు రూ.32.58 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను తమిళనాడులో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటువు, కొత్త పరికరాల కొనుగోలు, రుణ చెల్లింపులు వంటి వాటికి వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను కార్పొరేట్ అవసరాలకు కూడా వాడతామని చెప్పింది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ డిస్క్ అండ్ స్ట్రిప్ స్ప్రింగ్స్, కాయిల్ అండ్ స్పైరల్ స్ప్రింగ్స్, స్పెషల్ ఫాస్టెనింగ్ సొల్యూషన్ వంటి టెక్నికల్ స్ప్రింగులకు సంబంధించిన ప్రెసిషన్ పరికరాలను తయారు చేస్తుంటుంది. కంపెనీ తమ ఉత్పత్తులను ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు, టైర్-1, ఛానెల్ పార్ట్‌నర్లకు అందచేస్తుంటుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.